నేటి దినపత్రిక
సూర్య
ఉత్తరాంధ్ర
www.suryaa.com
బుధవారం
10-7-2024
పేజీలు 8
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం



జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ బదిలీ

విశాఖ కలెక్టర్‌కు ఇన్‌చార్జి బాధ్యతలు

విశాఖపట్నం, జూలై 9, మేజర్‌న్యూస్: మహా విశాఖ నగర పాలక సంస్థ (జీవీఎంసీ) కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మకు బదిలీ అయ్యింది. ఆయన్ను ఏపీ టౌన్ షిప్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఎండీగా బదిలీ చేస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో విశాఖ జిల్లా కలెక్టర్‌కు ఇన్‌చార్జిగా బాధ్యతలప్పగించాలని జీవోలో పేర్కొంది. ఏపీ టౌన్‌షిప్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఎండీ సీహెచ్ శ్రీధర్‌ను కూడా బదిలీ చేసింది. ఆయనకు పోస్టింగ్ ఎక్కడా ఇవ్వలేదు. ఇదిలా ఉంటే భూ హక్కు, భూ రక్షా ప్రత్యేక అధికారి సుబ్బారావును బాపట్ల జిల్లా జేసీగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

వివాదాస్పద సాయికాంత్

ఏప్రిల్ 2023లో జీవీఎంసీ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన సాయికాంత్ వర్మ వివాదస్పద అధికారిగా విమర్శలపాలయ్యారు. విశాఖలో రోడ్డు విస్తరణ పేరిట పలు చోట్ల పనులు జరిపినా, పూర్తి స్థాయిలో బాధితులకు టీడీఆర్‌లు ఇవ్వలేకపోయారు. సిరిపురం కూడలిలో మాజీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణకు అనుకూలంగా పని చేసి అక్కడి రోడ్డును మూయించారనే అపవాదను మూటగట్టుకున్నారు. వివాదాస్పద భూములకు కోట్లాది రూపాయల విలువైన టీడీఆర్‌లిచ్చేశారంటూ ఆరోపణలు న్నాయి. వైసీపీ ప్రభుత్వంతో అంటకాగి, అప్పటి సీఎస్ జవహర్ రెడ్డి విశాఖలో పర్యటించిన సమయంలో ఆయనకు కారు డ్రైవర్‌గా వ్యవహరించి పలు ఆరోపణలెదుర్కొన్నారు. కౌన్సిల్‌లోనూ సాయికాంత్ వర్మ తీరుకు వ్యతిరేకంగా అప్పట్లో ప్రతిపక్షాలు దారుణంగా ఎండగట్టాయి.

అపోలో ఆసుపత్రి నిర్లక్ష్యం వల్లే బాలుడు మృతి

-రూ. 12 లక్షలు చెల్లించాలని వేధింపులు
-ఆందోళనకు దిగిన బాలుని కుటుంబ సభ్యులు

2 లో

పల్లీలు, బఠానీలు అమ్మినట్టు..

ఎన్ఆర్ఐలో కిడ్నీలు!

- పోలీస్ బృందానికి అడుగడుగునా అడ్డంకులే -కిడ్నీ రాకెట్‌పై సీరియస్ అయిన సీపీ - ఆస్పత్రిని మూసేయాలని ప్రజా సంఘాల డిమాండ్ - ఉత్తరాంధ్రతో పాటు ఒడిశా రోగులే లక్ష్యం

విశాఖపట్నం, జూలై 9, మేజర్‌న్యూస్: శరవేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖ మహా నగరంలో క్రైం రేట్ కూడా అదే స్థాయిలో పెరుగుతోంది. ఒకప్పుడు చదువు రాని వారు...తాగుబోతులు...సంఘ వ్యతిరేక శక్తుల కారణంగా క్రైం రేటు పెరిగితే ఇప్పుడు ఏకంగా పవిత్రమైన వైద్య వృత్తి చేస్తూ ప్రజల ప్రాణాలను కాపాడి దేవుడిలా కనిపించాల్సిన వైద్య నారాయణులే ఆ అవతారం ఎత్తడం సభ్య సమాజం తలదించుకోవాల్సిన పరిస్థితి. కొన్ని ప్రైవేట్ ఆస్పత్రులు వైద్య రంగాన్ని వ్యాపార రంగంగా మార్చేసి రూ. కోట్లకు పడగలెత్తుతున్నారు. అదే కొవకు చెందిన సీతమ్మధార ఎన్ఆర్ఐ ఆస్పత్రి యాజమాన్యం ఒకడుగు ముందుకేసి బరితెగించింది. పేద అమాయకుల కిడ్నీలను అత్యంత దారుణంగా ఇడ్లీలుగా అమ్మేస్తోంది. కిరాణా కొట్టుల్లో పల్లీలు...బఠానీలు అమ్మినంత ఈజీగా పళ్లెంలో పెట్టి కిడ్నీల బేరం సాగిస్తోంది. ఒళ్లు గగుర్పాటుకు గురి చేసే ఇలాంటి

మిగతా 2లో

2026 నాటికి భోగాపురం ఎయిర్ పోర్ట్ సిద్ధం

- కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు -ఉత్తరాంధ్ర ప్రాంత అభివృద్ధికి దిక్సూచి
-11న నిర్మాణ పనులను పరిశీలించనున్న సిఎం చంద్రబాబు

విజయనగరం బ్యూరో, జూలై 9, మేజర్‌న్యూస్: భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఉత్తరాంధ్ర అభివృద్ధికి దిక్సూచి అని కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. ఆయన మంగళవారం విమానాశ్రయ నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం, మీడియాతో మాట్లాడారు. భోగాపురం విమానాశ్రయ నిర్మా ణం పూర్తయితే, ఉత్త రాంధ్ర రూపురే ఖలు మారిపోతాయని, ఆర్థి కంగా ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందు తుందని రామ్మోహన్ చెప్పారు. తమ ప్రభు త్వ హయాంలో, 2015లోనే ఎయిర్ పోర్టు నిర్మాణానికి ప్రతిపాదించామని, 2016లో కేంద్రం నుంచి అనుమతులు వచ్చాయని, 2019లో టెండర్ ప్రక్రియను కూడా మొదలు పెట్టామని తెలిపారు. గత ప్రభుత్వం ఎయిర్‌పోర్టు పనులను మొదలు పెట్టడంలో తీవ్ర జాప్యం చేసిందన్నారు. ఇప్పటివరకు సుమారు 25 శాతం పనులు జరిగాయని, యుద్ధ ప్రాతిపదికన పనులు నిర్వహించి, 2026, డిసెంబరు నాటికి ఎట్టి పరిస్థితిలోనూ విమానాశ్రయ నిర్మాణాన్ని పూర్తి చేస్తామని తెలిపారు. కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రిగా భోగాపురం ఎయర్‌పోర్టును పూర్తి చేయడానికే అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు వెల్లడించారు. ఉత్తరాంధ్ర ప్రాంత అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

మిగతా 2లో

ఉచిత ఇసుక పాలసీతో రాష్ట్ర ప్రగతికి బాట

- ఊపందుకోనున్న నిర్మాణరంగం -భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి అవకాశాలు
-సామాన్యుల ఇంటికలను నెరవేర్చింది -శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్

శ్రీకాకుళం, జూలై 9, మేజర్‌న్యూస్: ఎన్డీఏ ప్రభుత్వం నూతనంగా తెచ్చిన ఇసుక పాలసీ విధానంతో రాష్ట్రంలో ప్రగతి బాట పట్టనుందని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నూతన ఇసుక పాలసీ విధానానికి స్వాగతం పలుకుతూ ముందుగా ఏడు రోడ్ల కూడలిలో దివంగత మహానేత ఎన్ టి రామారావు, దివంగత మాజీ కేంద్రమంత్రి ఎర్రం నాయుడు విగ్రహాలకు పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అడ్డగోలు నిర్ణయాలతో ఇసుక కొరత నెలకొని నిర్మాణ రంగం కుదేలైందన్నారు. భవన నిర్మాణ కార్మికులు పనుల్లేక రోడ్డున పడ్డారని, పనుల్లేక వేలాది మంది ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం రావడంతో నిబంధనలు మార్చి ప్రజలందరికీ ఇసుక లభించేలా చర్యలు చేపట్టిందన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఎన్డీఏ ప్రభుత్వం ఇసుక పాలసీ విధానాన్ని అమలులోకి తెచ్చిందన్నారు. దీంతో అందరికీ ఉపాధి కలగనుందని చెప్పారు. ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడ్డ నెల రోజుల్లోనే ఉచిత ఇసుక పాలసీ విధానం అమలులోకి తెచ్చి కార్మికులకు, సామాన్య మధ్యతరగతి ప్రజలకు అండగా నిలిచిందన్నారు. గతంలో జగనన్న కాలనీ పేరిట లక్షలాది మెట్రిక్ టన్నుల ఇసుక దోపిడీకి వైసిపి ప్రభుత్వం పాల్పడిందన్నారు. నేషనల్ ట్రిబ్యునల్ నిబంధనలకు తూట్లు పొడిచిందని అన్నారు. స్టాక్ పాయింట్ల వద్ద ఉన్న ఇసుకను పేదలకు అందుబాటులో ఉంచామన్నారు. జిల్లా స్థాయి ఇసుక కమిటీ

మిగతా 2లో

ఉచిత ఇసుకపై వైసీపీ ఆరోపణలు అర్థరహితం

టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు

గాజువాక, జులై 9, మేజర్‌న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా తీసుకొచ్చిన ఉచిత ఇసుక పాలసీ వలన భవన నిర్మాణ రంగం ఊపందుకుంది అని ఎమ్మెల్యే,తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు.కూటమి ప్రభుత్వం ప్రారంభించిన ఉచిత ఇసుక విధానం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పాత గాజువాక పార్టీ కార్యాలయం వద్ద కూటమి నేతలతో కలిసి భవన కార్మికులకు మిఠాయిలు పంచారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రయోజనార్థం ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ లు మంచి నిర్ణయాన్ని తీసుకున్నారని దీనిపైనా వైసీపీ అనవసర రాద్ధాంతం చేస్తుందని ఆరోపించారు.ప్రజలకు మేలు కలిగే నిర్ణయాలను హేళన చేయడం మానుకోవాలని వైసీపీ నేతలకు హితవు పలికారు.ఇప్పుడిప్పుడే

మిగతా 2లో

బీచ్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచండి

జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ

విశాఖపట్నం, జూలై 9, మేజర్‌న్యూస్: కోస్టల్ బ్యాటరీ నుండి ఆర్కే బీచ్ వరకు పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలని జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన జీవీఎంసీ అదనపు కమిషనర్ (డెవలప్మెంట్) కె.ఎస్.విశ్వనాథన్ ఇతర అధికారులతో కలిసి బీచ్ రోడ్ లోని కోస్టల్ బ్యాటరీ నుండి ఆర్కే బీచ్ వరకు పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ ఈనెల 11వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విశాఖ నగరానికి వచ్చే అవకాశం ఉన్నందున ఆయన కోస్టల్ బ్యాటరీ వద్ద ఉన్న హెలీపేడ్ పరిసరాలను పరిశీలించారు. ఆయా ప్రాంతాలలోను, బీచ్ పరిసరాల్లో వ్యర్థాలు లేకుండా పరిశుభ్రత చర్యలు చేపట్టాలని ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్ ను, నాల్గవ జోన్ జోనల్ కమిషనర్ ప్రసాద్ రావులను

మిగతా 2లో

కుష్టువ్యాధిని పూర్తిగా నిర్మూలించండి

-జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ -18 నుంచి ఆగస్టు 2 వరకు ఇంటింటి సర్వే

విజయనగరం బ్యూరో, జులై 9, మేజర్‌న్యూస్: జిల్లాలో కుష్టువ్యాధిని పూర్తిగా నిర్మూలించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆదేశించారు. జిల్లాలో వ్యాధి వ్యాప్తికి కారణాలను గుర్తించి, వాటిని నివారించాలని సూచించారు. జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలనా కార్యక్రమంలో భాగంగా, ఈనెల 18 నుంచి ఆగస్టు 2 వరకు జిల్లాలో ఇంటింటి సర్వే చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ తన ఛాంబర్‌లో మంగళవారం వివిధ శాఖల అధికారులతో సమన్వయకమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో కుష్టువ్యాధి వ్యాప్తి చెందడానికి వీల్లేదని స్పష్టం చేశారు. వ్యాధిని సంపూర్ణంగా నిర్మూలించేందుకు తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడం ద్వారా వ్యాధిని చాలావరకు అరికట్టవచ్చునని, వ్యాధిగ్రస్తులను ముందుగానే గుర్తించవచ్చునని సూచించారు. దీనికోసం వివిధ ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని, ఈ వ్యాధి కారణాలు, చికిత్స, నివారణా చర్యలను ప్రజలకు వివరించాలని కోరారు. మహిళా సంఘాల సభ్యులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతీ పాఠశాలలో ప్రతీ విద్యార్థినీ తనిఖీ చేసి, స్పర్శ లేని మచ్చలు, ఇతర లక్షణాలు ఏమైనా ఉంటే గుర్తించాలన్నారు. కుష్టువ్యాధిని ముందుగానే గుర్తించడం ద్వారా అంగవైకల్యాన్ని నివారించవచ్చునని, అలాగే ఈవ్యాధిని ఎండిటి చికిత్సతో

మిగతా 2లో

ఉత్తరాంధ్రలో కాంగ్రెస్‌కి పూర్వవైభవం!

-పాత కాపులు చేరేందుకు రంగం సిద్ధం -వైఎస్ హయాంలోని మంత్రులు, ఎమ్మెల్యేలతో మంతనలు -వైకాపా ఘోర పరాజయంతో కదులుతున్న ఆ పార్టీ నేతలు
-ఉత్తరాంధ్ర వైకాపా నేతలతో సంప్రదింపులు

విశాఖపట్నం, జులై 9, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ఉనికి కోల్పోయిన కాంగ్రెస్ పార్టీకి తిరిగి పూర్వవైభవం తీసుకువచ్చేందుకు ముమ్మర ప్రయత్నాలు జరుగుతు న్నాయి. 2024 అసెంబ్లీ ఎన్నికలలో వైకాపా ప్రాభవం కోల్పోవడంతో ఆ పార్టీ నేతలు కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్నారు. దీంతో పాటు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆత్మగా వ్యవహరించిన కెవిపి రామచంద్రరావు కూడా ఇటీవల చేసిన ప్రకటన ఇప్పుడు సంచలనంగా మారింది. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా పనిచేసినప్పుడు ఆయన హయాంలోని మంత్రులు, శాసనసభ్యులు కెవిపితో సంప్రదింపులు చేస్తున్నట్టు ప్రకటించారు. ఉత్తరాంధ్ర జిల్లాలలో వైకాపాలో మంత్రులుగా శాసనసభ్యులుగా పనిచేసిన వారందరు కెవిపితో మాట్లాడినట్టు సమాచారం. అదేవిధంగా విజయనగరానికి చెందిన కీలక నేత ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ జాతీయనేత రాహుల్‌గాంధీతో టచ్‌లోకి వెళ్ళినట్టు జోరుగా ప్రచారం సాగుతుంది. వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకల్లో కూడా కాంగ్రెస్ పార్టీ పూర్వవైభవం కోసం ప్రకటనలు కూడా చేసారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా విజయవాడలో వైఎస్ జయంతి వేడుకలలో పాల్గొని ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ పూర్వవైభవంపై విశ్లేషణ చేసి, అందరినీ ఉత్సహ పరిచారు. అలాగే వైకాపా అధినేత జగన్ మోహన్ రెడ్డి కూడా తన శాసనసభ్యత్వానికి రాజీనామా చేసి, పార్లమెంటు సభ్యుడుగా పోటీ చేస్తారని ప్రచారం జరగడంతో ఆ పార్టీలో ఉన్న నేతలు గురవుతున్నారు. దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దుకోవాలన్న రీతిలో ఉత్తరాంధ్ర జిల్లాలలో ఉన్న కాంగ్రెస్ పార్టీ పాత కాపులు ఆ పార్టీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. ప్రధానంగా ఉత్తరాంధ్రకు చెందిన మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ, ఆయన కుటుంబం సభ్యులు, అదేవిధంగా శ్రీకాకుళం జిల్లాకు చెందిన దర్మాన ప్రసాద్, ఆయన కుటుంబ సభ్యులు, అలాగే విశాఖ జిల్లాలలో మాజీ శాసనసభ్యులు తైనాల విజయకుమార్, మళ్ల విజయప్రసాద్, కన్న బాబు రాజులతో పాటు వైకాపాలో ఉన్న చాలమంది నాయకులు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం ఉందని చర్చించుకుంటున్నారు. ఉత్తరాంధ్ర జిల్లాలలో కాంగ్రెస్ పార్టీ పూర్వవైభవం కోసం వైకాపాలోని సీనియర్ నాయకులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నట్టు ప్రచారం జరుగుతుంది. అసెంబ్లీ ఎన్నికలలో వైకాపా ఘోరంగా ఓడిపోవడంతో పాటు ఆ పార్టీని మరల వెలుగులోనికి తీసుకురావడానికి ఎలాంటి ప్రయత్నాలు జరగకపోవడంతో అ పార్టీలో ఓడిపోయిన వారందరు కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్నారని చర్చ కొనసాగుతుంది. మరో వైపు వైకాపాలో కూడా ఇతర ప్రాంతాల నాయకులు ఉత్తరాంధ్ర జిల్లాల నాయకులపై చేస్తున్న పెత్తనాన్ని కూడా వారు ఎవరు సహించడం లేదు. అలాగే వైకాపాలో ఓడిపోయిన వారందరు కూడా తెలుగుదేశం, జనసేనలో చేర్చేందుకు చేస్తున్న ప్రయత్నాలు కూడా సఫలం కావడం లేదు. దీంతో కాంగ్రెస్ పార్టీ పాతకాపులు అందరు ఇప్పుడు ఆ పార్టీ వైపు చూస్తున్నారు.

అపోలో ఆసుపత్రి నిర్లక్ష్యం వల్లే బాలుడు మృతి

ఆరిలోవ, జూలై 9, మేజర్‌న్యూస్: ఆరిలోవ లోని అపోలో ఆసుపత్రిలో మంగళవా రం ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. చికిత్స కోసం చేరిన బాలుడు మృతి చెందడం తో రూ.12 లక్షలు చెల్లిస్తే గాని మృతదేహం ఇవ్వమ ని వైద్యులు చెప్పడంతో కుటుంబ సభ్యులు ఆందో ళనకు దిగారు. చివరకు విషయం సీరియస్ గా మారడంతో స్థానిక టిడిపి నాయకుల చొరవతో బాలుని మృతదేహాన్ని వైద్యులు కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఆరిలోవ, బాలాజీ నగర్ చెందిన నిఖిల్ వెంకట సాయి 20 రోజుల క్రితం మెదడుకు సంబంధించిన వ్యాధితో అపోలో ఆసుపత్రిలో చేరాడు. ప్రారంభంలో లక్షల రూపాయల అడ్వాన్స్ చెల్లించి తల్లిదండ్రులు ఆసుపత్రిలో చేర్చారు. ఇన్సూరెన్స్ ద్వారా మరో ఏడు లక్షల రూపాయలు ఆస్పత్రికి వారు అందించారు. అయితే బాలుడు మృతి చెందడంతో మొత్తం వైద్య ఖర్చు రూ.24 లక్షలు అయ్యాయని, అందులో రెండు లక్షల రూపాయలు తగ్గిస్తున్నామని ఆసుపత్రి వైద్యులు తెలిపారు. రూ.22 లక్షల రూపాయలకు గాను ఆసుపత్రికి ఇంకా 12 లక్షల రూపాయలు చెల్లిం చాలని బాలుని తల్లిదం డ్రులకు వారు చెప్పారు. బాలుడు చనిపోయి తామం తా బాధపడుతు న్నామని, తమ నుంచి ఇంత పెద్ద మొత్తం అడగడంతో తల్లి దండ్రులు అపోలో యాజ మాన్యాన్ని వేడుకు న్నారు. అయినా సరే అంగీకరిం చకపోవడంతో కుటుంబ సభ్యులంతా ఆందోళనకు దిగారు. ఆసుపత్రిలో చేర్చినప్పటి నుంచి డబ్బులు కోసం వేధిస్తూ ఇబ్బందులు పెట్టారని, వైద్యం సమంగా అందించలేదని వాపోయారు. యాజమా న్యం మృతి దేహాన్ని ఇవ్వకపోవడంతో స్థానిక టిడిపి ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబుకు, స్థానిక టిడిపి నాయకులకు మృతుని తల్లిదండ్రులు తమ గోడు వినిపించుకున్నారు. వెంటనే మాజీ కార్పొరేటర్ ఒమ్మి సన్యాసిరావు, 9, 12 వార్డుల టిడిపి అధ్యక్షులు నాయకులు బుడుమూరి గోవింద్, ఒమ్మి అప్పలరాజు, గాడి సత్యం, ఒమ్మి పోలారావు, ముగడ రాజారావు, టీడీపీ కార్యకర్తలు అపోలో ఆసుపత్రి వద్దకు చేరుకోని నిరసన చేపట్టారు పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు అక్కడికి చేరుకున్నారు. అపోలో సి ఓ ఓ రామచంద్రరావు ను టిడిపి నాయకులు కలిసి అధిక మొత్తంలో బిల్లు వేయడం సరికాదని, కుటుంబ సభ్యులు చెల్లించలేరని స్పష్టం చేశారు. బాలుని మృతదేహం అందజేయకపోతేతాము ఉద్యమిస్తామని హెచ్చరించారు. దీంతో చేసేది లేక అపోలో ఆసుపత్రి యాజమాన్యం తగ్గి మృతదేహాన్ని బాలుని తల్లిదండ్రులకు ఎట్టకేలకు అప్పగించారు.

పల్లీలు, బఠానీలు అమ్మినట్టు.. ఎన్ఆర్ఐలో కిడ్నీలు!

(మొదటి పేజీ తరువాయి)

దారుణమైన సంఘటనలు ఈ ఆస్పత్రిలో నిత్యకృత్యమే. ఈ ఆస్పత్రిని నమ్మి ఒక్క విశాఖ నుంచే కాకుండా ఉభయ గోదావరి, ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు ఒఢిశా, ఛత్తీస్ గఢ్ రాష్ట్రాలకు చెందిన వేలాది మంది నిత్యం ఈ ఆస్పత్రికి వస్తుంటారు. అమాయకులు...అనామకులను...తన దారిలోకి తెచ్చుకుని ఎంతైనా ఫర్వాలేదు...మా వాడు బతికితే చాలు అన్న కుటుంబీకుల మాటను ఆసరా చేసుకుని రోగి బ్యాలెన్స్ షీట్ అంచనాలు శిఖరాగ్రానికి చేర్చడంలో దేవుడు లాంటి వైద్యుల పాత్ర చెప్పనక్కర్లేదు.

సీపీ సీరియస్.. లోతయిన దర్యాప్తు...!

క్వీన్స్ ఎన్ఆర్ఐ ఆస్పత్రిగా పేర్గాంచిన ఈ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో జరుగుతున్న కిడ్నీ రాకెట్ దందాపై నగర పోలీస్ కమిషనర్ శంభుప్రద బాగ్చి సీరియస్‌గానే ఉన్నారు. ఎన్ఆర్ఐ ఆస్పత్రిలో కిడ్నీ కో ఆర్డినేటర్ అనిల్‌కుమార్, నెఫ్రాలజిస్టు డాక్టర్ వాణి తదితరుల రాకెట్ కిడ్నీ మార్పిడికి డబ్బులు డిమాండ్ చేయడంతో ఈ రాకెట్ జాడ వెలుగు చూసింది. బాధితులు పోలీసులను అశ్రయించడంతో ప్రాథమిక విచారణ చేసిన పోలీసులు ఎన్ఆర్ఐ ఆస్పత్రిలో పని చేస్తున్న కిడ్నీ కో ఆర్డినేటర్ అనిల్, నెఫ్రాలజిస్టు డాక్టర్ డేగల వాణిలపై కూడా కేసు నమోదు చేశారు. ఈ ఆస్పత్రిలో ఇప్పటి వరకూ ఎన్ని కిడ్నీ ఆపరేషన్లు చేశారు...ఎన్ని కిడ్నీలు మార్పిడి చేశారు. కిడ్నీలు ఒక్కటేనా...మరే ఇతర ఆర్గాన్‌లైనా మార్చారా అనే కోణ:లో దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ మొత్తం రాకెట్ దందాపై నివేదిక కోరుతూ డీసీపీ, ఏసీపీ, ముగ్గురు కానిస్టేబుళ్లు , సీఐ, ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్లు కలిపి మొత్తం 8 మంది కమిటీని సీపీ నియమించారు.

ఆస్పత్రిని మూసేయాలని డిమాండ్...!

కిడ్నీ రాకెట్ వ్యవహారం బట్టబయలు కావడంతో ఎన్ఆర్ఐ ఆస్పత్రిని మూసేయాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ మేరకు మంగళవారం పలువురు మీడియాతో మాట్లాడుతూ ఒక్కొక్క కిడ్నీకి రూ. 27 లక్షలు డిమాండ్ చేయడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. కిడ్నీల పేరుతో వ్యాపారం చేయడం ఏంటని నిలదీశారు. ఒకప్పుడు సెవెన్‌హిల్స్, శ్రద్ధా ఆస్పత్రుల్లో కూడా కిడ్నీ రాకెట్ కుంభ కోణాలు బయటపడ్డాయని ఆ జాబితాలోకి ఎన్ఆర్ఐ ఆస్పత్రి చేరడం సిగ్గు చేటన్నారు. ఒక్కొక్క ఆర్గాన్‌కు ఒక్కొక్క కో ఆర్డినేటర్‌లను నియమించుకుని పూర్తి వ్యాపారం చేస్తున్న ఈ ఆస్పత్రికి ప్రభుత్వం ఇచ్చిన రాయితీలను తొలగించి ఆస్పత్రిని మూసేయించాలని డిమాండ్ చేస్తున్నారు. రానున్న రోజుల్లో మరింత ఉద్రిక్తంగా ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరించారు.

2026 నాటికి భోగాపురం ఎయిర్ పోర్ట్ సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. దీనిలో భాగంగా ఈ ప్రాంత అభివృద్ధికి ఎయిర్ పోర్టు పునాది అవుతుందని పేర్కొన్నారు. ఈ ఎయిర్‌పోర్టు వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 6 లక్షల మందికి ఉపాధి లభిస్తుందన్నారు. ముఖ్యంగా ఈ ప్రాంతం నుంచి వలసకు అడ్డుకట్ట పడుతుందన్నారు. విశాఖపట్నంతో పాటు ఉత్తరాంధ్రలోని ప్రాజెక్టుల పరిశీలనకు ఈనెల 11న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వస్తున్నారని, ఆరోజు భోగాపురం విమానాశ్రయ పనులను కూడా పరిశీలిస్తారని మంత్రి తెలిపారు. కేవలం ఎయిర్‌పోర్టును పూర్తి చేయడమే కాకుండా, దానికి అనుబంధ పరిశ్రమలు, సంస్థల ఏర్పాటుకు కూడా తనవంతు కృషి చేస్తానని అన్నారు. ప్రస్తుతం విశాఖపట్నం ఎయిర్‌పోర్టు నుంచి ఏడాదికి సుమారు 28 లక్షల మంది ప్రయాణిస్తున్నారని, ఈ ఎయిర్‌పోర్టు పూర్తయితే ఏడాదికి సుమారు 50 లక్షలమంది ప్రయాణిస్తారని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. దాదాపు 60 లక్షల మంది ప్రయాణించేందుకు సరిపడే విధంగా టెర్మినల్స్, 3.8 కిలోమీటర్ల రన్‌వేని నిర్మిస్తున్నామని చెప్పారు. వచ్చే 50 ఏళ్ల అవసరాలకు అనుగుణంగా, పూర్తి అంతర్జాతీయ ప్రమాణాలతో, సకల సౌకర్యాలతో ఈ ఎయిర్‌పోర్టు నిర్మాణం జరుగుతుందని చెప్పారు. దేశంలోనే నెం 1 విమానాశ్రయంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు. విమానాశ్రయానికి త్వరగా, ఎటువంటి అంతరాయం లేకుండా చేరుకునేందుకు అనుగుణంగా, ఎన్‌హెచ్ఏఐతో మాట్లాడి, జాతీయ రహదారిలో అవసరమైన మార్పులు చేయిస్తామని మంత్రి తెలిపారు. అదేవిధంగా విశాఖపట్నం నుంచి శ్రీకాకుళం పోర్టు వరకు సముద్ర తీరానికి సమాంతరంగా జాతీయ రహదారిని నిర్మించేందుకు కృషి చేస్తామన్నారు. దీనికోసం ఇప్పటికే కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో కూడా మాట్లాడామని చెప్పారు. భవిష్యత్తులో ఒడిషా, ఛత్తీస్‌ఘడ్ తదితర సరిహద్దు రాష్ట్రాలతోపాటు, దక్షిణ భారత దేశంలోనే భోగాపురం ఎయిర్‌పోర్టు కీలకంగా మారనుందని అన్నారు. ఇక్కడినుంచి సరకు రవాణాకు కూడా అత్యధిక ప్రాధాన్యత ఇస్తామని, ఏడాదికి సుమారు 50వేల టన్నులు ఎగుమతి చేసేవిధంగా, ఈ టెర్మినల్ కూడా 2026 నాటికి సిద్ధమవుతుందని చెప్పారు. దీనివల్ల ఉత్తరాంధ్ర ప్రాంతంలో పండే మామిడి, ఇతర వ్యవసాయ ఉత్పత్తులు, ఆక్వా ఉత్పత్తులు, గ్రానైట్, ఇతర ఖనిజాలను సైతం సులువుగా ఎగుమతి చేసుకోవడానికి మార్గం సుగమమవుతుందని అన్నారు. ఉత్తరాంధ్ర ప్రజలు ఎన్‌డిఏ ప్రభుత్వంపై ఎంతో నమ్మకంతో, మొన్నటి ఎన్నికల్లో స్పష్టమైన తీర్పు ఇచ్చారని, వారు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. ఇంతటి ఘనవిజయం తమ బాధ్యతను మరింత పెంచిందని, అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని అన్నారు. ప్రభుత్వం సేకరించిన సుమారు 2700 ఎకరాల్లో 2200 ఎకరాలను విమానాశ్రయానికి కేటాయించడం జరిగిందని, మిగిలిన 500 ఎకరాలు ప్రభుత్వం ఆధీనంలోనే ఉన్నాయని తెలిపారు. అవసరాలకు అనుగుణంగా ఈ భూములు వినియోగించుకుంటామని తెలిపారు. విమానాశ్రయానికి అనుబంధంగా సుమారు 140 రకాల అనుబంధ పరిశ్రమలను ఏర్పాటు చేసే అవకాశం ఉందన్నారు. నిర్వాసితుల సమస్యలపైనా దృష్టిపెట్టి వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. దేశంలో రోజురోజుకూ విమాన ప్రయాణీకుల సంఖ్య పెరుగుతోందన్నారు. 2014లో దేశంలో 70 ఎయిర్‌పోర్టులు ఉండగా, వీటి సంఖ్య ప్రస్తుతం 157కు పెరిగిందని, మరో 30 ఎయిర్‌పోర్టులు నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. అయితే విమానాల సంఖ్య పెరగాల్సి ఉందని, ఆ దిశగా కృషి చేస్తామని చెప్పారు. దేశవ్యాప్తంగా సుమారు 110 విమానాలు ఇప్పటికీ ఆగిపోయి ఉన్నాయని, వాటన్నిటినీ నడిపించేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు. తమది ప్రజాప్రభుత్వమని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తామని మంత్రి కింజరాపు స్పష్టం చేశారు. మీడియా సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్, ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు, ఎంఎల్ఏలు లోకం నాగమాధవి, పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు, జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

మొబైల్ రీఛార్జ్ ధరలను వెంటనే తగ్గించాలి సిఐటియు రాస్తారోకో

బొబ్బిలి, జూలై 09, మేజర్‌న్యూస్: కేంద్రంలో మోడీ ప్రభుత్వం మూడోసారి పీఠం మీద కూర్చున్నాక కొద్ది రోజులకే ప్రైవేటు టెలికాం కంపెనీలు మొబైల్ రీఛార్జ్ ధరలను భారీగా పెంచి ప్రజలపై 20వేల కోట్ల రూపాయల భారాన్ని మోపాయి. ఈ బారాలకు జియో ఉపక్రమించగా ఎయిర్టెల్, వొడాఫోన్ దాడిని అనుసరించాయి. నిర్వహణ వ్యయానికి తగ్గట్టుగా ధరలు పెంచడం అనివార్యమైందని అవి బయటికి ప్రకటించిన జనం మొబైల్ అవసరాన్ని లాభాల మూటలుగా మార్చుకోవటమే వాటి అసలు ఉద్దేశం అనే సిఐటియు జిల్లా అధ్యక్షులు పి. శంకర్రావు అన్నారు. 2023 – 24 ఆర్థిక సంవత్సరంలో రిలయన్స్ జియో రూ. 20,607 కోట్లు నికర లాభాన్ని ఆర్జించగా అయినా ఈ కంపెనీలు ధన దాహం తీరలేదు. దేశంలో మొబైల్ ఫోన్ లో వాడుతున్న కోటి 20 లక్షల మంది నుంచి తలవ కొంత అదనంగా పిండుకున్న వేల కోట్లను సులభంగా గడించవచ్చునని గట్టిగా నిర్ణయించుకున్నాయి. కేంద్ర ప్రభుత్వం కొట్రపూరిత వైఖరి కార్పొరేటర్లకు దోచిపెట్టే ధోరణి ఈ ప్రొవైడర్లు దోపిడీకి మార్గం సుగమం చేస్తున్నాయి. ప్రైవేట్ టెలికం కంపెనీలు రంగంలోకి రాకముందు దేశంలో మూలమూలకి విస్తరించిన ప్రతిష్టాత్మక ప్రభుత్వంగ సంస్థ బిఎస్ఎన్ఎల్ లో బిజెపి ప్రభుత్వం దాన్ని కాళ్ళను నరికేసింది. కుట్రపూరితంగా కూలదోసి కార్పొరేట్ కంపెనీలకు రకరకాల రాయితీలతో అవకాశాలతో విస్తరించే భూమికను ఏర్పరిచింది. బిఎస్ఎన్ఎల్ హై స్పీడ్ డేటాను తన వినియోగదారులకు అందివ్వాలని ప్రణాళికలు వేసుకుంటే అందుకు అనేక విధాలుగా అడ్డుకుంది బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీల వద్ద వేలకోట్ల రూపాయలు పార్టీ ఫండ్ తీసుకొని ఎన్నికల్లో విస్తారంగా ఖర్చు పెట్టి అధికారంలోకి వచ్చింది. ప్రజలు నెత్తి మీద 20 వేల కోట్ల రూపాయలు భారాన్ని వేసాయి మొబైల్ రీఛార్జ్ భారాన్ని వెంటనే తగ్గించాలని అన్నారు. ఇప్పటికైనా జనసేన, టిడిపి పార్టీలు బిజెపి, కార్పొరేట్ కంపెనీల వైపు ఉంటాయా ప్రజల వైపు ఉంటాయా తేల్చుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బి యుగంధర్ జి గౌరీ కార్మికులు పాల్గొన్నారు.

ముగిసిన సీతానగరం గ్రామ దేవత సంబరాలు

సంతబొమ్మాళి, జులై 9, మేజర్‌న్యూస్: మండలంలో నౌపడ పంచాయితీ సీతానగరం గ్రామంలో ఆదివారం నుండి జరుగుతున్న శ్రీశ్రీశ్రీ తోటపాలమ్మ తల్లి గ్రామ దేవత సంబరాలు మంగళవారం వైభవంగా ముగిశాయి. ఆలయానికి వేకు జాబు నుండి భక్తులు బారులు తీరారు. మహిళలు గుంపుగా మూర్రాటలు, ప్రసాదాలతో ఊరేగింపుగా వెళ్లి మమ్మేలు మాయమ్మ సీతానగరం తోట పోలమ్మ అని మొక్కులు చెల్లించుకున్నారు. మంగళవారం సంబరాలకు ఆఖరి రోజు కావడంతో గ్రామం ఆలయం భక్తులతో కిటకిటలాడింది. కమిటీ సభ్యులు గ్రామస్తుల సహకారంతో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. మూడు రోజులుగా బుర్రకథ, పగటి వేషాలు, తోలుబొమ్మలాట, డీజే డాన్సులతో మూడు రోజులు గ్రామంలో భక్తులంతా ఆనందోత్సవాలతో జరుపుకున్నారు. భారీగా బాణాసంచా కాల్చారు.

10న గైడెన్స్ పోగ్రామ్

విశాఖపట్నం, జూలై 9, మేజర్‌న్యూస్: వైద్య విద్యలో విదేశాల్లో రాణించి, వైద్య వృత్తిలో విదేశాల్లో ఉన్నతమైన స్థానాన్ని సాధించేందుకు విద్యార్థులకు అన్ని మార్గాలను సూచించేం దుకు ఓక్స్ ఓవర్సిస్ ఎడ్యూకేషనల్ కన్సల్టేన్సీ కృషి చేస్తుందని సీనియర్ కౌన్సులర్ మల్లికార్జున్, ధనరాజ్ లు తెలిపారు. ఈ సందర్భంగా ద్వారకానగర్ సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో పాల్గొని వారు మాట్లాడారు.తల్లితండ్రులకు వారి పిల్లల విదేశీ విద్యలో చదువు కు కావలసిన అర్హతలు తెలియజేసేందుకు వోక్స్ ఓవర్సిస్ ఎడ్యూకేషనల్ బుధవారం సంస్థ గైడెన్స్ పోగ్రామ్ ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమం బెస్ట్ వెస్టన్ హొటల్లో బుధవారం ఉదయం 11 నుంచి 5 గంటల వరకు ఉంటుందన్నారు. గైడెన్స్ పోగ్రామ్ లో యునైటెడ్ స్టేట్స్ మెడికల్ లైసెన్సింగ్ ఎక్సమినేషన్ ప్రాసెస్ తో పాటు నెదర్లేండ్ , రష్యా, తో పాటు ఇటలీ ఉచిత ప్రవేశం కోసం తెలియజేస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని విదేశీ విద్యకు ప్రయత్నం చేసే తల్లితండ్రులు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమం లో సంస్థ ఎండి సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత ఇసుక పాలసీతో రాష్ట్ర ప్రగతికి బాట

(మొదటి పేజీ తరువాయి)

నిర్ణయించిన ధరలను నిల్వల కేంద్రాల వద్ద ప్రదర్శించనున్నారని తెలిపారు. ఒక వినియోగదారుడికి రోజుకు గరిష్ఠంగా 20 మెట్రిక్ టన్నుల వరకు అనుమతి ఉంటుందని చెప్పారు. గ్రామాల్లో ఉన్న వాగులు, వంకల్లో లభ్యమయ్యే ఇసుకను స్థానిక అవసరాలకు వినియోగించుకోవచ్చన్నారు. అనంతరం ఏడు రోడ్ల జంక్షన్ నుంచి పాత బస్టాండ్ జంక్షన్ వరకు ర్యాలీగా వెళ్లారు. దారి పొడవునా దప్పుల సందలతో టిడిపి నాయకులంతా ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి, బిజెపి, జనసేన రూరల్, గార మండల నాయకులు, కార్యకర్తలు, శ్రీకాకుళం నగర డివిజన్ ఇన్చార్జులు పాల్గొన్నారు.

ఉచిత ఇసుకపై వైసీపీ ఆరోపణలు అర్ధరహితం

(మొదటి పేజీ తరువాయి)

ఈ పాలసీ అమలులోకి వచ్చిందని,దశలవారీగా ప్రజలకు చేరువ అవుతుంది అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతికాలంలోనే పథకాలను అమలు చేస్తున్నారని చెప్పారు.అన్ని రంగాల్లో రాష్ట్రం పరుగులు తీయాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజా ప్రయోజన నిర్ణయాలు తీసుకుంటున్నారని తెలిపారు.భాజపా కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు,జనసేన నేతలు గడసాల అప్పారావు,గంధం వెంకటరావు,నియోజకవర్గ ఇంచార్జి ప్రసాదుల శ్రీనివాస్,కార్పొరేటర్లు గంధం శ్రీనివాస్,రౌతు శ్రీనివాస్,పల్లా శ్రీనివాస్,మొల్లి ముత్యాల నాయుడు,అనంతలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు

బీచ్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచండి

(మొదటి పేజీ తరువాయి)

ఆదేశించారు. ముఖ్యంగా రోడ్లపై గుంతలు లేకుండా చూడాలని, రోడ్లను అందంగా తీర్చిదిద్దాలని ప్రధాన ఇంజనీరు రవి కృష్ణరాజు, పర్యవేక్షక ఇంజనీరు సత్యనారాయణ రాజులను ఆదేశించారు. అలాగే పరిసరాలలో పిచ్చి మొక్కలు లేకుండా చూడాలని సెంటర్ మీడియన్ లలో, సైడ్ మీడియన్ లలో, బీచ్ గార్డెన్లలో అవసరమైన చోట కొత్త మొక్కలు నాటి అందంగా తీర్చిదిద్దాలని డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ ఎం.దామోదరరావును ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా జాగ్రత్తలు చేపట్టాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఈ పర్యటనలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, పర్యవేక్షక ఇంజనీర్ పి.వి.వి.సత్యనారాయణ రాజు, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ఆర్టికల్చర్ ఎం.దామోదర రావు, సహాయ వైద్యాధికారి డాక్టర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

కుష్టువ్యాధిని పూర్తిగా నిర్మూలించండి

(మొదటి పేజీ తరువాయి)

పూర్తిగా నయం చేయవచ్చునని సూచించారు. జిల్లాలోని ప్రతీ ఇంటిలో సర్వే జరగాలని స్పష్టం చేశారు. కేవలం మన ప్రాంతంలోనే ఈ వ్యాధిగ్రస్తుల సంఖ్య ఎక్కువగా ఉండటానికి తగిన శాస్త్రీయ కారణాలను అన్వేషించాలని సూచించారు. జిల్లా ఆసుపత్రులు కూడా తమవద్దకు వచ్చే రోగుల్లో కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించి, చికిత్స అందించేందుకు కృషి చేయాలని ఆదేశించారు. సర్వే కోసం ఇంటివద్దకు వచ్చే ఆశావర్కర్లు, వైద్య సిబ్బందికి ప్రజలు పూర్తిగా సహకరించాలని, తమ దేహంపై స్పర్శలేని మచ్చలు, వ్యాధి ఇతర లక్షణాలు ఏమైనా ఉంటే వివరాలను వారికి తెలియజేసి, కుష్టురహిత జిల్లాగా మార్చేందుకు తమవంతు సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. ఈ సమన్వయ సమావేశంలో జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ ఎస్.భాస్కరరావు, జిల్లా కుష్టు నియంత్రణాధికారి డాక్టర్ రాణి, జెడ్‌పి సిఇఓ శ్రీధర్‌రాజా, డిఇఓ ఎన్.ప్రేమ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ ఎం.మల్లయ్యనాయుడు, మెప్మా పిడి సుధాకరరావు, వైద్యాధికారులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ ఆటో దినోత్సవం వేడుకలు

కోటబొమ్మాళి, జూలై 9, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ ఆటో దినోత్సవం సందర్భంగా మండలం హరిశ్చంద్రపురం పంచాయతీలో ఆటో డ్రైవర్లు ఘనంగా దినోత్స వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు వ్యవసాయశాఖ అధికారి పూజారి సత్యన్నారాయణకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆటో యూనియన్ సభ్యులు, డ్రైవర్లు కేకును కట్‌చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా సత్యన్నారాయణ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు వారు నమ్ముకున్న ఆటోను నడుపుకుంటు నిత్యం ప్రజలకు సేవలు అందిస్తున్నారని, కష్టకాలంలో ఏ రాత్రి సమయంలో ఫోన్‌చేసినా వారు వెంటనే వచ్చి మనకు తోడుగా ఉంటున్నారని వారి సేవలను ఆయన కొనియాడారు. అంతకు ముందు ఆటోడ్రైవర్లు సత్యన్నారాయణకు ఘనంగా సన్మానించి సత్కరించారు.

అక్రమ ఇసుక నాటు బళ్ళు పట్టివేత

నెల్లిమర్ల, జూలై 9, మేజర్‌న్యూస్: స్థానిక చంపావతి నదిలో రెవిన్యూ అధికార్లు 12అక్రమ ఇసుక నాటు బళ్ళు పట్టుకున్నారు. మంగళ వారం రామ తీర్థం జంక్షన్ చంపావతి నదిలో నీటి పథకాలవద్దఇసుకను అక్రమంగా తవ్వి తరలిస్తున్న నాటు బళ్ళు ను తహశీల్దార్ డి. ధర్మ రాజు రెవిన్యూ సిబ్బందితో కలిసి పట్టుకున్నారు. అలాగే నాటు బళ్ళు పట్టుకున్నప్పుడు అక్రమార్కులు తహశీల్దార్ తో వాగ్వాదానికి దిగారు. దీంతో తహశీల్దారు పోలీసులకు సమాచారం ఇచ్చిన పోలీసులు బందోబస్తు లో ఉన్నారని చెప్పడంతో అక్కడే రెవిన్యూ సిబ్బంది నిరీక్షించి చూడాల్సిన పరిస్థితీ ఏర్పడింది.అనంతరం ఇద్దరు పోలీసులు చంపావతి నదిలో కి రావడంతో నాటు బళ్ళు యజమానులు బల్లును అక్కడే వదిలేసి ఎద్దులను తీసుకు పోయారు. కాగా మండల మెజిస్ట్రేట్ తాగు నీటి పథకాల వద్ద ఇసుక అక్రమ తరలింపు బండ్లు పట్టుకున్నా అక్రమార్కులు. బేఖాతరు చేయడం ఏమిటని స్థానికులు చర్చించుకుంటున్నారు. అనంతరం తహశీల్దార్ ధర్మ రాజు మాట్లాడుతూ త్రాగు నీటి పథకాలు వద్ద ఇసుక తరలింపు చేయరాదని, అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే కేసులు నమోదు చేసి జరిమానా విధించడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ దాడిలో విఆర్ఓ కృష్ణ, సీనియర్ అసిస్టెంట్, వి ఆర్ ఎ సూరి ఉన్నారు.

రెండు ద్విచక్ర వాహనాలు డీ యువకుడు గాయాలు

రావికమతం, జూలై 9, మేజర్‌న్యూస్: రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో యువకుడు తీవ్ర గాయాలు అయ్యాయి. మండలంలో గుమ్మాలపాడు పారమ్మ చెరువు వద్ద మంగళవారం చోటు చేసుకున్న ఈ ప్రమాదంలో మండలంలో ఎర్రబంద గ్రామానికి చెందిన కసిరెడ్డి సంజయ్ కాలికి తీవ్ర గాయాలయ్యాయి. మండల కేంద్రం ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స అనంతరం మెరుగైన చికిత్సకు విశాఖపట్నం తరలిస్తున్నారు. సంజయ్ స్వగ్రామం ఎర్రబంద తన బైక్ పై వెళు తుండగా ఎదురుగా రావికమంత మండలం కొమీర నుంచి వస్తున్న మరొక ద్విచక్ర వాహనం బలంగా ఢీకొట్టింది.

పాఠశాలలో పారిశుద్ధ్య పనులు

మెలియాపుట్టి, జూలై 9, మేజర్‌న్యూస్: మెలియాపుట్టి మండలం చాపర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత ఐదేళ్లుగా మురికి కాలువ పాఠశాల ప్రహరీ గోడ సమీప నుంచి వెళుతూ ఉండటంతో దుర్గంధంతో విద్యార్థుల ఇబ్బందులు పడటం తెలిసిందే. అయితే దీనిపై ఎంపీడీవో జి. భాస్కరరావుకు గ్రామస్థుల ఫిర్యాదు చేశారు. జెసిబి సహకారంతో కాలువలు పూడికలు తీయించి కాలువ వలన విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టారు. పాఠశాల పరిసరాలలో పిచ్చి మొక్కలను ఆక్రమణలను తొలగించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోసి రామారావు టిడిపి నాయకులు మజ్జి పోలినాయుడు , జి.చిన్న తదితరులు ఉన్నారు.

పలుగ్రామాల్లో కౌలురైతుల గుర్తింపు

వంగర, జూలై 9, మేజర్‌న్యూస్: వంగర మండలంలోని కౌలు రైతుల గుర్తింపు కార్యక్రమాన్ని గ్రామాల్లో నిర్వహిస్తున్నారు.మంగళ వారం మండలంలో మరువాడ,కోణంగిపాడు, కింజంగి, శివ్వాం,సంగాం, తదితర గ్రామాల్లో చేపట్టినట్లు ఏ ఓ తట్టికోట కన్నబాబు,రెవెన్యూఅధికారులు తెలిపారు. ఈ గ్రామాల్లో కౌలు రైతులను గుర్తించినట్లు వివరించారు.ఈగ్రామాల్లోసిసిఆర్సి కార్డులపై కౌలు రైతులకి, భూయజమానులకు అవగాహన కల్పించి, సిసిఆర్సి కార్డు పై కౌలు రైతుకి పంట మీద మాత్రమే హక్కు ఉంటుందని, భూమి పైన ఎటువంటి హక్కు ఉండదని కౌలు రైతులకు వివరించామన్నారు. దీనికి భూయజమానులు భయపడాల్సిన అవసరంలేదని, పంట వరకే కౌలు రైతులకుహక్కుంటుందేతప్ప,మరే ఇతర హక్కులుండ వన్నారు. కార్డుపొందడం ద్వారా ఎరువలు విత్తనాలు ,ఈ పంట నమోదు, వరి కొనుగోలు, పంట నష్టం, ఇన్పుట్ సబ్సిడీ పొందడానికి ఉపయోగపడుతుందన్నారు . ఈ గ్రామాల్లో ఈ రోజు కౌలు రై తులనుగుర్తించామన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు వీఆర్వోలు రైతులు పాల్గొన్నారు.

శాస్త్ర శక్తి చేసి ఆవును కాపాడిన పశువైద్యాధికారి డాక్టర్ కిరణ్‌కుమార్

మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

నరసన్నపేట, జూలై 9, మేజర్‌న్యూస్: నరసన్నపేట మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ ఆరంగి మురళీధర్ అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నరసన్నపేట శాసనసభ్యులు బగ్గ రమణమూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఖరీఫ్ కాలానికి రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎరువులు ప్రభుత్వం అందజేయడం జరుగుతుందని, సాగునీటి కాలువల ద్వారా శివారు ప్రాంతాలకు సైతం వ్యవసాయనీరు అందించేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకున్నామని, గత ప్రభుత్వ కాలంలో సాగునీటి కాలువల నిర్లక్ష్యం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని ప్రస్తుతం ఎటువంటి ఇబ్బందులుకలగకుండా వ్యవసాయ శాఖ అధికారులు, నీటిపారుదల శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వ్యవసాయ కాలువలపై షట్టర్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ పంపుసెట్లకు విద్యుత్ మీటర్లు ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. వారసత్వ సంపదగా వస్తున్న వ్యవసాయ విధానాలను పాటించాలని,రసాయనకి ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ ఎరువుల ద్వారా వ్యవసాయం నిర్వహించేటట్టు వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు సూచనలు ఇవ్వాలని శాసనసభ్యులు సూచించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు, జడ్పిటిసి చింతు అన్నపూర్ణ, మండల అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

కూర్మావతారంలో జగన్నాథుడు



నరసన్నపేట, జూలై 9, మేజర్‌న్యూస్: నరసన్నపేట శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం లో జగన్నాథ ఉత్సవాలలో భాగంగా మూడవ రోజు శ్రీ కుర్మావతారంలో జగన్నాథ స్వామి భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారి దర్శనానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. స్వామివారికి పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ, ప్రసాదములు అందజేసిన ఆలయ ప్రధాన అర్చకులు చామర్తి సాయి కృష్ణమాచార్యులు.

2165 టన్నుల ఇసుక ఉచితంగా సరఫరా

గనుల శాఖ డి.డి.

విజయనగరం బ్యూరో, జూలై 9, మేజర్‌న్యూస్: జిల్లాలో వినియోగ దారులకు ఉచితంగా ఇసుక సరఫరా కార్యక్రమం లో భాగంగా మూడు ఇసుక నిల్వ యార్డుల ద్వారా 2165 టన్నుల ఇసుక సరఫరా చేయడం జరిగిందని గనుల శాఖ ఉప సంచాలకులు సూర్యచంద్ర రావు తెలిపారు. డెంకాడ మండలం పెద తాడివాడ నిల్వ కేంద్రం నుంచి 1336.5 ఎం.టీ.లు, కొత్తవలస నుండి 819 ఎం.టీ.లు, బొబ్బిలి నుండి 10 ఎం.టీ.లు సరఫరా చేయడం జరిగిందని తెలిపారు.

పాంచాలిలో అభివృద్ధి పనులపై గ్రామ సభ

గ్రామ సర్పంచ్ గూడేపు యుగంధర్

పాచిపెంట, జూలై 9, మేజర్‌న్యూస్: మండలంలో గల పాంచాలి గ్రామంలో మంగళవారం గ్రామ సర్పంచ్ గూడేపు యుగంధర్ ఆధ్వర్యంలో పంచాయతీ పరిధిలో జరిగినటు వంటి అభివృద్ధి పనులపై గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ యుగంధర్ మాట్లాడుతూ గ్రామంలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. అలాగే పంచాయతీ పరిధిలో హౌస్ టాక్స్ లు ఎవరైనా బకాయిలు ఉంచితే వెంటనే గ్రామ పంచాయతీ కార్యాలయానికి వచ్చి చెల్లించవలెను అని సూచించారు. అలాగే పంచాయతీ పరిధిలో మరికొన్ని అభివృద్ధి పనులను నిర్వహించుటకు గ్రామ సభలో చర్చించడం జరిగిందని తెలిపారు. గ్రామపంచాయతీ అభివృద్ధి కొరకు యువత నడుం బిగించాలని కోరారు. అకాల వర్షాలు కురుస్తుండడంతో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉంటుంది కనుక ఆరోగ్య సిబ్బంది ఎప్పటికప్పుడు మెడికల్ క్యాంపులు నిర్వహించి వైద్య సేవలు అందించే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ గ్రామ సభలో గ్రామపంచాయతీ కార్యాలయ సిబ్బంది మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మహిళలు స్వశక్తితో ఎదగాలి

జిల్లా కలెక్టర్ శ్యాం కుమార్

పార్వతిపురం రూరల్, జూలై 9, మేజర్‌న్యూస్: మహిళల అభివృద్ధి కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న పథకాలను సద్వినియోగం చేసుకొని స్త్రీలు మరింత ఆర్థిక పురోగతిని సాధించాలని జిల్లా కలెక్టర్ శ్యాం కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని డీకే పట్నం పంచాయతీ పరిధిలోని గుడారవలస గ్రామంలో వి డి వి కే ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అగరవత్తుల తయారీ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ అంగన్వాడీ కేంద్రంతో పాటు మౌలిక వసతులు రోడ్లు పాల్గొలను పరిశీలించారు. అగర్వత్తుల కేంద్రాన్ని సందర్శించిన ఆయన సంతృప్తి వ్యక్తం చేస్తూ మరింత అభివృద్ధి సాధించాలని ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలని సూచించారు. స్వసక్తితో మహిళలు నేటి పోటీ యుగంలో రాణించాలని, ఇందుకు సంబంధించి ప్రభుత్వపరంగా సహాయ సహకారాలు ఉండడంతో పాటు బ్యాంకర్ల యొక్క ప్రోత్సాహం కూడా ఉంటుందని ఈ సందర్భంగా శిక్షణ పొందిన గిరిజన మహిళలకు తెలిపారు. ఈ పర్యటనలో ఆయనతోపాటు వివిధ శాఖల అధికారులు, వెలుగు సిబ్బంది ఉన్నారు.

తోటపల్లి ప్రాజెక్టులో పడి వ్యక్తి మృతి

గరుగుబిల్లి, జూలై 9, మేజర్‌న్యూస్: మండల కేంద్రానికి చెందిన జి గోవిం దరావు (57) తోటపల్లి ప్రాజెక్టులో పడి మంగళ వారం ఉదయం మృతి చెందాడని స్థానిక ఎస్సై వై అమ్మనరావు తెలిపారు. మతి స్థిమితం లేకపోవడం తో పాటు అనారోగ్యం కారణంగా మంగళ వారం ఇంటి నుండి బయలుదేరిన గోవిందరావు తోటపల్లి బోటు షికారు ప్రాంతంలో ప్రాజెక్టులో పడి మృతి చెందాడని పేర్కొన్నారు. ప్రాజెక్టులో పడిన గోవిందరావు మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలించడం జరిగిందని తెలిపారు. మృతునికి భార్యతో పాటు, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కలిగించాలి

-వర్షాకాలంలో కాలువల్లో మురుగు నీరు నిల్వ కుండా చూడాలి -పన్ను బకాయిలను తక్షణమే వసూలు చేయాలి -ప్రాంతీయ సంచాలకులు నాగరాజు

బొబ్బిలి, జూలై 9, మేజర్‌న్యూస్: ప్రస్తుతం వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని, వీటిపై ప్రజలకు అవగాహన కలిగించాలని విశాఖపట్నం ప్రాంతీయ సంచాలకులు జి. నాగరాజు తెలిపారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ చాంబర్లో మంగళవారం మున్సిపల్ కమిషనర్ ఎల్. రామలక్ష్మి ఆధ్వర్యంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది తో వర్షాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ప్రాంతీయ సంచాలకులు మాట్లాడుతూ నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్. జి.టి) మార్గదర్శకములను అనుసరించి వార్డులలో తడి చెత్త పొడి చెత్త సేకరణ, సేకరించిన వెంటనే శాగ్రిగేషన్ చేయుట, కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరుచుట మరియు డీసిల్టేషన్ చేయించాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న వర్షాకాలం దృష్ట్యా ఎక్కడ కాలువలు బ్లాక్ అవ్వకుండా చూసుకోవాలని, బ్లాక్ స్పాట్లను గుర్తించి వాటిని వెంటనే తొలగించాలని, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని తెలియజేశారు. అపార్ట్మెంట్లు మరియు గ్రూప్ హౌస్ ల వద్ద ఉత్పత్తి అవుతున్న చెత్తను ఆన్ సైట్ కంపోస్టింగ్ ద్వారా చెత్త నుండి ఎరువులు తయారు చేయుట గురించి ప్రజలకు అవగాహన కల్పించి, ఆన్ సైట్ కంపోస్టింగ్ జరిగేలా చూడాలని తెలియజేశారు. తదుపరి కార్యాలయ రెవెన్యూ సిబ్బందితో ఇంటి పన్నులు, కులాయి పన్నులు, మరియు ఖాళీ స్థలముల పన్నులు వసూళ్లపై సమీక్ష సమావేశం నిర్వహించి ఇంకను వసూలు చేయవలసిన బకాయిలు ఎక్కువగా ఉన్నందున ఇప్పటినుండి రోజువారి టార్గెట్ లను నిర్దేశించి ప్రతిరోజు వసూలు చేయాలని ఆదేశించారు.

పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపులు చట్టరీత్యా నేరం

-విధులకు వెళ్ళేటప్పుడు హెల్మెట్ ను ధరించండి -సెల్ ఫోన్ కు స్క్రీన్ గార్డ్ ఎంత అవసరమో తలకి హెల్మెట్ అంతే అవసరం

శ్రీకాకుళం, జూలై 9, మేజర్‌న్యూస్: కార్యాలయంలో మహిళల లైంగిక వేధింపుల నుండి రక్షణ కల్పించే చట్టం మహిళల కు ఎంతగానో ఉపయోగకరంగా పని చేసుతుంది . లైంగిక వేధింపులను నివారించడం దీని యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. భారత రాజ్యాంగంలో ఆర్టికల్స్ 14, 15 ప్రకారం లైంగిక వేధింపు అనేది స్త్రీ ప్రాథమిక సమాన హక్కులను ఉల్లంఘిస్తుంది. అంతేకాక ఆర్టికల్ 21 ప్రకారం జీవించే హక్కు, హుందా గా జీవించే హక్కు ఏ వృత్తి, ఉద్యోగం, వాణిజ్యం లేదా వ్యాపారం అయినా చేపట్టే హక్కులలో నే లైంగిక వేధింపులు లేని వాతావరణం లో పని చేసే హక్కు కూడా ఉంది అని తెలిపారు. మంగళవారం జిల్లా కోర్టు భవనం నందలి జిల్లా న్యాయధికార సంస్థ నందు గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశం మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థజిల్లా న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశాలు మేరకు కార్యదర్శి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, ఆర్ సన్యాసినాయుడు జిల్లాలో గల. హాస్పిటల్ సిబ్బందులు, ఫ్యాక్టరీస్, షాపింగ్ మాల్స్ మరియు ఇతర కార్మికులకులైంగిక వేధింపులకు సంబంధించి చట్టాలు గూర్చి తెలిపారు. గౌరవప్రదంగా పనిచేయడానికి గల హక్కులను కార్యాలయంలో లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా స్త్రీల రక్షణ కోసం ఇటువంటి చట్టం ఎంతో మేలు చేస్తుంది అని తెలిపారు. అలాగే పని సమయాల్లో మరియు వేరే అవసరాల కోసం బండి మీద వెళ్లే టప్పుడు మీ యొక్క హెల్మెట్ తప్పనిసరి ధరించి మీతో పాటు వున్న వెనుక వ్యక్తి కి కూడా ఉండాలని తెలిపారు అవగహన లో భాగంగా తెలియ చేయడం జరిగింది. అలాగే రోడ్డు మీద జరిగే ప్రమాదాలలో ఎక్కువ శాతం హెల్మెట్ లను పెట్టక పోవడం వలనె మరణాలు సంభవిస్తున్నాయి అని మన గమ్య స్థానం ఎప్పుడు తన నివాసమే కావాలి కాని మరణం కాకూడదు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా బి సుదర్శన దొర, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, బి శాంతిశ్రీ, ప్రాజెక్ట్ డైరెక్టర్, అజయ్ కార్తికేయ, డిప్యూటీ కమీషనర్ అఫ్ లేబర్, రాంబాబు, ఫ్యాక్టరీస్ ఇన్స్పెక్టర్, మంగాదేవి, కె వి రమణ పి వి గంగాధర రావు మోటర్ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ను కలిసిన ఎమ్మెల్యే బేబినాయన

-బొబ్బిలి లో రైల్వే లోడింగ్ - అన్లోడింగ్ కేంద్రాన్ని కొనసాగించాలని మంత్రి కి వినతి -హమాలీలకు న్యాయం చేయాలి

బొబ్బిలి, జూలై 09, మేజర్‌న్యూస్: బొబ్బిలి రైల్వే స్టేషన్ వద్ద వేగన్ లోడింగ్, అన్ లోడింగ్ గుడ్స్ షెడ్ కేంద్రాన్ని కొనసాగించాలని కోరుతూ మంగళవారం బొబ్బిలి నియోజకవర్గం ఎమ్మెల్యే బేబీ నాయన ఆధ్వర్యంలో కేంద్ర విమానయాన శాఖా మంత్రి రామ్మోహన్ నాయుడు ని బొబ్బిలి పట్టణ కళాసి సంఘం నాయకులు కలిసి మెమోరాండం సమర్పించారు. ఈ మేరకు గత 40 సంవత్సరాల నుండి బొబ్బిలి కేంద్రంగా గూడ్స్ షెడ్ రైల్వే వేగన్ లోడింగ్, అన్లోడింగ్ సెంటర్ కొనసాగుతున్నదని ఈ పనుల పైన ఆధారపడి సుమారు 500 మంది హమాలీలు 200 మంది మోటర్ కార్మికులు బ్రతుకుతున్నారని తెలియజేశారు.అలాగే టిట్లాగర్-విజయనగరం మధ్య మూడవ లైన్ పనులు జరుగుతున్న నేపథ్యంలో బొబ్బిలి గూడ్స్ షెడ్ పాయింట్ ను రద్దు చేయాలని చూస్తున్న ప్రయత్నాలను మానుకోవాలని కోరారు. అదేవిధంగా బొబ్బిలి నుండి సాలూరు వెళ్లే మార్గం వైపు గూడ్స్ షెడ్ వేగన్ లోడింగ్, అన్లోడింగ్ పాయింట్ కు అనుకూలంగా రైల్వే స్థలం ఉందని అందువలన నిత్యవసర వస్తువుల రవాణాకు బొబ్బిలి సెంటర్ గ ఉంటుందని, బొబ్బిలి, బలిజిపేట, సీతానగరం, పార్వతీపురం వేర్ హౌసింగ్ కార్పొరేషన్ గోడౌన్స్ మరియు ఎఫ్ సిఐ గోడౌన్స్ కు అందుబాటులో ఉంటుందని తెలియజేశారు. అనంతరం కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ను బేబినాయన సాలువా తో సన్మానించి బొబ్బిలి వీణను బహుకరించారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి పట్టణ కళాశీ సంఘం కార్యదర్శి దంతులూరి వర్మ, ఉపాధ్యక్షులు పిరిడి అప్పారావు, సహాయ కార్యదర్శి ఎర్రబాల అప్పారావు, కోశాధికారి పైలా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత ఇసుక నిర్మాణ రంగానికి ఊతం

- పారదర్శకంగా ఇసుక రీచ్ ల నిర్వహణ - ఇసుక అక్రమ రవాణాపై ఉక్కు పాదం - గత ప్రభుత్వ హయాంలో భారీ ఇసుక దోపిడి

ఎమ్మెల్యే బగ్గ రమణమూర్తి

నరసన్నపేట, జూలై 9, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉచితంగా ఇసుకను అందించేందుకు పారదర్శక విధానముతో భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో తీసుకున్న నిర్ణయం పట్ల నరసన్నపేట శాసన సభ్యులు బగ్గ రమణమూర్తి హర్షం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ రంగానికి, ఆ రంగంలో పనిచేసే 44 వర్గాలకు ఊతమిస్తుందని,జీవనోపాధి కలిగిస్తుందని, అసంఘటిత, సంఘటత రంగాలలో పనిచేస్తున్న అనేకమంది కార్మికులకు ఉపాధి కల్పిస్తుందని,దీని ద్వారా వలసలు నివారణ జరుగుతుందని, భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు ఉపాధి లభించి ఆదాయం పెరుగుతుందని అన్నారు. గత ప్రభుత్వం ఇసుకను ఆదాయం చూసి, అనేక అక్రమాలకు పాల్పడిందనిఆ నాయకులు గత ప్రభుత్వం దోపిడీకి ప్రజలు భారీగా నష్టపోయారని, ప్రజల ఇబ్బందులు పట్టించుకోకుండా నిర్మాణ రంగాన్ని నిర్వీర్యం చేశారని ఇసుక మాఫియా చాలారేగి నిర్మాణదారులను భారీగా దోచుకున్నారని రమణమూర్తి అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం కేవలం ఇసుక సీనరేజీ ద్వారా వచ్చే ఆదాయము గ్రామ, మండల పరిధిలో రోడ్లు, వంతెనలు నిర్మాణానికి ఉపయోగించేందుకు ప్రభుత్వం నిర్ణయించడం ప్రజా ప్రభుత్వానికి గత దోపిడీ ప్రభుత్వానికి మధ్య వ్యత్యాసం అని అన్నారు. నరసన్నపేట నియోజకవర్గంలోని ఇసుక రీచ్ లకు అనుమతి రాగానే పారదర్శకంగా ఇసుక పంపిణీ ప్రారంభిస్తామని, నాణ్యమైన ఇసుక అందించడం జరుగుతుందని, ఎవరైనా ఇసుక మాఫియాగా వ్యవహరిస్తే వారిని ఉక్కుపాదంతో తొక్కేస్తామని, ఇంకా కొంతమందిఇసుక దొంగ రవాణా చేసేందుకు ప్రయత్నిస్తూ ఉన్నారని వారి పట్ల కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని, ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం కల్పించిన ఉచిత ఇసుక పాలసీని పారదర్శకంగా అమలు చేసేందుకు ఒక శాసనసభ్యుడుగా తన వంతు కర్తవ్యాన్ని నిర్వహిస్తానని, రమణమూర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గతెలుగుదేశం పార్టీ నేతలు పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువులు తయారీ గురించి రైతులకు అవగాహన

-వ్యవసాయ శాఖ ఏడీ మజ్జి శ్యాం సుందర్ -కౌలు రైతులకు గుర్తింపు కార్డులు మంజూరు

బొబ్బిలి, జూలై 09, మేజర్‌న్యూస్: మండలంలోని కలవరాయి గ్రామంలో కౌలు రైతు సేవా కేంద్రంలో గ్రామ సర్పంచ్ అధ్యక్షతన కౌలు రైతుల గుర్తింపు కార్యక్రమం మరియు గుర్తింపు కార్డుల పంపిణీ కార్యక్రమం మంగళవారం నిర్వహించడం జరిగిందని వ్యవసాయ శాఖ ఏడీ మజ్జి శ్యాం సుందర్ తెలిపారు. ఇందులో భాగంగా కలవరాయి పంచాయితీ గ్రామంలో గల కౌలు రైతులను గుర్తించి వారికి కౌలు కార్డులను మంజూరు చేయుటకు వ్యవసాయ శాఖ మరియు రెవెన్యూ శాఖ సంయుక్తంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. అర్హులైన కౌలు దారులకు రెవెన్యూ అధికారి ద్వారా కౌలుదారు కార్డులను జారీ చేసి వీటి వలన ఉపయోగాలను వీటి వలన రైతులకు కలిగేటువంటి లాభాలను వివరించడం జరిగినది. ఈ సంవత్సరానికి కనీసం 70 మంది కౌలు రైతులను కలవరాయి గ్రామంలో గుర్తించాలని కూడా రైతులకు అదే విధంగా వ్యవసాయ, రెవెన్యూ సిబ్బందికి సూచించడం జరిగినది. ఈ కార్యక్రమం తో పాటుగా కలవరాయ గ్రామంలో రైతు సేవా కేంద్ర వద్ద వేస్ట్ డీకంపోజర్ అనే విధానములో సేంద్రీయ ఎరువుని ఏ విధముగా తయారు చేయాలనేది కూడా రైతులకు చేసి చూపించడం జరిగినది. ఈ సేంద్రియ ఎరువు వలన ఎటువంటి రసాయనాలు వాడకుండా పంటలు పండించగలమని రైతులకు అవగాహన కల్పించడం జరిగినది. అదే విధంగా కలవరాయి గ్రామంలో ఈ దఫా ఎక్కువగా మొక్కజొన్న పంట వేయటం వలన మొక్కజొన్న పొలాలను కూడా పరిశీలించడం జరిగినది. ఈ పొలాల్లో ఉన్నటువంటి తెగులు ఉధృతిని గాని అదేవిధంగా కలుపు నివారణకు చేపట్టవలసిన చర్యలు పై రైతులకు సూచనలు సలహాలు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామ సర్పంచ్ మరియు ఎంపీటీసీలు అదేవిధంగా గ్రామ రైతు సేవా కేంద్రం సాయంత్రాలు రవళి పాల్గొనడం జరిగినది.

సీజనల్ వ్యాధులపై విద్యార్థులకువగాహన

నెల్లిమర్ల, జూలై 09, మేజర్‌న్యూస్: సీజనల్ వ్యాధులపై విద్యార్థులకు వైద్య సిబ్బంది అవగాహన కల్పించారు. మంగళ జిల్లా పరిషత్ గర్ల్స్ హై స్కూల్ లో మలేరియా, డెంగీ, అతిసార వ్యాధి పై అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈరోజు కార్యక్రమం లో సీజనల్ వ్యాధులైన డెంగీ, మలేరియా, అతిసార ప్రబలడానికి కారణాలు తీసుకోవసిన జాగ్రత్తలు పై అవగాహనాకార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో అర్బన్ మలేరియా అధికారి సురేష్, ఫైలేరియా సిబ్బంది బాబు విశ్వేశ్వరరావు, శ్రీనివాస్, హెచ్ ఎం జి.ఎంశారద, వ్యాయామం ఉపాధ్యాయులు ఆనంద్ కిషోర్ పాల్గొన్నారు.

ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో ఎమ్మెల్యే రమణమూర్తి సమీక్ష

నరసన్నపేట, జూలై 9, మేజర్‌న్యూస్: నరసన్నపేట పట్టణంలోని త్రాగునీరు డ్రైనేజ్ సమస్యలపై,నరసన్నపేట నియోజకవర్గం ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులు (రూరల్ వాటర్ సప్లై సానిటజేషన్)తో సమీక్షా సమావేశం నిర్వహించిన నరసన్నపేట శాసనసభ్యులు బగ్గ రమణమూర్తి , జల జీవన్ మిషన్ ద్వారా నియోజకవర్గంలో చేప్పట్టిన పనుల వివరాలు, అందుబాటులో ఉన్న నిధులు, ఎందుకు పనులు నిర్వహించలేదు, కారణాలు అడిగి తెలుసుకొని గ్రామాల్లో ప్రతి ఇంటికి త్రాగునీరు అందజేయడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. డ్రైనేజి వ్యవస్థ పనులు ప్రారంభించడానికిఅవసరం అయిన నిధులు, ప్రణాళికలు మొదలగు విషయాలు చర్చించిన నరసన్నపేట శాసన సభ్యులు బగ్గ రమణమూర్తి. నరసన్నపేట పట్టణ భూగర్భ డ్రైనేజి వ్యవస్థ, త్రాగునీరు సప్లై అంశాలపై అధికారులు నుంచి సమాధానం అడిగి తెలుసుకొన్నారు. ఇంటిఇంటికి త్రాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈకార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ డి. ఈ, జె. సుదర్శన్ రావు,జె ఈ ,ఉదయ భాస్కర్, చైతన్య, శ్రీనివాస్, రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

ఈనెల11వ తేదీన శారద డిగ్రీ కాలేజీలో జాబ్ మేళా

శ్రీకాకుళం, జూలై 09, మేజర్‌న్యూస్: ఈనెల 11వ తేదీ గురువారం శారద డిగ్రీ కాలేజీలో జాబ్ మేళా నిర్వహిస్తున్నామని ఈ జాబ్ మేళాలో ప్రముఖ ప్రముఖ కంపెనీలైన మిరాకిల్ , ఐసిఐసిఐ బ్యాంక్, డెక్కన్ కెమికల్, యాక్సిస్ బ్యాంక్, హెచ్ డి బి ఫైనాన్సర్ సర్వీస్, ఆల్ స్టమ్, డిక్సన్, హుండాయ్ మొబీస్, %ఉ% రాక్ మాన్ ఇండస్ట్రీ వంటి కంపెనీలు పాల్గొంటాయని ఈ ఉద్యోగాలకు విద్యారత ఎస్ఎస్సి, ఇంటర్, ఐటిఐ, డిప్లమా ఏదైనా డిగ్రీ మరియు బీటెక్ ఉత్తీర్ణులైన 30 సంవత్సరాల లోపు వారు అర్హులు ఎంపికైన వారికి 12 వేల నుండి 25 వరకు జీతం ంఇన్సెంటివ్ భోజనం వసతి మరియు రవాణా సౌకర్యం ఆయా ఉద్యోగాలను బట్టి ఉంటుంది. ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 11వ తేదీ గురువారం శారద డిగ్రీ కాలేజ్ ,శ్రీకాకుళం ,శ్యామ్ పాలెం జంక్షన్, అరసవిల్లి రోడ్డు ,వద్ద ఉదయం తొమ్మిది గంటలకు సర్టిఫికెట్స్ జిరాక్స్ తో హాజరుకావలెను మరిన్ని వివరాలకు సెల్: 9493292381, 8977195677, 9553640929 సంప్రదించవలెను.

బడికి పోదాం చలో చలో

- నేటి బడి చదువే, రేపటి జీవిత మలుపు - బడి పిలుస్తుంది కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు

ఎచ్చెర్ల, జూలై 9, మేజర్‌న్యూస్: నేటి బడి చదువే, రేపటి జీవిత మలుపని శ్రీకాకుళం జిలా, ఎచ్చెర్ల మండలం, కుప్పిలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జామి. పద్మ కుమారి మంగళవారం తెలిపారు. ఇందులో భాగంగా మాట్లాడుతూ ప్రభుత్వం నిరక్షరాస్యతను నిర్మూలించడానికి చర్యలు తీసుకోవటం మంచి విషయమని, అలాగే అవగాహనా కార్యక్రమాలను నిర్వహించి బడి ఈడు పిల్లలను బడికి వచ్చేలా చెయ్యటంలో మనమంతా కలసికట్టుగా వ్యవహరించి నిరక్షరాస్యత లేకుండా చూడాలన్నారు. బడి పిలుస్తోంది' యొక్క ప్రధాన లక్ష్యం ఆరు నుండి పద్నాలుగు సంవత్సరాల వయస్సు గల పిల్లలందరినీ పాఠశాలలో చేర్చడమని, కొంతమంది పిల్లలు బడి బయటే ఉండటం బాధాకరమన్నారు. పేదరికం కారణంగా కొంతమంది పిల్లలు ప్రమాదకర వృత్తులలో కొనసాగుతున్నారని, కొంతమంది పిల్లలు కుటుంబ వలసల కారణంగా బడి మానేయటం జరుగుతుందని ఆవేదనవ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కుప్పిలి పాఠశాలలో బడి పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు జామి. పద్మ కుమారి, స్టాఫ్ సెక్రెటరీ పి.నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉచిత ఇసుక పాలసీ ప్రారంభించిన

గిరిజన మంత్రి సంధ్యారాణి

ప్రతి సామాన్యుడికి ఇసుక అందుబాటులో ఉండాలి

సాలూరు, జూలై 9, మేజర్‌న్యూస్: ప్రభుత్వం సామాన్యునికి ఇసుక అందుబాటులోనికి తీసుకువచ్చిందని, ఉచిత ఇసుక పాలసీ పథకాన్ని ప్రభుత్వం తిరిగి ప్రారంభించిందని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యా రాణి తెలిపారు. మంగళవారం సాలూరు మండలంలో శివరాం పురం గ్రామంలో టిడిపి ప్రభుత్వం తీసుకువచ్చిన ఉచిత ఇసుక పాలసీ పథకాన్ని ప్రారంభించారు. ఈ సంధర్భంగా గిరిజన మంత్రి గుమ్మడి సంధ్యారాణి మాట్లాడుతూ గత ప్రభుత్వ ఇసుక పంపిణీ విధానాల వలన నిర్మాణరంగం కుంటుబడిందని, అనేకమంది భవనకార్మికులు పనులు లేక ఆత్మహత్యలకు పాల్పడ్డారని తెలిపారు. ప్రజల కష్టాలుచూసి, వారి అభ్యర్థనల మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గతంలో అమలుచేసిన ఉచిత ఇసుక పాలసీ పథకాన్ని తిరిగి అమలులోనికి తీసుకువచ్చారని, దీనివలన ఇసుక సామాన్యునికి అందుబాటులోనికి వస్తుందని, నిర్మాణరంగం అభివృద్ధి పథంలో ఉంటుందని తెలిపారు. ఈ విధానం ద్వారా ఇసుక అక్రమాలకు అడ్డుకట్ట పడుతుందని తెలిపారు. ఇళ్లు నిర్మించు కొనేవారు, లబ్దిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిప

కూర్మావతారంలో జగన్నాథ స్వామి దర్శనం

చోడవరం, జూలై 9, మేజర్‌న్యూస్: చోడవరం పట్టణంలోని పురాతన కేశవ స్వామి ఆలయం ప్రాంగణం ఇంద్రద్యుమనంలో బలబద్ర, సుభద్ర, సమేత జగన్నాథ స్వామి మంగళవారం కూర్మావతార అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. జగన్నాథ స్వామి వారి దశావతార మహోత్సవ కార్యక్రమంలో భాగంగా రెండవ రోజున కూర్మావతారంలోని జగన్నాథ స్వామి వారిని దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు సుదర్శనం సీతారామచార్యులు స్వామి వారికి విశేషాలంకరణ నిర్వహించి, ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. స్థానికలతో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. కాగా దశావతారాల్లో భాగంగా 3 వ రోజు బుధవారం శ్రీ వరాహ అవతారంలో జగన్నాథ స్వామి దర్శనం ఇవ్వనున్నారు.

సామాన్యులకు అందుబాటులో ఇసుక

మల్ల సురేంద్ర

అనకాపల్లి, జూలై 9, మేజర్‌న్యూస్: అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ విజయ కృష్ణన్ ను తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ మల్ల సురేంద్ర మర్యాదపూర్వకంగా కలిసి అనకాపల్లి జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు తీసుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ తో మాట్లాడుతూ మరికొన్ని రోజుల్లో వినాయక చవితి పండుగ రానున్న నేపథ్యంలో వేడుకల్ని పర్యావరణ హితంగా చేసే విధంగా మట్టి వినాయకుడినే పూజించేలా అధికారులచే ప్రజలకు అవగాహన కల్పించాలని తెలియజేస్తూ, ఇసుక తవ్వకాలకు చైర్మన్ గా కలెక్టర్ ఉన్నందున, గత ప్రభుత్వంలో జిల్లా అధికారులు ఇసుకపై వ్యాపార సామ్రాజ్యమే ఏర్పాటు చేసుకొని, సామాన్య ప్రజలకు ఇసుక అందకుండా వ్యాపారం నిమిత్తం ఇతర రాష్ట్రాలకు తరలించిన సందర్భాలు ఉన్నాయని, అటువంటివి మళ్లీ జరిగితే కఠిన చర్యలు తీసుకోవాలని మల్ల సురేంద్ర కలెక్టర్ విజయ కృష్ణన్ కీ తెలియజేశారు. కలెక్టర్ స్పందిస్తూ కచ్చితంగా విధి విధానాల ప్రకారంగా ఇల్లు కొట్టుకుందామనుకున్నా ప్రతి సామాన్యుడికి ఇసుక అందించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారని సురేంద్ర తెలిపారు.

అతిసార వ్యాధులపై అవగాహన సదస్సు

గాజువాక, జూలై 9, మేజర్‌న్యూస్: 74 వ వార్డు నెహ్రూ నగర్ సచివాలయం ఏఎన్ఎం ఆశా వర్కర్లు సంయుక్తంగా అతిసార వ్యాధులు పై స్థానిక మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వార్డు నాయకులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వాతావరణంలో మార్పులు వలన సీజన్లో వ్యాధులు అనేవి ఎక్కువగా వస్తాయన్నారు. సచివాలయం ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు అతిసార వ్యాధులు ,ఇతర వ్యాధులు బారిన పడకుండా ఉండడానికి జాగ్రత్తలతో కూడిన అంశాలను మహిళలకు అవగాహన చేశారు. కార్యక్రమంలో 74 వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వియ్యపు కొండబాబు ,ప్రెసిడెంట్ జాజుల గంగరాజు, జనరల్ సెక్రెటరీ దువ్వు శ్రీను కోనేటి శ్రీనివాసరావు వియ్యపు చిన్నారావు,ఉరుకుటి శ్రీను నక్క సింహాచలం , సచివాలయం సిబ్బంది, అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

సంగివలస కొండపుచెరువును పరిశీలించిన జోనల్ కమిషనర్, కార్పొరేటర్ కుమారి లక్ష్మి

తగరపువలస, జూలై 9, మేజర్‌న్యూస్: తగరపువలస సంగివలస దివీస్ పార్క్(కొండప్ప చెరువు)ఎదురుగా ఉన్న అండర్ పాస్ వద్ద చిన్నపాటి వర్షానికి రోడ్డు పై నీరు నిలిచిపోతుండడంతో పాదచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారనే విషయం తెలిసిందే. ఇదే విషయాన్ని కార్పొరేటర్ దృష్టిలో పెట్టగా జోనల్ కమీషనర్ తో మాట్లాడి క్షేత్ర స్థాయిలో పర్యటించి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా పనులు చేపట్టాలని కోరగా మంగళవారం ఉదయం 7 గం. లకు వార్డు కార్పొరేటర్, జీవీఎంసీ కౌన్సిల్ టీడీపీ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ శ్రీమతి గాడు చిన్నికుమారి లక్ష్మి, జోనల్ కమీషనర్ తో కలిసి కొండప్ప చెరువును పరిశీలించడం జరిగింది. వార్డు నాయకులు సమస్య తీవ్రతను జోనల్ కమీషనర్ కి మరియు కార్పొరేటర్ శ్రీమతి గాడు చిన్నికుమారి లక్ష్మికి తెలియజేయగా అధికారులు, నాయకులతో ఒక రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేసి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా పనులు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో తెలుగుదేశం సీనియర్ నాయకులు గాడు అప్పలనాయుడు, 2వార్డు అధ్యక్షులు బడిగింటి నీలకంఠం, యూనిట్ ఇన్ ఛార్జ్ శ్రీ చోడిపిల్లి సాయి జై శంకర్, 2వ వార్డు జనసేన అధ్యక్షులు నీలాపు శంకర్ రెడ్డి, చిల్ల ఎర్రయ్య రెడ్డి, చేట్ల రమణ, చేట్ల గురుమూర్తి రెడ్డి, రిక్క సత్యవతి, ఊళ్ళ దుర్గారావు, జోగ సన్యాసిరావు, కోల అప్పారావు, సారిపిల్లి శ్రీను, సరగడ గోపిరెడ్డి, చిల్ల అప్పలరెడ్డి సార్, సబ్బి రామునాయుడు, బడిగింటి మహేష్, అలబాని కన్నా, మేడ అప్పలస్వామి, బసవ రాజేశ్వరి, సీరం రాంబాబు, కిల్లి విజయకుమార్, గిడుతూరి వీర్రాజు, ఎచ్చెర్ల చిట్టిబాబు, జనసేన నాయకులు నాళం నాగేశ్వరరావు, నంబూరి రఘునాథ శేష సాయి వర్మ, మేడ నరసింగరావు , ఎం.వి.సత్యనారాయణ , ఆర్.రాజు, జి.చిన్న తదితరులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

భీమునిపట్నం, జూలై 9, మేజర్‌న్యూస్: విద్యా వ్యవస్థను అన్ని విధాలుగా పటిష్టం చేసి దేశంలోనే రాష్ట్రాన్ని అగ్రగామిగా ఉంచడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని భీమిలి జోన్ 3 వ వార్డు కార్పొరేటర్ గంటా అప్పలకొండ అన్నారు. మాజీమంత్రివర్యులు, స్థానిక శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ఆదేశానుసారం భీమిలి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు యూనిపారంలు పంపిణీ కార్యక్రమానికి టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజుతో పాటు 3వ వార్డు కార్పొరేటర్ గంటా అప్పలకొండ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో భ్రష్టుపట్టించిన విద్యా వ్యవస్థను గాడిలో పెట్టే పనిలో విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ బాబు ఉన్నారని అన్నారు. గత ప్రభుత్వంలో స్కూల్ బిల్డింగ్స్ కి పార్టీ రంగులు వేయడానికే అధిక ప్రాధాన్యత ఇచ్చారు తప్ప మెరుగైన విద్యా వ్యవస్థకు ఎక్కడా ఎటువంటి ప్రణాళిక రూపొందించక పోవడం దారుణమని అన్నారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు మాట్లాడుతూ గంటా శ్రీనివాసరావు మానవ వనరుల శాఖమంత్రిగా ఉండేటప్పుడు ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ క్లాస్ రూమ్స్ ఏర్పాటు చేశారని అన్నారు. కార్పొరేట్ విద్యకు సరిసమానంగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేశారని అన్నారు. ట్రిపుల్ ఐటి, ఎన్ఐఐ లాంటి అత్యాధునిక విద్యా సంస్థలు గంటా హయాంలో వచ్చాయని అన్నారు. ఒకప్పుడు దేశంలో విద్యా వ్యవస్థలో రాష్ట్రం ముందుండేదని నేడు జగన్ రెడ్డి పుణ్యమా అని చతికిల పడిందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి రోజే 16 వేలకు పైగా డిఎస్సీ పోస్టులతో పాలనకు శ్రీకారం చుట్టి విద్యా వ్యవస్థను గాడిలో పెట్టే పనిలో ప్రభుత్వం ఉందని అన్నారు. మరలా విద్యార్థులకు పూర్వ వైభవం వస్తుందని అన్ని విధాలుగా ప్రభుత్వం అండగా ఉంటుందని గంటా నూకరాజు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. రమణ, వ్యాయమ ఉపాధ్యాయులు కె. సతీష్, తెలుగుదేశం పార్టీ నాయకులు మారోజు సంజీవకుమార్, సంకురుభుక్త జోగారావు, కొక్కిరి అప్పన్న, జలగడుగుల మురళి, కె.ఎస్.ఆర్. కృష్ణారావు, అల్లిపిల్లి సతీష్, నాయుడు, వాసుపల్లి వంశీ తదితరులు పాల్గొన్నారు.

3వ వార్డు కార్పొరేటర్ గంటా అప్పలకొండ

11 నుండి పాలీసెట్ చివరి విడత ప్రవేశాలు

నర్సీపట్నం అర్బన్, జూలై 9, మేజర్‌న్యూస్: ఈనెల 11 నుండి రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ మరియు ప్రైవేటు పాలిటెక్నిక్ కళాశాలలలో చివరి విడత ప్రవేశాలకు సర్టిఫికెట్ల వెరిఫికేషన్ జరుగుతుందని నర్సీపట్నం ప్రభుత్వ పాలిటె క్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ జీవి రామచంద్రరావు ఒక ప్రకటనలో తెలిపారు. మన ప్రాంతానికి సంబంధించి విశాఖపట్నంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సర్టిఫికెట్ల వెరిఫికేషన్ జరుగుతుందన్నారు. 11వ తేదీ నుండి 13 వరకు ఆన్లైన్ ప్రాసెసింగ్ ఫీజులు చెల్లింపులు, సర్టిఫికెట్లు వెరిఫికేషన్, వెబ్ ఆప్షన్లు ఉంటాయన్నారు. 14వ తేదీన కూడా వెబ్ ఆప్షన్లకు అవకాశం ఉందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థిని విద్యార్థులు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

రిషికొండ వాకర్స్ కుర్చీలు పంపిణీ

విశాఖపట్నం, జూలై 9, మేజర్‌న్యూస్: చిన్న రిషికొండ, ఓడపాలెంలో గర్భిణీ స్త్రీలు అంగన్వాడి కేంద్రానికి వచ్చేటప్పుడు కూర్చోడానికి ఇబ్బంది పడుతున్నారని వాకర్స్ వారు సహాయంతో కుర్చీలు పంపిణీ చేయడం జరిగింది. అలాగే అంగన్వాడి స్కూల్లో చిన్న పిల్లలు ఆడుకోవడానికి ఆట బొమ్మలు పంపిణీ చేయడం జరిగింది. మానవసేవయే మాధవ సేవగా, మానవులంతా భగవంతుని సంతానముగా, వసుధైక కుటుంబంగా భావించి సేవ చేయడమే మా అదృష్టం అని వాకర్స్ వారు తెలియజేశారు. వాకర్స్ వారికి ఓడపాలెం ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమాన్ని ప్రముఖ సంఘ సేవకులు బొత్స జగదీశ్వర్ రావు గారు సహాయంతో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి దాసు, జి.దానయ్య గడ్డిపిల్లి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

అప్పుల బాధలు భరించలేక వ్యవసాయ రైతు ఆత్మహత్య

బుచ్చయ్యపేట, జూలై 9, మేజర్‌న్యూస్: మండలంలో రాజాం గ్రామానికి చెందిన వ్యవసాయ రైతు మరిసా అప్పలనాయుడు (45) ఆత్మహత్య చేసుకున్నాడు. అప్పుల బాధ భరించలేక సోమవారం పురుగుల మందు తాగాడు. గమనించిన స్థానికులు అనకాపల్లి ఎన్టీఆర్ హాస్పిటల్ కి తరలించగా అక్కడ వైద్యులు మెరుగైన వైద్యం కోసం విశాఖపట్నం కేజీహెచ్ కు ప్రిఫర్ చేశారు. మేము ప్రాణ రక్షణ ఉద్దేశంతో అనకాపల్లి శ్రీరామ్ ప్రైవేట్ హాస్పటల్లో జాయిన్ చేసామని అన్నారు. హాస్పటల్ ఐసీయూలో ఉంచి వైద్యులు వైద్యం అందించారు. అదే హాస్పటల్లో వైద్యం పొందుతూ మంగళవారం 12 గంటలు 30 నిమిషాల సమయంలో అప్పలనాయుడు మృతి చెందాడు. మృతి చెందిన అప్పలనాయుడుకు సుమారు 15 లక్షలు అప్పు ఉంది. అప్పలనాయుడు కు ఎకరా భూమి ఉంది. ఈ భూమిపై వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. అలాగే సొంత ఇల్లు నిర్మించుకోవడానికి కొంత మేరకు అప్పు చేశాడు. ఇలా వ్యవసాయం మరియు ఇల్లు నిర్మాణం కోసం 15 లక్షల వరకు అప్పు ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు. మరిసా అప్పలనాయుడు భార్య మరిసా లక్ష్మి (39), వారి కుమారుడు మరిసా సాయి (16), కుమార్తె మరిసా పూజిత (8) తండ్రి మరణించడంతో పిల్లలు అనాథలు అయ్యారని కుటుంబం మొత్తం బాధపడుతుంది. మొదటి భార్య మరిసా లక్ష్మి ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భద్రత కోసం హెల్మెట్ ధరించండి, అది ప్రాణాలకు రక్షణ

మండల లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో ర్యాలీ చేసిన అధికారులు

అనకాపల్లి, జూలై 9, మేజర్‌న్యూస్: రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని ప్రజలకు అవగాహన కల్పించేందుకు మండల లీగల్ సర్వీసెస్ కమిటీ, అనకాపల్లి 10వ అదనపు జిల్లా జడ్జి ఎన్.శ్రీవిద్య, ఎం.ఎం కోర్టు మెజిస్ట్రేట్ బి.వి.విజయలక్ష్మి, ఏ.ఎం.ఎం కోర్టు మెజిస్ట్రేట్ ఏ.రమేష్ ఆధ్వర్యంలో అనకాపల్లి కోర్టు కాంప్లెక్స్ నుండి రింగ్ రోడ్ వరకు తిరిగి కోర్ట్ కాంప్లెక్స్ వరకు ప్లకార్డులతో ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోర్టుకు సమర్పించిన యాక్సిడెంట్ డేటా ఆధారంగా ఏపీలో 3703 కేసులలో 3042 మంది ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలలో చనిపోయారని, వీరందరూ కేవలం హెల్మెట్ దరించకపోవడం వలన ఇంతమంది పౌరులు చనిపోయారని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రజలు ప్రమాదాల తీవ్రత గుర్తించి ముఖ్యంగా యువత, విద్యార్థులు ద్విచక్ర వాహనంపై వెళుతున్నప్పుడు హెల్మెట్ తప్పక ధరించాలని, రోడ్డు భద్రతా నియమాలు పాటించి, సురక్షితంగా ఇంటికి చేరాలన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పైడపు నాయుడు, అనకాపల్లి టౌన్ ఇన్స్పెక్టర్ శంకర రావు, పట్టణ నాయకులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఓ ఇంట్లో నాలుగు రోజులుగా మృతదేహం

విశాఖలో వెలుగు చూసిన సంఘటన

విశాఖపట్నం, జూలై 9 మేజర్‌న్యూస్: విశాఖలోని ఓ ఇంట్లో నాలుగు రోజులుగా మృతదేహం ఉన్న సంఘటన మంగళవారం బయటపడిరది. ఇక్కడి అల్లిపురం గాంధీ బొమ్మ సమీపంలో బలివాడ నాగేశ్వరరావు (56) అనే వ్యక్తి ఒంటరిగా నివసిస్తున్నారు. కుటుంబ సమస్యల నేపథ్యంలో ఇతర సభ్యులంతా మర్రిపాలెంలో ఉంటున్నారు. పెయింటింగ్ పనులు చేసుకునే నాగేశ్వరరావు మద్యానికి బానిసైపోయాడని, ఎప్పుడు తింటాడో, ఎప్పుడు నిద్రిస్తాడో కూడా ఎవరికీ తెలియదని స్థానికులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో నాగేశ్వరరావు నివసిస్తున్న ప్రాంతంలో దుర్వాసన రావడంతో అక్కడి వారంతా పోలీసులకు సమాచారమివ్వడంతో టూటౌన్ సిబ్బంది ఇంట్లోకి వెళ్లి పరిశీలించగా మృతదేహం బయటపడిరది. పూటుగా మద్యం సేవించడంతోనే నాగేశ్వరరావు మృతి చెంది ఉంటాడని పోలీసులు ప్రాథమికంగా తేల్చారు. ఎస్ఐ సతీష్ కేసు దర్యాప్తు చేపట్టారు.

అప్పుల భారంతో వ్యక్తి ఆత్మహత్య

మరో సంఘటనలో అప్పుల భారం తాళలేక వెంకటేశ్వర్లు (52)అనే వ్యక్తి ఫ్యాన్ హుక్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అక్కడి ఓ షిప్పింగ్ కంపెనీలో పని చేస్తున్న వెంకటేశ్వర్లు కూడా కుటుంబానికి దూరంగా అల్లిపురం వివేకానంద కాలనీలో ఉంటున్నారు. ఆయన కుటుంబ సభ్యులు రైల్వే కాలనీలో ఉంటున్నారు. నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు మృతదేహాల్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించామని, కేసులు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ సతీష్ తెలిపారు.

ఆర్.కెబీచ్‌లో కొణిజేటి రోశయ్య విగ్రహం ఏర్పాటు చేయాలనీ ఎమ్మెల్యేకు వినతి

విశాఖపట్నం, జూలై 9 మేజర్‌న్యూస్: విశాఖపట్నం ఆర్. కె బీచ్ రోడ్డు లో మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య విగ్రహనీ ఏర్పాటు చేయాలని ఆర్య వైశ్య సంఘం నాయకులు మంగళవారం గాజువాక ఎమ్మెల్యే రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలుగు ప్రజలకు రోశయ్య ఆర్థిక మంత్రిగా, ముఖ్యమంత్రి చేసిన సేవలను తెలుగు ప్రజలు ఇప్పటి మరవలేనివని అన్నారు.రాష్ట్రంలో ఆయన ఆర్థిక మంత్రిగా ఎన్నో ఆర్థిక సంస్కరణలు చేపట్టారని అన్నారు. అటువంటి మహా నాయకుని విగ్రహాన్ని రాష్ట్ర ప్రభుత్వమే అధికారికంగా విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. పల్లా శ్రీనివాస్ ను కలిసిన వారిలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బొడ్డు కృష్ణారావు ,వాణిజ్య విభాగం స్టేట్ సెక్రటరీ గోవింద్,బొడ్డు వెంకటరావు,కందుల సాయి,కోట్ల గుప్తా,పూసర్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

అక్రమ నిర్మాణాన్ని ఆపాలంటూ కలెక్టర్‌కు వినతి

ప్రకాశనగర్ శ్రీగణేష్ వెల్ఫేర్ అసోసియేషన్ విజ్ఞప్తి

విశాఖపట్నం, జూలై 9 మేజర్‌న్యూస్: పెందుర్తి మండలం ప్రకాశ్‌నగర్ తహసీల్దార్ కార్యాలయం సమీప కాలనీలో ఓ అనధికార భవన నిర్మాణం కొనసాగుతోందని, నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన పనుల్ని ఆపించాలంటూ కాలనీ వాసులు జిల్లా కలెక్టర్‌కు మొర పెట్టుకున్నారు. శ్రీ ప్రకాశ్‌నగర్ శ్రీగణేష్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు బి. రామారావు, వంశీకృష్ణ, బి.విజయ్, సన్నిబాబు, కిషోర్, పాలబాబు తదితరులు ఆధారాల్ని జతచేసి గ్రీవెన్స్‌లో కలెక్టర్ హరీందర ప్రసాద్‌కు అందజేశారు. ఎలాంటి దస్త్రాలూ లేకుండానే జీవీఎంసీ నుంచి తప్పుడు ప్లాన్ తీసుకున్నారని వినతిలో ఆరోపించారు. ఇదే విషయమై జోన్%-%8 జెడ్సీతో పాటు స్థానిక సచివాల సిబ్బందికి కూడా సొసైటీ తరఫున ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోలేదన్నారు. జీవీఎంసీ ప్లాన్‌కు విరుద్ధంగా ఎలాంటి సెట్‌బ్యాక్స్ వదలకుండానే నివాస గృహాల మధ్య వాణిజ్య పరమైన పనులు చేపడుతున్నారని ఆరోపించారు. కాలనీ వాసులు ఇబ్బంది పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని, 20అడుగుల రోడ్డులో జీ%+%3 ప్లాన్ అంటున్నారని, రోడ్డు విస్తరణ 1.5మీటర్లు, సెట్‌బ్యాక్ కోసం 1మీటర్ స్థలం (మొత్తం 2.5మీటర్ల వైశాల్యం, 8.3అడుగుల జాగా) వదలాల్సి ఉన్నా అలా జరగడం లేదన్నారు. గతంలో తామంతా పనుల్ని అడ్డుకుంటే కొన్నాళ్ల పాటు నిర్మాణాన్ని ఆపి..ఆ తర్వాత మళ్లీ కట్టేసుకుంటున్నారని, అది మత పరమైన ప్రార్థన మందిర నిర్మాణంగా తమకు అనుమానముందని కాలనీ వాసులు చెబుతు న్నారు. అక్కడ జరుగుతున్న తంతుపై కార్పొరేటర్ పీలా శ్రీనుతో పాటు గత నెల 10న జీవీఎంసీ కమిషనర్, 24న అప్పటి కలెక్టర్‌కు కూడా వినతినిచ్చామన్నారు. కాలనీ వాసుల ఇబ్బందుల్ని దృష్టిలో పెట్టుకుని తక్షణమే సదరు పనుల్ని ఆపించా లంటూ కలెక్టర్‌కు ఇచ్చిన విజ్ఞప్తిలో సంఘం ప్రతినిధులు స్పష్టం చేశారు.

ఉచిత ఇసుక పాలసీపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు

టీడీపీ ఇంచార్జ్ పడాల భూదేవి

పాలకొండ, జూలై 9, మేజర్‌న్యూస్: లక్ష లాది మంది కార్మికులకు జీవనోపాధి కల్పిస్తూ, ఆర్థిక వ్యవస్థకు తావిచ్చే నిర్మాణ రంగానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు ఉచిత ఇసుక పాలసీ చేయడంపై రాష్ట్ర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని టీడీపీ ఇంచార్జ్ పడాల భూదేవి ఆనందం వ్యక్తం చేసారు. మంగళవారం స్థానిక కళ్యాణ మండపం లో ఆమె విలేకరుల తో మాట్లాడారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తున్నారన్నారు. హామీల్లో ఒకటైన ఉచిత ఇసుక పాలసీ జీ ఓ నెంబర్ 43 తీసుకురావటం జరిగింది.నేటి నుండి అమలుతో 40 లక్షల మంది నిర్మాణ నిర్మాణరంగ కార్మికులకు 225 ఇతర వృత్తులవారి జీవనోపాధికి అవకాశం కలిగిందన్నారు. ఉచిత ఇసుక విధానం తీసుకొచ్చి నిర్మాణ రంగం ఊపందుకో వాలన్న సదుద్దేశంతోనే దాన్ని సమర్థవంతంగా చంద్రబాబు అమలుచేసారన్నారు. దీనివల్ల ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందన్నారు. ఇప్పటికే నిల్వ ఉన్న ఇసుకను వినియోగదారులకు అందిస్తున్నారన్నారు.ఈ విధానంలో వినియోగదారులు లేబర్, రవాణా చార్జీలనే భరించాల్సి ఉంటుంద న్నారు. గత జగన్ రెడ్డి పాలనలో నిబంధనలు మొత్తం గాలికి పదిలేసి, జగన్ రెడ్డి ఇసుక మాఫియా ద్వారా 50వేలకోట్లు దోచుకున్నారు,పర్యావరణానికి తూట్లుపొ డిచేలా యదేచ్ఛగా ఇసుక తవ్వకాలు కొనసాగించారన్నారు. ఉచిత ఇసుక విధానాన్ని రద్దుచేయడంతో 40 లక్షల కార్మిక కుటుంబాలు రోడ్డున పడ్డారని, పనిలేక కుటుంబ పోషణ భారమై 130 మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు, ఇసుక మాఫియా వల్ల ప్రధానమైన సాగునీటి ప్రాజెక్టులను కూడా జగన్ రెడ్డి విధ్వంసం చేశాడన్నారు.అయిదేళ్లలో 50 వేలకోట్ల రూపాయల ఇసుక దోపిడీ జగన్ అండ్ కో బృందం చేసిందన్నారు.ఏడాదికి రెండుకోట్ల టన్నుల ఇసుక తవ్వకాలకు అనుమతించిందన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా అనధికారికంగా 500 ఇసుక రీచ్ లలో అక్రమ ఇసుక దోపిడీ జరిగిందని ఇంచార్జ్ పడాల భూదేవి అన్నారు. ఈ ప్రెస్ మీట్ లో రాష్ట్ర తెలుగురైతు విభాగం అధ్యక్షులు ఖండాపు వెంకటారమణ , కోటదుర్గ ఆలయ కమిటీ మాజీ చైర్మన్ శాసపు సర్వారావు, బీజేపీ నేత టంకాల దుర్గారావు, మాజీ పాలకొండ టౌన్ అధ్యక్షులు గుమ్మడి సింహాద్రి,వీరఘట్టం టీడీపీ నాయకులు సాసుపల్లి బుజ్జి , జీవరత్నం,బొరోతూ శ్రీహరి, రాజేష్,రవికుమార్, పిన్నంటి వెంకటరమణ, గర్భన. శ్రీనివాసరావు, అల్లు సత్యనారాయణ, ఎం అప్పలనాయుడు, గణేష్, వై శ్రీనివాస్, కరణం లచ్చుమ్ నాయుడు, మాజీ అధ్యక్షులు అంగురూ దశరద నాయుడు, మాజీ బిడ్డీక జయలక్ష్మి, సవర మోహనపాల్, సిమ్మయ్య, మిన్నారావు, మాజీ ఎంపీటీసీ,బుగత పైడిరాజు, మాజీ సర్పంచ్ ముంజెటి త్రినాథరావు, మాజీ కో ఆప్షన్ మెంబెర్ మూర మోహనరావు, సవర. కూర్మారావు, మాజీ సర్పంచ్ సవర. గంగయ్య బాలరాజు, సవర,మల్లేష్, కొత్తకోట రాజారావు,వీరఘట్టం, పాలకొండ, భామిని సీతంపేట మండలాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్ పంపిణీ

టిడిపి ఇన్చార్జ్ బుడుమూరి గోవింద్

ఆరిలోవ, జూలై 9, మేజర్‌న్యూస్: జీవీఎంసీ, 9వ వార్డు విశాలాక్షినగర్, సంజీవ్ నగర్ కాలానీలో గల జిల్లాపరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో తూర్పు నియోజకవర్గం శాసనసభ సభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాల మేరకు వార్డ్ ఇంచార్జ్ బుడుమూరి గోవింద్ రాష్ట్రప్రభుత్వం ఉచితంగా ఇస్తున్న బ్యాగ్స్, స్కూల్ యూనిఫామ్ పుస్తకాలును విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు సూర్యం, వార్డు మహిళా అధ్యక్షురాలు బుడుమూరి భూలక్ష్మి, నల్ల ఈశ్వరావు, పెద్ద, శ్రీమన్నారాయణ, రైల్వే అప్పారావు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి

జూనియర్ సివిల్ జడ్జి ప్రసన్న లత

కోటబొమ్మాళి, జులై 9, మేజర్‌న్యూస్: ద్విచక్రవాహన దారులు వాహనం నడిపేటప్పుడు తప్పని సరిగా హెల్మెట్ దరించాలని లేకుంటే జ్రెలు శిక్షతోపాటు బారీ జరిమాన విధించటం జరుగుతుందని స్థానిక జూనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయసేవాసంఘం అధ్యక్షురాలు బిఎంఆర్. ప్రసన్నలత అన్నారు. అమె మంగళవారం స్థానిక కోర్టు అవరణలో ద్విచక్రవాహన దారులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ జాతీయ రహదారిలో ద్విచక్రవాహనదారలకు ప్రమాధాలు జరిగినప్పుడు హెల్మెట్ లేకపోవడం వల్ల తలకు తీవ్ర గాయాలు అయి ప్రాణాలు కోల్పోతున్నారని అందుకు ప్రతి ఒక్కరు వాహనాలు నడిపినప్పుడు హెల్మెట్ తప్పని సరిగా ధరించాలని ఆమె సూచించారు. మోటార్ వెహికల్ చట్టం ద్వారా ఇప్పుడు ల్కెసెన్స్, ఇన్సూరెన్సు, కాలుష్య నివారణ సర్టిఫికెట్ అదే విధంగా హెల్మెట్ లేకపోతే అధిక మొత్తంలో అంటే వెయ్యి రూపాయలు రెండు వేల రూపాయలు 5000 రూపాయలు

పశుగ్రాస వారోత్సవాలలో భాగంగా రైతులకు అవగాహన

అసిస్టెంట్ డైరెక్టర్: డాక్టర్ దినేష్ కుమార్



కే కోటపాడు, జూలై 9, మేజర్‌న్యూస్: పశుగ్రాస వారోత్సవాలలో భాగంగా రైతులకు అవగాహన కార్యక్రమాల్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రాంతీయ పశు వైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ దినేష్ కుమార్ అన్నారు. పశుగ్రాస వారోత్సవాలలో భాగంగా మంగళవారం ఉదయం మండలంలోని కే. కోటపాడు, దాలివలస గ్రామాల్లో దినేష్ కుమార్ పాల్గొని రైతులతో ముచ్చటించారు. ఆయన మాట్లాడుతూ కే. కోటపాడు ప్రాంతీయ పశువైద్యశాల పరిధిలో కే కోటపాడు, దేవరపల్లి మండలాల్లో వారోత్సవాలు ఈనెల ఏడవ తేదీ నుంచి 14వ తేదీ వరకు జరుగుతాయని అన్నారు. పశుగ్రాస వారోత్సవాల్లో రైతులకు సబ్సిడీపై పశుగ్రాస విత్తనాలు జొన్న, మొక్కజొన్న, 75 శాతం రాష్ట్ర ప్రభుత్వం రాయితీ మీద సరఫరా చేస్తుందన్నారు. ప్రతి గ్రామంలో రైతు సేవా కేంద్రాలలో పచ్చి మేత ప్రాముఖ్యత గురించి శాస్త్రీయ పద్ధతిలో పశుగ్రాసాలను పెంచే విధానాల గురించి పశు గ్రాసాలను నిల్వ చేసే పద్ధతుల గురించి రైతులకు అవగాహన అలాగే ఐదు నుండి ఆరు లీటర్లు పాలిచ్చే పశువులకు దాన అవసరం లేకుండా కేవలం పచ్చి మేతతోనే పోషించవచ్చని ఆయన తెలిపారు. పచ్చి మేతలో విటమిన్ ఎ ఎక్కువగా ఉండటంతో ఆరోగ్యంగా ఉండి ఎదకు వచ్చి పాల దిగుబడి కూడా బాగా పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొరువాడ పశువుల ఆసుపత్రి డాక్టర్ సి హెచ్ వై నాయుడు, లైవ్ స్టాక్ అసిస్టెంట్ ఎస్. కే సమీరా, కే. కోటపాడు, దాలివలస గ్రామాల పశుగ్రాస రైతులు, తదితరులు పాల్గొన్నారు.

వర్షకాలంలో అంటువ్యాధులు ప్రభావితం కాకుండా చర్యలు తీసుకోవాలి

తగరపువలస, జూలై 9, మేజర్‌న్యూస్: రానున్న వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రభావతం కాకుండా ముందస్తు చర్యలుగా జీవీఎంసీ సిబ్బంది ఏపీ డివో సంతోష్ సచివాలయం ఏఎన్ఎం సచివాలయం శానిటేషన్ సెక్రటరీ సురేష్ ఎన్ డి ఏ కూటమి నాయకులు ఎర్నింటి వెంకటరమణ, జీవీఎంసీ ఫస్ట్ డివిజన్ జనసేన అధ్యక్షురాలు పరిమి భువనేశ్వరి, టిడిపి సీనియర్ నాయకులు ఎర్నింటి సత్యనారాయణ, పేరయ్య, సూరిబాబు, అదుపాక శ్రీను ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎర్నింటి వెంకటరమణ మాట్లాడుతూ ఈ వర్షాకాలంలో డెంగ్యూ మలేరియా వంటి వ్యాధులు వ్యాప్తి చెందకుండా ప్రజలందరూ తగు జాగ్రత్తలు చేసుకోవాలని మంచినీటిని వేడి చేసుకుని త్రాగాలని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

రాష్ట్ర డిజిపిని కలిసిన బీసీ సంఘ నేతలు,ఎన్ని శ్రీనివాసరావు

అనంతపురం, జూలై 9, మేజర్‌న్యూస్: మంగళగిరి కార్యాలయంలో డిజిపి ద్వారక తిరుమల రావును, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంఘం నేతలు రాష్ట్ర జనరల్ సెక్రెటరీ ఎన్ని శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలుసుకుని అభినందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం లో బిసి కులాల పైన జరిగిన దౌర్జన్యాలు పునరావతం కాకుండా చూడాలని కోరారు ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు కేశన శంకర్రావు, రాష్ట్ర మరియ జిల్లా సభ్యులు పాల్గొన్నారు

చిన్నయ్యపాలెంలో డెంగ్యూపై అవగహన సదస్సు

ఆనందపురం, జులై 9, మేజర్‌న్యూస్: ఆనందపురం మండలం కుసురువాడ పంచాయతీ పరిధిలో చిన్నయ్య పాలెంలో డెంగ్యూ మాసోత్సవం లో భాగం గా ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారి ఆధ్వర్యం లో డెంగ్యూ వ్యాధి పై అవగహన సదస్సు , వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భం గా సామాజిక ఆరోగ్య అధికారి పి సాంబమూర్తి మాట్లాడుతూ వర్షా కాలంలో వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తం గా ఉండాలన్నారు. నీటి నిల్వ లో దోమల వ్యాప్తి జరుగుతుందని తెలిపేరు. నీటి కుండీలు, ట్యాంకులు, నీళ్ళ డ్ర మ్ములపై పూర్తిగా మూతలు వేసుకోవాలని సూచించారు దీనివల్ల దోమలు నీటి నిల్వలు లో గుడ్లు పెట్టకుండా వుంటుందని, తద్వారా దోమలు వ్యాప్తి నీ అరికట్టవచ్చని తెలిపారు ఎవరికైనా జ్వరం వస్తే వెంటనే దగ్గర్లో వున్న ఆశ కార్యకర్తను, వైద్య సిబ్బంది కలిసి చికిత్స తీసుకోవాలని అన్నారు. వైద్య శిబిరం లో 25 మందికి వివిధ వ్యాధులకు చికిత్స చేయడం జరిగింది ఈ కార్య క్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు కృష్ణ మోహన్, ఏ ఎన్ ఎం దేవి, ఎం ఎల్ హెచ్ పి స్వర్ణలత, ఆరోగ్య కార్యకర్తలు తారకేశ్, మోహన్, ఆశ కార్య కర్తలు పాల్గొన్నారు.

పంచాయితీల్లో పారిశుధ్యం మెరుగు పరచాలి

-కార్యదర్శులకు దిశ నిర్దేశం చేసిన ఎంపీడీవో సూర్యనారాయణ

-రక్షిత మంచినీటి పథకాల్లో క్లోరినేషన్ చేయించాలి

గరుగుబిల్లి, జూలై 9, మేజర్‌న్యూస్: ప్రస్తుత వర్షాకాలంలో గ్రామపంచాయతీల్లో పూర్తిస్థాయిలో మెరుగు పరిచేందుకు గ్రామపంచాయతీ కార్యదర్శులు చర్యలు చేపట్టాల్సి ఉందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పైల సూర్యనారా యణ అన్నారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందువల్ల వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు పూర్తి స్థాయిలో పారిశుధ్యం మెరుగు పరిచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాల్సిందని గ్రామపంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీవో దిశ నిర్దేశం చేశారు. గ్రామ పంచా యతీల్లో వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు , మరియు దోమల నివారణకు మరియు వీధుల్లోని కాలువల్లో పూడికలు తొలగిం చేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామ పంచాయతీల పరిధిలో పలుచోట్ల ఉన్న పిచ్చి మొక్కలను తొలగించేం దుకు చర్యలు చేపడుతున్నామన్నారు. రక్షిత మంచినీటి పథకాల్లో క్లోరినేషన్ చేయించాలని తెలిపారు. ఈసమావేశంలో మండల ఈ వో పీ ఆర్ డి ఎల్ గోపాలరావు తదితరు లు పాల్గొన్నారు.

ఎన్ఆర్ఈజీఎస్ సామాజిక తనిఖీ ప్రజావేదిక సంతృప్తికరం

డ్వామా అదనపు ప్రాజెక్టు డైరెక్టర్: రోజా రాణి

కే కోటపాడు, జూలై 9, మేజర్‌న్యూస్: ఎన్ఆర్ఈజీఎస్ సామాజిక తనిఖీ ప్రజావేదిక సంతృప్తినిచ్చిందని డ్వామా అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ రోజా రాణి అన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో మండల ఎన్ఆర్ఈజీఎస్ ప్రజా వేదిక జరిపారు. ఈ ప్రజా వేదికలో రోజా రాణి మండలంలోని 32 పంచాయతీల ఎన్ఆర్ఈజీఎస్ పనులు జరిగిన తీరును క్షుణ్ణంగా పరిశీలించారు. ఒక్కొక్క గ్రామం నుండి వి ఆర్ పి తో సహా, ఎంక్వయిరీ చేసిన బృందాన్ని ఒక్కటిగా అడిగి తెలుసుకున్నారు. పనులు జరిగిన తీరు బాగుండడంతో సంతృప్తి చెందారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి జగన్మోహన్, నాయకులు బండారు ముత్యాలు నాయుడు, బండారు నరసింహనాయుడు, చీపురుపల్లి అచ్చిబాబు, లెక్కల గోపి, జిల్లా విజిలెన్స్ అధికారిని నిర్మలాదేవి ఏపీడి బండారు శ్రీనివాస్, వెలుగు డి పి ఎం రమణ, సామాజిక తనిఖీ ఎస్ఆర్పి డి. రాజేంద్ర రావు, ఏపీఓ ఎస్. అప్పలరాజు, అచ్యుతాపురం ఏపీవో టి. వసంత్ కుమార్, మండల ఇంజనీరు బండారు బాలాజీ అప్పారావు. ఈవో పి ఆర్ డి ప్రసాద్, టెక్నికల్ అసిస్టెంట్లు కాళ్ళ గంగు నాయుడు, గొరపల్లి సత్యం, గోపాల్, ఇంజనీరింగ్ కన్సల్టెన్సీ ఆదిరెడ్డి రాము నాయుడు, కంప్యూటర్ ఆపరేటర్లు గొర్రుపోటు రవిచంద్ర, లత, లక్ష్మి, మండలంలోని వీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

రైతు సేవాకేంద్రాలు ద్వారా డిఏపి పంపిణీ

-ఎరువులకు ఇబ్బందులు లేకుండా చర్యలు

-ఏవో రేగిడి విజయభారతి వెల్లడి

గరుగుబిల్లి, జూలై 9, మేజర్‌న్యూస్: ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కు సంబం ధించి రైతులకు అవసరమైన డి ఏ పి, యూరియాను, రైతు సేవా కేంద్రాల్లో సరఫరా చేయడం జరుగు తుందని మండల వ్యవసాయ శాఖ అధికారి రేగిడి విజయబారతి తెలిపారు. ఈమేరకు మండల పరిధిలోని ఉల్లిభద్ర, గరుగుబిల్లి ,పెద్దూరు, సంతోష పురం, గొట్టివలస, శివ్వాం, రావివలస తదితర గ్రామాల్లోని రైతు సేవాకేంద్రాల్లో డి ఏ పి , యూరియాను పంపిణీ చేస్తు న్నామన్నారు. గ్రామాలకు చెందిన రైతులకు యూరియాను పంపిణీ చేయడం జరుగుతుందని మండల వ్యవసాయశాఖ అధికారి రేగిడి విజయభారతి తెలిపారు. ఏడాది ఖరీఫ్ సీజన్ కి సంబంధించి రైతులకు అవసరమైన ఎరువులను పూర్తిస్థాయిలో సరఫరా చేయను న్నామని పేర్కొన్నారు. గరుగుబిల్లి రైతుసేవా కేంద్రం అగ్రికల్చ ర్ అసి స్టెంట్ అక్కేన వంశీకృష్ణ ఆధ్వర్యంలో డీఏపీ ఎరువులు పంపిణీ చేశారు

సామాన్యునికి అందుబాటులో ఇసుక

గరుగుబిల్లి, జూలై 9, మేజర్‌న్యూస్: తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 20 రోజుల్లో ఉచిత ఇసుక విధానమును ప్రారం భించి ఇచ్చిన మాటను ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు నిలబెట్టుకున్నారని మండల తెలు గుదేశం పార్టీ అధ్యక్షులు అక్కేన మధుసూదనరావు, అరకు పార్లమెం ట్ తెలుగుదేశం పార్టీ మహిళా విభాగం అధికార ప్రతినిధి అక్కేన జగదీశ్వరి అన్నారు. మండల పరిధి లోని నాగూరు గ్రామంలో మంగళ వారం స్థానిక విలేకరులతో మాట్లా డారు. గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో ఇసుక కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురైన నేపథ్యంలో ఎన్నికల ప్రచారంలో చంద్రబాబునాయుడు నెల రోజుల్లో ఉచిత ఇసుక విధానం తెస్తామని ప్రకటించారని అయితే ఇచ్చిన హామీని 20 రోజుల్లోనే అమలు చేసిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. ప్రభుత్వం నూతనంగా తెచ్చిన ఇసుక పాలసీ విధానంతో రాష్ట్రం లో ప్రగతి బాట పట్టనుందని పేర్కొ న్నారు. వైసిపి ప్రభుత్వం అడ్డగోలు నిర్ణయాలతో ఇసుక కొరత నెలకొని నిర్మాణ రంగం కుదేలైందన్నారు. భవన నిర్మాణ కార్మికులు పనుల్లేక రోడ్డున పడ్డారని, పనుల్లేక వేలాది మంది ఇతర ప్రాంతాలకు వలస వెళ్లా ల్సి వచ్చిందని మధు సూద నరావు, జగదీశ్వరి లు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్డీయే ప్రభు త్వం రావడంతో నిబంధ నలు మార్చి ప్రజలంద రికీ ఇసుక లభించేలా చర్యలు చేపట్టిం దన్నా రు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఎన్డీఏ ప్రభుత్వం ఇసుక పాలసీ విధానాన్ని అమలులోకి తెచ్చిం దన్నారు. దీంతో అందరికీ ఉపాధి కలగనుందని చెప్పారు. ఎన్డీఏ ప్రభుత్వం ఉచిత ఇసుక పాలసీ విధానం అమలులోకి తెచ్చి కార్మికులకు, సామాన్య మధ్య తరగతి ప్రజలకు అండగా నిలి చిందన్నారు.

మేలైన పశు జాతి ఉత్పాదకతకు పోషక విలువలతో కూడిన పశుగ్రాసం అవసరం

చోడవరం పశు వైద్యశాల, ఏ.డి. చిట్టి నాయుడు

చోడవరం, జూలై 9, మేజర్‌న్యూస్: పశు ఉత్పాదక సామర్థ్యం, జన్యుపరంగా మేలైన పశుజాతి ఉత్పాదకతకు పోషక విలువలతో కూడిన పశు గ్రాసం అవసరమని చోడవరం పశు వైద్యశాల ఏ.డి చిట్టి నాయుడు అన్నారు. మండలంలోని అంబేరు పురం మగతా కల్లాల వద్ద పాడి రైతులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈనెల 7 నుండి 14 వరకు పశుగ్రాస వారోత్సవాల్లో భాగంగా పాడి రైతులతో అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఏ.డి చిట్టి నాయుడు మాట్లాడుతూ పాల అధిక దిగుబడికి , పాడి రైతు ఎక్కువగా దానాలపై ఆధారపడుతున్నాడని, దీనివల్ల ఖర్చులు పెరిగి నష్టపోతున్నారన్నారు .పాడి పరిశ్రమకు మేలైన పశు గ్రాసం అవసరమని, తక్కువ విస్తీర్ణంలో అధిక దిగుబడి గల రెడ్ నేపియర్, సూపర్ నేపియర్ వంటి గడ్డి విత్తనాలను నాటాలన్నారు. వీటిని పశువు ఇష్టంగా తినడంతో పాటు విటమిన్ ఏ, ప్రోటీన్లు అంది పాడిపశువు ఆరోగ్యంగా ఉండి పాల దిగుబడి, వెన్న శాతం పెరిగి రైతులకు ఆదాయం పెరుగుతుంది అన్నారు. అల్లచందలు, పిల్లి పెసర, కాకిజొన్న వంటి రకాలు వేయాలని సూచించారు. అడ్డూరు పశువైద్యాధికారి డాక్టర్ టి. ప్రశాంత్ కుమార్, గోవాడ పశు వైద్యాధికారి డాక్టర్ లిఖిత మాట్లాడుతూ కాలానుగుణంగా వివిధ రకాల పశుగ్రాసాలను వేయాలని, పశు గ్రాసం, పశు పోషణ పై అవగాహన పెంచుకోవాలని రైతులకు సూచించారు. అనంతరం నేపియర్ గడ్డి ముచ్చులను, విత్తనాలను రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ పశు వైద్య సిబ్బంది పీలా శ్రీనివాసరావు, గోపాలమిత్ర రమణ, అప్పలనాయుడు, స్థానిక పాడి రైతులు చదరం బాల, కోటి, దాడి ముత్యాల నాయుడు, మహిళా రైతులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల్లో లోపాలు గుర్తించేందుకు సామాజిక తనిఖీలు

-జిల్లా డుమా ప్రాజెక్టు డైరెక్టర్ కె రామ చంద్రరావు వెల్లడి

-పాల్గొన్న ఎంపీపి రామారావు, జడ్పీ వైస్ చైర్మన్ బాపూజీనాయుడులు

గరుగుబిల్లి, జూలై 9, మేజర్‌న్యూస్: ఉపాధిహామీ పథకంపనుల్లో లోపాల ను గుర్తించేందుకు సామాజిక తనిఖీలను నిర్వహించడం జరుగుతో%శీ%దని పార్వతీపురం మన్యంజిల్లా డుమా ప్రాజెక్టు డైరెక్టర్ కె రామచంద్రరావు అన్నారు. మండ ల పరిషత్ అభివృద్ధి కార్యాలయం లో మంగళవారం ఉపాధి హామీ పథకం పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న డుమా పిడి రామచంద్రరావు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులకు సంబంధించి సామాజిక తనిఖీ బృందం సభ్యులు లోపాలను గుర్తిస్తే సంబంధిత అధికారుల నుంచి రికవరీ చేయడం జరుగు తుందన్నారు. పలు గ్రామపంచా యతీల నుండి ఉపాధిహామీ పథకం కార్యాలయంకు వేతనదారుల వేలిముద్రలు లేకుండా మస్తర్లు రావడం గుర్తించారు. దీనిపై పిడి రామచంద్రరావు మాట్లాడుతూ ఇకపై వేతనదారులకు సంబంధిం చిన పూర్తి సంతకాలు లేదా వేలు ముద్రలతో కార్యాలయానికి మస్తర్లు అందజేయాలని క్షేత్రసహాయకులకు ఆదేశించారు. అదేవిధంగా పలు గ్రామ పంచాయతీల్లో జరిగిన ఉపాధి పనుల్లో కొలతలు స్వల్ప తేడాలున్నట్లు సామాజిక తనిఖీ బృందం సభ్యులు గుర్తించి ప్రజా వేదికలో అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. మరికొన్ని పంచా యతీల్లో మస్తర్లలో హాజరు లేకుండా వేతనాలు చెల్లించినట్లు సామాజిక తనిఖీ బృందం సభ్యులు గుర్తించారు. పూర్తి సమాచారంతో మస్తర్లను ఉపాధిహామీ పథకం కార్యాలయంకు అందజేయాల్సి ఉందని లేనియెడల క్షేత్ర సహాయకులపై కఠిన చర్యలు తప్పవని ఈసందర్భంగా పీడి రామచంద్రరావు హెచ్చరించారు. పలుచోట్ల పండ్ల తోట్ల పెంపకం సంబంధించి వేసిన మొక్కలు లేని విషయమును సామాజిక తనిఖీ బృందం సభ్యులు గుర్తించారు. ఆయా గ్రామ పంచాయతీల్లో గతంలో వేసిన మొక్కలు లేని కారణంగా ప్రస్తుతం మొక్కలు వేసేందుకు చర్యలు చేపట్టకపోతే సంబంధిత అధికారుల నుంచి అమౌంట్ ను రికవరీ చేయను న్నామన్నారు. ఈకార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు, ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీనాయుడు, డుమా అద నపు ప్రాజెక్టు డైరెక్టర్ గుంట్రెడ్డి శ్రీహరిరావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి పైల సూర్య నారాయణ, ఉపాధిహామీ పథకం ఏపీవో మండల గౌరీనాథ్, టంకాల రామకృష్ణనాయుడు, సామాజిక తనిఖీ బృందం ఎస్ ఆర్ పి బూక దాసు తదితరులు పాల్గొన్నారు.

లోతట్టు ప్రాంతాలు జలమయం కాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

నగరపాలక సంస్థ కమిషనర్

విజయనగరం టౌన్, జూలై 9, మేజర్‌న్యూస్: లోతట్టు ప్రాంతాలు జలమయం కాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి నగరపాలక సంస్థ కమిషనర్ ఎం ఎం నాయుడు ఆదేశించారు. ఈ మేరకు ఈరోజు 24 వ డివిజన్ ప్రాంతంలో పర్యటించి అక్కడ నెలకొన్న సమస్యలను గుర్తించారు. ముఖ్యంగా అక్కడ ఉన్న ప్రధాన కాలువలో నీరు ప్రవహించ నిలిచిపోవడంతో మురుగనీరు రోడ్లపైకి రావడానికి గమనించారు. తక్షణం సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. అలాగే సమస్య తీవ్రతరం అవుతున్నా నిర్లక్ష్యంగా వ్యవహరించిన శానిటరీ కార్యదర్శి, పారిశుధ్య సిబ్బంది పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటువంటి నిర్లక్ష్య ధోరణి పునరావృతం అయితే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. స్థానిక కార్పొరేటర్ కంటుభుక్త తవిటిరాజు కాలువ తీవ్రతను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. తక్షణమే కాలువలో పేరుకుపోయిన చెత్తాచెదారాలను తొలగించి నీరు ప్రవహించే విధంగా చేస్తామని కమిషనర్ చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోతట్టు ప్రాంతాలు జలమయం కాకుండా ముందస్తుగా గుర్తించి వాటిని సరిచేయాలని అన్నారు. రాబోయే రోజుల్లో కురిసే వర్షాలకు లోతట్టు ప్రాంతాలు, ప్రధాన కాలువలు చెత్తలతో పేరుకుపోవడం వల్ల తీవ్రమైన సమస్యలు ఎదురవుతాయని అన్నారు.వర్షపు నీరు అధికమైన పరిస్థితుల్లో ముంపు ఏర్పడే అవకాశం ఉంటుందన్నారు. కావున వాటిని తక్షణమే గుర్తించి నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా చూడాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించామన్నారు. వీధులలోని కాలువలలో మురుగు నిలిచిపోకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశాలు ఇచ్చామన్నారు.

పాఠశాల వస్తువులను మోసుకెళ్తున్న యుటిఎఫ్

దుంబ్రిగుడ, జూలై 9 మేజర్‌న్యూస్: ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న గిరి విద్యార్థులకు ప్రభుత్వం ప్రతి ఏడాది పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు యూనిఫామ్ బట్టలను, బూట్లును పంపిణీ చేస్తుంది. అయితే వీటిని నేరుగా పాఠశాలల్లో అందించకుండా మండల కేంద్రంలోని విద్యాశాఖ స్కూల్ కాంప్లెక్స్ భవనంలో నిల్వ ఉంచి ఉపాధ్యాయులకు అందజేస్తున్నారు. వాటిని తీసుకొని పాఠశాల విద్యార్థులకు పంపిణీ చేయడానికి మండల కేంద్రంలో వచ్చి తీసుకెళ్తున్నారు. అయితే ఒక పాఠశాలలో 12 నుంచి 30 మంది ఆ తర్వాత కొన్ని యూపీ పాఠశాలల్లో 50 మంది పైగా విద్యార్థులు ఉంటున్నారు. వారికి సరిపడే లగేజీ ఎక్కువగా ఉంటుండడంతో ఉపాధ్యాయులు బస్తాల్లో వాటిని పెట్టి కూలీల అవతారం ఎత్తి మోసుకెళ్తున్నారు. దీనివల్ల ఏకోపాధ్యాయ పాఠశాలలు ఒకరోజు మూతపడడమే కాకుండా ఉపాధ్యాయులు కూడా కూలీలు మాదిరిగా పని చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి ప్రభుత్వం విద్యార్థులకు పంపిణీ చేసే పాఠ్యపుస్తకాలు,నోటు పుస్తకాలు, బూట్లుతో పాటు ఇతర సామాగ్రిలను నేరుగా పాఠశాలలోనే పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు ఉపాధ్యాయులు,ఉపాధ్యాయ సంఘ నాయకులు కోరుతున్నారు.

కోలాహలంగా పద్మనాభం ఎంపీపీ రాంబాబు జన్మదిన వేడుకలు

పద్మనాభం, జూలై 9, మేజర్‌న్యూస్: మండలంలో మద్ది,పద్మనాభం,తునిపాలం గ్రామాలలో పద్మనాభం మండల పరిషత్ అధ్యక్షుడు కె.రాంబాబు జన్మదిన వేడుకలను మంగళవారం వైసీపీ నాయకులు, కార్యకర్తలు,సర్పంచలు, ఎంపీటీసీలు కోలాహాలంగా నిర్వహించారు. ముందుగా ఆయన మద్దిగ్రామంలో ఉన్న శ్రీదర్మశాస్త అయ్యప్ప సేవా పీఠంలో అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం మద్దిగ్రామంలో తన నివాసం, గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మద్దిగ్రామ జంక్షను, పద్మనాభంలో ఉన్న వైసీపీ కార్యాలయం,మండల పరిషత్ కార్యాలయంలలో నాయకులు, కె.ఆర్.బి.యూత్ ఏర్పాటు చేసిన కేక్ లను కట్ చేసారు. అలాగే మండల వైసీపీ అధ్యక్షుడు కె.లక్ష్మణరావు, జిల్లా పరిషత్ వైస్.చైర్మన్ గిరిబాబు, ఎంపీడీఓ శైలజ ,సిబ్బంది,సర్పంచలు, ఎంపీటీసీలు రాంబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అలాగే రాంబాబు తరుపున విజయనగరం జిల్లా కొత్తవలసలో ఉన్న మానసిక వికలాంగుల ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు కె.ఆర్.బి.యూత్ మధ్యాహ్నం భోజనంను ఏర్పాటు చేశారు. ఆ పాఠశాలలో కూడా మానసిక వికలాంగులు మధ్య రాంబాబు జన్మదిన వేడులకును జరుపుకున్నారు. అలాగే మద్ది పాఠశాలలో విద్యార్థులకు పరీక్ష అట్టలు, పుస్తకాలను అందజేశారు.

చిల్లపేట శ్రీ వీరాంజనేయస్వామి ఆలయంలో బైటో భజన

భీమునిపట్నం, జూలై 9, మేజర్‌న్యూస్: శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ స్వామి వారిఆలయంలో చిల్లపేట గ్రామం లో చిల్ల సూరిబాబు దాసుగారి బృందం వారు, సరగడ శివాంజనేయరెడ్డి ఆధ్వర్యంలో, స్వామివారికి వారి ఆర్థిక సాయంతో గొప్ప బైటో భజన కార్యక్రమం జరిపించారు. ఆ బృందం సభ్యులు ఉప్పాడ రమణ, సి. హెచ్. సూరిబాబు, టి.ఆదిరాజు, కె.సూరిబాబు, పి.రామారావు, సి. హెచ్.వెంకట్రావు, రవ్వ ఆనంద్, రవ్వ అప్పల్చి, ఎన్.తిరుపతిరావు, చిరంజీవి, సి. హెచ్.సూర్యం, సి.హెచ్. ఈశ్వరరావు, తదితరు భజన బృందాల కుర్రవాళ్ళు దిగ్విజయంగా భజన కార్యక్రమం స్వామివారికి భజన కార్యక్రమం జరిపించారు.

జిల్లా కలెక్టర్‌కి అభినందనలు తెలిపిన ప్రజా విజయం పార్టీ

విజయనగరం టౌన్, జూలై 9, మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ను ప్రజా విజయం పార్టీ ప్రతినిధులు బుధవా రం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ అంబేద్కర్ ను సత్కరించారు. అనంతరం ప్రజా విజయం పార్టీ పుస్తకాన్ని కలెక్టర్ కు బహుకరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా విజయం పార్టీ జిల్లా అధ్యక్షులు పి. షణ్ముఖరావు, కార్యదర్శి సిహెచ్ బంగారు నాయుడు, ప్రజా విజయం పార్టీ ప్రతినిధులు పప్పు విశ్వనాథం,టీవీ దుర్గారావు,వినయ్,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీఎల్‌ల లీగ్ దశకు రాయలసీమ కింగ్స్

విశాఖపట్నం, జూలై 9 మేజర్‌న్యూస్: ఆంధ్ర ప్రీమియర్ లీగ్(ఏపీఎల్)-2024లో లీగ్ దశను రాయలసీమ కింగ్స్ విజయంతో ఘనంగా ముగించింది. సోమవారం జరిగిన ఆఖరి లీగ్‌లో బెజవాడ టైగర్స్‌పై గెలిచింది. దీంతో లీగ్‌లో తిరిగి పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకుంది. మంగళవారం జరిగే పోరులో ఉత్తరాంధ్ర లయన్స్ ఓటమిపాలైతే.లీగ్ దశలో రాయలసీమ కింగ్స్ టాప్ స్థానంలో నిలుస్తుంది. తొలుత టాస్ గెలిచిన రాయలసీమ కింగ్స్ బ్యాటింగ్ ఎంచుకుంది. హనీశ్‌రెడ్డి, ప్రశాంత్‌కుమార్ కింగ్స్ తరపున ఇన్నింగ్స్ ప్రారంభించారు. అయితే హనీశ్ ఏడు బంతుల్లో 5 పరుగులకే నిష్క్రమించాడు. మరో ఎండ్‌లో ప్రశాంత్ మాత్రం కేవలం 15 బంతుల్లో అర్ధసెంచరీతో కదంతొక్కాడు. మొత్తంగా 20 బంతుల్లో 60 పరుగులు సాధించాడు. రోషన్ కూడా దూకుడు కనబరుస్తూ 20 బంతుల్లో 16 పరుగులతో, తన్నీరు వంశీకృష్ణ 22 బంతుల్లో 18 పరుగులు చేశారు. ఇన్నింగ్స్ ఆఖర్లో వినయ్‌కుమార్ 15 బంతుల్లో 27 పరుగులు చేయగా, గుత్తా రోహిత్ 19 బంతుల్లో 32 పరుగులతో నాటౌట్‌గా నిలువడంతో రాయలసీమ కింగ్స్ 20 ఓవర్లలో 171/8 స్కోరు చేసింది. బెజవాడ టైగర్స్ తరపున సాయి రాహుల్(3/17), లలిత్ మోహన్(2/19), హరీశంకర్‌రెడ్డి(2/46) ఆకట్టుకున్నారు. నిర్దేశిత 172 పరుగుల లక్ష్యఛేదనలో బెజవాడ ఘోరంగా తడబడింది. ధృవ 2 పరుగులకే ఔట్ కాగా, మహీప్ 34 బంతుల్లో 45 పరుగులు, లక్ష్మణ్(15),

తెర్లాంలో డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు

తెర్లాం, జూలై 9, మేజర్‌న్యూస్: స్థానిక పాత బస్టాండ్ దగ్గర ఏర్పాటు చేసిన దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు తెంటు సత్యనారాయణ నర్సు పల్లి బాబ్జి రావు మర్రాపు జగన్నాథం తదితరులు వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని కి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు టి. సత్యం నాయుడు మాట్లాడుతూ డాక్టర్ వైయస్సార్ సేవలను కొనియాడారు అలాగే మండల యువత అధ్యక్షుడు మాదాసు శేష గిరి పలుసేవలు ప్రస్తుతించారు.. కార్య క్రమంలో వారితో పాటు ఇతర ప్రాంతాలనుంచి వచ్చిన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు అండ తెలుగుదేశం జెండా సంక్షేమం, అభివృద్ధే టీడీపీ లక్ష్యం

ఎమ్మెల్యే గొండు శంకర్

శ్రీకాకుళం, జూలై 9, మేజర్‌న్యూస్: టీడీపీ జెండా అంటే ముందుగా గుర్తుకు వచ్చేది ప్రజల సంక్షేమమని ఎమ్మెల్యే గొండు శంకర్ పేర్కొన్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి నేటి వరకు ప్రజలకు అండగా నిలిచింది టీడీపీయేనని స్పష్టం చేసారు. స్థానిక పెద్ద రెల్లివీధిలో డివిజన్ టీడీపీ నేత జలగడుగుల జగన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శంకర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ జెండాను ఎమ్మెల్యే గొండు శంకర్ సోమవారం ఆవిష్కరించారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ. తెలుగుజాతి ఆత్మ గౌరవం కోసం నాడు అన్న నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి సంక్షేమ కార్యక్రమాలకు అధ్యునిగా నిలిచారన్నారు. అయన అడుగుజాడల్లో నడుస్తూ పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నారని చెప్పారు. పార్టీలో కార్యకర్తల స్థాయి నుంచి ప్రతీ ఒక్కరు పార్టీ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయడం జరుగుతుందన్నారు. పార్టీ విజయం కోసం కృషి చేసిన ప్రతీ ఒక్కరికి గుర్తింపు, తగిన గౌరవం ఉంటుందని అన్నారు. ఆపదలో వున్నవారిని ఆదుకునే దిశగా రక్తదానం నిర్వహించిన యువతను అభినందించారు. ఈ కార్యక్రమంలో తడో నాయకులు, వివిధ డివిజన్ల ఇంచార్జిలు పాల్గొన్నారు.

ఇకపైన మండలం లోనే పిర్యాదులు స్వీకరణ

తెర్లాం, జూలై 9, మేజర్‌న్యూస్: ఇకపైన ప్రజా సమస్యలు ఎవరైనా మండల కేంద్రము నకు వచ్చి దరకాస్తులు చేసుకోవచ్చునని తహసిల్దార్ రాజ్యలక్ష్మి తెలిపారు. సోమవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రజల శ్రేయాస్ కోరి జిల్లా కలక్టర్ వారి ఆదే నుసారం ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా కేంద్రానికి వెళ్లకుండా ఇక్కడే తమ సమస్యలు పరిష్కార మార్గం దొరుకుతుందని ఆమె అన్నారు. ఒకవేళ ఇక్కడ మీ సమస్య పరిష్కారం కాకపోతే అప్పుడు బొబ్బిలి రెవెన్యూ డివిజన్ స్థాయిలో పరిష్కారం అవుతుంది అని అన్నారు. అక్కడ కాకపోతే అప్పుడు జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్ కు వెళ్లాలని ఆమె వివరించారు.

మానవ సేవయే మాదవ సేవ

వంగర, జూలై 9, మేజర్‌న్యూస్: మానవ సేవే మాధవ సేవ అని ఆంధ్ర ప్రదేశ్ సాధు పరిషత్ అధ్యక్షులు శ్రీ శ్రీనివాసానంద సరస్వతి స్వామిజీ అన్నారు. వంగర మండలంలోని కొప్పరవలస గ్రామస్థుల ఆధ్వర్యం లో సోమవారం శ్రీరామ మందిరం ఆవరణ లో శ్రీనివాసానంద సరస్వతి స్వామిజీని గ్రామస్తులు భక్తులు ఘనం గా సన్మానించి సత్కరించారు . ఈసందర్భంగా శ్రీనివాసానంద స్వామిజి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ భగవత్ చింతన కలిగి ఉండాలని అన్నారు. శ్రీరాముడు ధర్మ మార్గములో నడిచి పలువురికి ఆదర్శమూర్తిగా నిలిచారని అన్నారు.

శ్రీకాకుళం రైతు బజార్లో కందిపప్పు విక్రయానికి ప్రత్యేక కౌంటర్లు ప్రారంభం

శ్రీకాకుళం, జూలై 9, మేజర్‌న్యూస్: శ్రీకాకుళం వాసులకు అధిక నాణ్యత కలిగిన పప్పును అందించే ప్రయత్నంలో జిల్లా కలెక్టర్, శ్రీకాకుళంలో 08-07-24 రైతు బజార్లో హోల్సేల్ వ్యాపారుల ద్వారా కందిపప్పును విక్రయించడానికి ప్రత్యేక కౌంటర్లను ప్రారంభించారు బహిరంగ మార్కెట్లో 175 నుండి 180 రూపాయల వరకు పెరిగిన స్థానికంగా కందిపప్పు ఉత్పత్తి లేనప్పటికీ తక్కువ ధరలతో వినియోగదారులకు ప్రయోజనం చేకూర్చేందుకు ఈ వెసులుబాటు చేయబడింది కందిపప్పు వినియోదారులకు 160 రూపాయలకు అందుబాటులో ఉండేలా చూడడానికి చొరవ తీసుకోబడింది శ్రీకాకుళంలో స్థానికంగా కందిపప్పు ఉత్పత్తి లేనప్పటికీ జిల్లా వెలుపల నుండి సేకరించబడుతున్నాయి ప్రత్యేక కౌంటర్లు రైతు బజార్లో ఉంచబడ్డాయి దీనివలన సామాన్య ప్రజలు సులభంగా ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చు జిల్లా కలెక్టర్ శ్రీకాకుళం వారు సామాన్య ప్రజలకు ఆహార భద్రత మరియు పౌష్టికాహారం అందుబాటులో ఉండేలా జిల్లా యంత్రాంగం తీసుకుంటుంది.

ఘనంగా 75వ వైయస్సార్ జయంతి

రామభద్రపురం,జూలై 09, మేజర్‌న్యూస్: మండల పరిధిలో ఆరిక తోటమైనురోడ్లో వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అరిపించినట్లుఆరిక తోట సర్పంచ్ ప్రతినిధి మాజీ సర్పంచపెంకీ భీమయ్య మాట్లాడుతూ కీర్తిశేషులు ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేద బలహీన వర్గాలకు పాలిట పెన్నిదని ఆయన అన్నారు ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల గుండెల్లో నిలిచిపోయనే ఆయన అన్నారు దేశంలో ఏ రాష్ట్రం చేయనంత అభివృద్ధి ఆంధ్రప్రదేశ్లో జరిగిందని ఆరోగ్యశ్రీ పేదవాడు ఇల్లు విద్యారంగం వైద్యరంగపై అధిక ప్రాధాన్యత ఇచ్చారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పెంకి శేఖర్ బాబు యువ నాయకుడు కనకల ధర్మ దుప్పలపూడి సర్పంచ్ వైకుంఠ విజయభాస్కరరావు మరపూ శంకరరావు వరి శివుడు వైయస్సార్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించి ,గత హామీలు అమలు చేయాలి

స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వారికి అంగన్వాడీలు వినతి

రామభద్రపురం, జూలై 9, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో అంగన్వాడీలకు గత సమ్మె మరియు ఎన్నికల సందర్భంగా పాలకులు ఇచ్చిన హామీలను అమలు చేసి, మెరుగైన వేతనాలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెంచినవి అమలు జరిపి, జీవోలు విడుదల చేయాలని, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ బాడంగి ప్రాజెక్టు కమిటీ తరఫున రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీ మతి జి సంధ్యారాణి ఆమె నివాసంలో కలిసి కోరడం జరిగింది. బాడంగి ప్రాజెక్టు కమిటీ నాయకులు రమణమ్మ, లక్ష్మి, రాధ, సత్యవతి, ఆధ్వర్యంలో సెక్టార్ నాయకులు మరియు కమిటీ సభ్యులతో కలిసి వినతిపత్రాన్ని ఇవ్వడం జరిగింది. రాష్ట్రంలో అంగన్వాడీల సమస్యల పట్ల సుదీర్ఘకాలం సమ్మె జరిగిందని ,ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం అంగన్వాడీలకు ధైర్యం కల్పించడమే కాకుండా, అధికారంలోకి వస్తే సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చిందని ,రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచడమే కాకుండా మినీలను మెయిన్ గా మారుస్తామని ప్రకటించారని, ప్రభుత్వం తో చర్చించి అంగన్వాడీలకి ఇచ్చిన హామీలు అమలు చేసేందుకు మంత్రి హోదాలో కృషి చేయాలని సంధ్యారాణి గారిని కోరడం జరిగింది. కార్యక్రమంలో బాడంగి , తెర్లాం, రాంబద్రపురం మండలాల నాయకులంతా పాల్గొన్నారు. సిఐటియు నాయకులు సురేష్, శీను పాల్గొన్నారు.

భోగాపురం ఎయిర్ పోర్టును సందర్శించిన కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

పూసపాటిరేగ, జూలై 9, మేజర్‌న్యూస్: భోగాపురం ఎయిర్ పోర్టు పనులను కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు మంగళవారం మధ్యాహ్నం సందర్శించారు. కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు శ్రీకాకుళం నుంచి రావడంతో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు కు ఎమ్మెల్యే లోకం మాధవి ఏ రాయివలస జాతీయ రహదారి వద్ద బొకేలతో స్వాగతం పలికారు. ఎయిర్ పోర్ట్ లో భూములు కోల్పోయిన నిర్వాసితుల సమస్యలను ఎమ్మెల్యే మాధవి కేంద్రమంత్రికి వివరించారు. నిర్వాసితులు కూడా తాము కోల్పోయిన భూములకు నష్టం వాటిల్లిందని తమను ఆదుకోవాలంటూ కేంద్ర మంత్రి వద్ద నిర్వాసితులు మొరపెట్టుకున్నారు. అనంతరం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్పోర్ట్ పనులను ఎమ్మెల్యే లోకం మాధవి, కలెక్టర్ అంబేద్కర్ సమక్షంలో పరిశీలించారు. పనులు ఏ మేరకు జరిగాయి భూ సేకరణ ఏ మేరకు సహకరించారు, ఇంకా భూ సమస్య ఏమైనా ఉందా అన్నదానపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎయిర్పోర్ట్ ప్రాంతంలో గ్రౌండ్ లెవెల్ లో పూర్తిగా అధ్యయనం చేశాక ఎయిర్పోర్ట్ పనులను సకాలంలో చేసే చర్యల్లో భాగంగా అధికారుల నుంచి పూర్తిస్థాయి సమాచారాన్ని తీసుకునే ప్రయత్నాన్ని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కలిసేట్టి అప్పలనాయుడు, తెదేపా నెల్లిమర్ల నియోజకవర్గం ఇంచార్జ్ బంగారు నాయుడు, జనసేన నాయకులు కాకర్లపూడి శ్రీనివాసరాజు, తెదేపా మండల ఇన్చార్జ్, పరోతు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్‌కు దూరంగా లక్ష్యంకు చేరువుగా ఉండాలి

ఆదర్శ పాఠశాల విద్యార్థులకు ఎస్సై రమేష్ పిలుపు

తేర్లం, జూలై 9, మేజర్‌న్యూస్: చదువుకున్న విద్యార్థులు యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని మీ లక్ష్యానికి చేరువుగా ఉండాలని స్థానిక ఎస్సై ఆర్ రమేష్ పిలుపునిచ్చారు. మంగళవారం ఏపీ పెరమాలి ఆదర్శ పాఠశాలలో విద్యార్థులతో మమేకమై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విద్యార్థి దశలో చెడు వ్యసనాలకు బానిస కాకుండా విద్యపైనే దృష్టి సారించాలన్నారు. ప్రస్తుత సమాజంలో యువత అన్నింట రాణించలే తప్ప లేని పోని వ్యసనాలకు బానిసలై తమ జీవితాలను బలి చేసుకోవద్దని హితవు పలికారు. స్వప్రయోజలకల కన్నా ప్రజా శ్రేయసే మిన్నగా భావించి మీ జీవిత లక్ష్యం ఉన్నత విద్య నభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. చదువు పట్ల మమకారం పెంచుకొని తల్లిదండ్రులను పెద్దలను ఉపాధ్యాయులను గౌరవించే దిశగా పయనించాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆయనతోపాటు ప్రిన్సిపాల్ జ్యోతిలక్ష్మి ఆదర్శ్ పాఠశాల అధ్యాపకులు సిబ్బంది స్థానిక నాయకులు సర్పంచ్ సాగిరాజ అప్పల నరసింహం రాజు పెనుమత్స అప్పలరాజు కే జగ్గరాజు పలువురు నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కారానికే అధిక ప్రాధాన్యత

కౌసల్యాపురం సమావేశంలో ఎమ్మెల్యే గోవిందరావు

కొత్తూరు, జులై 9, మేజర్‌న్యూస్: గ్రామాలలో పరిష్కా రానికి నోచుకోని సమస్యలు పరిష్కరించేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తానని పాతపట్నం ఎమ్మెల్యేమామిడి గోవిందరావు అన్నారు. కొత్తూరు మండలంకౌసల్యాపురం గ్రామస్తులు ఏర్పాటు చేసిన విజియోత్సవ సభలో ఆయన ఈ విధంగా అన్నారు.గ్రామంలో మహిళలు ఎమ్మెల్యే కు సాధరంగా ఆహ్వానించారు. పంచాయితీ సర్పంచ్ ఆధ్వర్యంలోఎమ్మెల్యే గోవిందరావుకు సన్మానించారు.గత ప్రభుత్వ హయాం లో దోపిడీ ,అవినీతి తప్ప అభివృద్ధి లేదని తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తర్వాత ప్రజా సమస్యల పరిష్కారంకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఒక్కటిగాఎన్నికలు హామీలు నెరవేర్చేందుకు ముఖ్యమంత్రికృషి చేస్తున్నారని అన్నారు, ఎమ్మెల్యే గోవిందరావు ను గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. దేశంపార్టీ మండల పరిషత్ నేత లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు, ఆగతముడి అరుణ్ కుమార్ , మాతల గాంధీ, కోయిలాపు సంజీవరావు, మాజీ సర్పంచ్ లు లోతుగెడ్డ లక్ష్మీనారాయణ నాయుడు (తాతబాబు), బోడసింగి రమణమూర్తి, పైల లక్ష్మణరావు, టోంపల తిరుపతిరావు, తదితరులుపాల్గొన్నారు.

భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వాడాలి

మెలియాపుట్టి, జూలై 9, మేజర్‌న్యూస్: మెలియాపుట్టి మండలం కేంద్రంలో రైతు సేవ కేంద్రంలో రైతులకు కౌలు రైతుల అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భముగా ఏవో ఎస్. దానకర్ణుడు మాట్లాడుతూ. కవులు దారు కార్డులు తీసుకున్న ప్రతి కౌలుదారుకు ప్రభుత్వం నుంచి అందించే సంక్షేమ పథకాలు అందుతాయని తెలియజేశారు. కౌలు దా రు కార్డు తీసుకున్న రైతులు పంట నమోదు, పంటల బీమా, విత్తనాలు మరియు ఎరువులు తీసుకోవడానికి,ధాన్యము మద్దతు ధరకు విక్రయించుకో వటానికి, ప్రకృతి వైపరీత్యాల వలన కలిగే పంట నష్టపరిహారము, అలాగే రుణ సదుపాయం పొందవచ్చునని తెలియజేశారు .అనంతరం రైతులకి 2023 సంవత్సరంలో తీసిన భూసార పరీక్ష ఫలితాలను అందజేశారు. భూసార పరీక్ష ఆధారంగా పొలాలకు రైతులు ఎరువులు ఉపయోగించాలి అని తెలియజేశారు .అలాగే సేంద్రియ కర్బనం తక్కువగా ఉన్నందువల్ల ప్రతి రైతు విధిగా సేంద్రియ ఎరువులను భూసారము నిమిత్తం వాడుకోవాలని కోరారు. భూసార పరీక్ష ఫలితాల పత్రాలను రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచు ప్రతినిది రేఖాన వాసు, ఉపసర్పంచ్ మాడుగుల భానుజీరావు, ఎంపీటీసీ ప్రతినిధి పోలాకి జయమని రావు, టిడిపి నాయకులు బసవ భాస్కర్ రావు, ఎచ్చిరాజ మోహన్ రావు, గాలి రామారావు వీఆర్వో కోటేశ్వరరావు , త్రివేణి,రైతులు పాల్గొన్నారు.

గ్యాస్టిక్ వ్యాధులపై అవగాహన సదస్సు

నెల్లిమర్ల, జూలై 9, మేజర్‌న్యూస్: స్థానిక బైరెడ్డి కళ్యాణ మండపం నందు ఉత్తరాంధ్ర గ్రామీణ వైద్య సంఘం నెల్లిమర్ల గుర్ల మండల గ్రామీణ వైద్యులకు గ్యాస్టిక్ వ్యాధులకు అవగాహన సదస్సు జరిగింది ముఖ్య అతిథులుగా మహేంద్ర హాస్పిటల్ డాక్టర్ బి మహేంద్రగిరి మాట్లాడుతూ ప్రస్తుతం క్లోమ గ్రంధి కేసులు ఎక్కువగా పెరుగుతున్నాయని మద్యం మసాలా ఆహారం ఎక్కువ తినడం వల్ల గ్యాస్టిక్ వ్యాధులు ప్రబలుతున్నాయని అరుగుదల , ఆకలి తగ్గడం వంటి లక్షణాలు ఉన్నవారు ప్రతి ఒక్కరూ ప్రాథమిక పరిక్ష ఎండోస్కోపీ అవసరం పడుతుందని అన్నారు ఈ సదస్సులో ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు గెద్ద చిరంజీవి మాట్లడుతూ కూటమి ప్రభుత్వం ద్వారా ఆగిన కమ్యూనిటీ పారామెడికల్ శిక్షణ తరగతులు కొనసాగించేందుకు ప్రయత్నం చేస్తామని తెలిపారు కార్యక్రమంలో జోనల్ గౌరవ సలహాదారులు మమ్ముల తిరుపతిరావు జిల్లా సహాయ కార్యదర్శి మక్కువ రమణ ఇంచార్జ్ గురాన అప్పారావు భవాని దివాకర్ హాస్పిటల్ ,ఏ ఓ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతులు గుర్తింపు సభలు

బాడంగి, జూలై 9, మేజర్‌న్యూస్: మండలంలోని ఆకులకట్ట గ్రామ పంచాయితీ కార్యాలయం లో మంగళవారం కౌలు రైతులు గుర్తింపు సభలు మండల వ్యవసాయ అధికారి కే శిరీష ఆదేశాలు మేరకు వ్యవసాయ సహాయకులు వి ఏ ఏ వై అనూష వీఆర్వో రమేష్ ఆధ్వర్యంలోనిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 11నెలలు కాలానికి కేవలం పంట హక్కు కలిగి ఉండేలా భూ హక్కు లేకుండా ఉంటుంది కావున భూ యాజమానులు భయపడాల్సిన పని ఉండదు అని తెలిపారుఈ సి సి ఆర్ సి వల్ల కౌలు రైతుకి పంట అమ్మకానికి, పంట నష్ట భీమా పొందటానికి, విత్తనాలు ఎరువులుపొందటానికి, ధాన్యం అమ్ముకోవడంలో మరియు అన్ని వ్యవసాయ శాఖ పథకాలు పొందటానికి ఉపయోగకరంగా ఉంటాయని ఆమె తెలిపారు.వరి ఎదలు, నారు మడి లు నీటి ఎద్దడి గురైన చోట 19-19-19 లీటర్ నీటికి 5గ్రాములు చొప్పున కలిపి పిచికారీ చేయాలనీ వి ఏ ఏ సూచించారు ఈకార్యక్రమం లో వారితో పాటు గ్రామ సర్పంచ్ యు సత్యనారాయణ మాజీ సర్పంచ్ ఆర్ సింహాచలం ఆగ్రామ పెద్దలు, రైతులు , మరియు ఆర్ఎస్కే సిబ్బంది పాల్గొన్నారు.

విఆర్ఓ పాపారావు మృతికి సంతాపం

తేర్లం, జూలై 9, మేజర్‌న్యూస్: మెరకముడిదాం మండలం గొల్లలవలస విఆర్ఓ గా విధుల నిర్వహిస్తున్న పాపారావు మృతి పట్ల తెర్లాం రెవెన్యూ ఉద్యోగులు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ సానుభూతిని వ్యక్తం చేశారు. పాపారావు గత కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధిని బారీనపడి చికిత్స పొందుతూ మరణించినట్లు కుటుంబీకులు ఓ ప్రకటనలో తెలిపారు. మండలం లోని పెరుమాలి వీఆర్వో గా 8 సంవత్సరాలు పనిచేసి బదిలీపై వెళ్లారు .ఈయన స్వగ్రామం నెల్లిమర్ల మండలం తమ్మాపురం గ్రామం ఇతనికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు .ఇతను మృతి పట్ల తెర్లాం మండల రెవెన్యూ తాసిల్దార్ జి రాజ్యలక్ష్మి రెవెన్యూ సిబ్బంది విఆర్ఓల సంఘ అధ్యక్షుడు సువ్వాడ నరసింహా నాయుడు వీఆర్వోలు వీఆర్ఏలు సంతాపాన్ని తెలియజేశారు . క్యాన్సర్ బాధతో చికిత్స పొందుతున్న పాపారావు కుటుంబానికి గతంలో వీఆర్వోల సంఘ అధ్యక్షుడు సువ్వాడ నరసింహుడు ఆధ్వర్యంలో విరాళాలు సేకరించి అతని కుటుంబానికి ఆ ర్థిక సాయాన్ని అందించిన విషయం విధితమే.

సినిమా థియేటర్లను తనిఖీ చేసిన ఆర్డీవో సాయిశ్రీ

బొబ్బిలి, జూలై 09, మేజర్‌న్యూస్: బొబ్బిలి పట్టణంలో గల టిబిఆర్ మరియు సాయిగణపతి థియేటర్ లను గౌరవ ఆర్డీవో సాయిశ్రీ మంగళవారం తనిఖీ చేయడమైనది. అనంతరం థియేటర్ లోపల స్క్రీన్ మరియు సౌండ్ సిస్టంలను థియేటర్ వెలుపల విక్రయించు తినుబండారములను వాటి రేట్ల వివరములు అడిగి తెలుసుకోవడమైంది. అధిక రేట్లకు టికెట్లు గాని తినుబండారములను గాని విక్రయించిన తగు చర్యలు తీసుకొనబడునని హెచ్చరించడమైనది. అలాగే తాగునీటి సదుపాయం కల్పించమని సూచిచడమైనది. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ త్రినాధరావు నాయుడు, ఉప తహసీల్దార్ చిన్నారావు మరియు మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ కల్యాణ చక్రవర్తి పాల్గొన్నారు.

445రోజులకు చేరుకున్న అన్న క్యాంటీన్

శ్రీకాకుళం, జూలై 09, మేజర్‌న్యూస్: నగరంలో గొండు శంకర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ నిత్య నారాయణ సేవ నేటికి 445వ రోజుకు చేరుకుంది. గత 444రోజులుగా విరామం లేకుండా మండు టెండలోనూ, భారీ వర్షాల నడుమ నిరాటంకంగా అన్నా క్యాంటీన్ పేదల ఆకలి తీరుస్తూ వస్తోంది. నగరంలోని ఏడురోడ్ల కూడలి, పాత బస్టాండ్ ప్రాంతాల్లో పేదలు, అనాధలు, అన్నార్తులకు అండగా నిలుస్తూ రుచికరమైన నాణ్యతతో కూడిన ఆహారం అందజేస్తూ అందరి మన్ననలు పొందుతోంది. వైకాపా ప్రభుత్వం అన్యాయంగా రద్దు చేసిన ప్రభుత్వ అన్నా కాంటీన్లు పునఃప్రారంభమయ్యేంత వరకు తన అన్నా క్యాంటీన్ కొనసాగుతుందని ఇచ్చిన మాట మేరకు 445రోజులుగా గొండు శంకర్ ఖర్చుకు వెనుకాడకుండా నిత్య నారాయణ సేవను కొనసాగిస్తున్నారు.

జగన్నాధుడి కే శఠ గోపం

-భూ రికార్డులు మాయం..!
-శిస్తులు వసూళ్లు చెయ్యట్లేదు రైతులు
-రియల్ దందాలో మహంతి వాటా..ఎంత?

కంచిలి, జూలై 09, మేజర్‌న్యూస్: కంచిలి మండల క్షేత్రంలో గల శ్రీ జగన్నాధ స్వామి వారి భూములు రియల్ దందా లో చిక్కుకుని ఇప్పటికే చాలా వరకు అన్యాక్రాంతమైనవి. అయితే దీనికి ప్రస్తుతం ఆలయ మహంతి గా వున్న వ్యక్తి తన వాటా తీసుకొని ఆలయ భూములు వివరాలు గోప్యం చేస్తున్నారని ఈయన స్వంత ఆధాయ వనరులు పెంచుకుని స్వస్థలం ఒరిస్సాలో బంధువులు పేరు తో ఆస్తులు పెంచుకున్నట్లు పలువురు చెబుతున్నారు.ముఖ్యంగా కౌలు రైతుల నుండి శిస్తు డబ్బులు తీసుకొని రసీదులు ఇవ్వట్లేదని, విలువైన భూములు ఒకరిద్దరు రాజకీయ పెద్ద మనుషులు గా చెలామని అయ్యే వ్యక్తులు చేతిలో పెట్టి పూర్తిగా ఆలయాన్ని దాని ఆదాయ వనరులు బ్రష్టు పట్టించారు అని తెలుస్తుంది. అయితే ప్రాంతీయ స్వచంద సంస్థలు, రైతులు పిర్యాదు మేరకు జిల్లా కలెక్టర్ దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శ్రీకాకుళం వారికి దర్యాప్తు చేయమని ఆదేశించారు. అయితే దేవాలయములో అనేక అసాంఘిక చర్యలు జరిగిన విషయం ప్రజలకు తెలుసు ఇలాంటి మహంతి స్థానంలో కొత్త వారి ని తీసుకొని ఆలయ ఆస్తులకు, కౌలు రైతులకు న్యాయం చేయవలసినదిగా పలువురు కోరుతున్నారు.

ఘనంగా 75వ వైయస్సార్ జయంతి

రామభద్రపురం, జూలై 9, మేజర్‌న్యూస్: మండల పరిధిలో ఆరిక తోటమైనురోడ్లో వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అరిపించినట్లుఆరిక తోట సర్పంచ్ ప్రతినిధి మాజీ సర్పంచపెంకీ భీమయ్య మాట్లాడుతూ కీర్తిశేషులు ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేద బలహీన వర్గాలకు పాలిట పెన్నిదని ఆయన అన్నారు ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల గుండెల్లో నిలిచిపోయనే ఆయన అన్నారు దేశంలో ఏ రాష్ట్రం చేయనంత అభివృద్ధి ఆంధ్రప్రదేశ్లో జరిగిందని ఆరోగ్యశ్రీ పేదవాడు ఇల్లు విద్యారంగం వైద్యరంగపై అధిక ప్రాధాన్యత ఇచ్చారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పెంకి శేఖర్ బాబు యువ నాయకుడు కనకల ధర్మ దుప్పలపూడి సర్పంచ్ వైకుంఠ విజయభాస్కరరావు మరపూ శంకరరావు వరి శివుడు వైయస్సార్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రాజధాని అమరావతి నిర్మాణానికి 21 వేలు విరాళం

మెలియాపుట్టి, జులై 9, మేజర్‌న్యూస్: రాష్ట్ర రాజధాని అమరావతి అభివృద్ధిలో భాగంగా పాత పట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పిలుపు మేరకు నా ఇటుక-నా అమరావతి కొరకు తన వంతు సహాయముగా మెలియాపుట్టి మాజీ మండల టిడిపి అధ్యక్షులు అనపాన.రాజశేఖర్ రెడ్డి 21,000 రూపాయలు ఎమ్మెల్యే మామిడి గోవిందరావు కు మంగళవారం విరాళం అందజేశారు. ఆంధ్రుల కల అమరావతి నిర్మాణానికి భాగస్వామ్యం అయినందుకు ఆనందంగా ఉందని అనపాన రాజశేఖర్ రెడ్డి అన్నారు.ఆయనతోపాటు హనుమంతు చంద్రశేఖర్, బమ్మిడి భాస్కర రావు, తారక, సనపల. తిరుపతి రావు తదితరులు ఉన్నారు.

ముమ్మరంగా వాహన తనిఖీలు

కురుపాం, జూలై 9, మేజర్‌న్యూస్: కురుపాం పెట్రోల్ బంక్ సమీపంలో ఎస్ ఐ షణ్ముఖ రావు ఆధ్వర్యంలో ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టిన పోలీసులు. ఈ తనిఖీల్లో లైసెన్స్, సి బుక్, హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఎస్ ఐ. షణ్ముఖ రావు తెలిపారు. వాహనదారులు తప్పనిసరిగా వాహనానికి సంబంధించిన ధ్రువపత్రాలు భద్రంగా ఉంచుకోవాలన్నారు. త్రిబుల్ రైడ్, హెల్మెట్,

కౌలు రైతులు గుర్తింపు సభలు

బాడంగి, జూలై 9, మేజర్‌న్యూస్: మండలంలోనివాడాడ మరియు కోటిపల్లి గ్రామాలరైతు సేవా కేంద్రాల్లో సోమవారం కౌలు రైతులు గుర్తింపు సభలు మండల వ్యవసాయ అధికారి కే శిరీష ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 11నెలలు కాలానికి కేవలం పంట హక్కు కలిగి ఉండేలా భూ హక్కు లేకుండా ఉంటుంది కావున భూ యాజమానులు భయపడాల్సిన పని ఉండదు అని తెలిపారుఈ సి సి ఆర్ సి వల్ల కౌలు రైతుకి పంట అమ్మకానికి, పంట నష్ట భీమా పొందటానికి, విత్తనాలు ఎరువులుపొందటానికి, ధాన్యం అమ్ముకోవడంలో మరియు అన్ని వ్యవసాయ శాఖ పథకాలు పొందటానికి ఉపయోగకరంగా ఉంటాయని ఆమె తెలిపారు.వరి ఎదలు, నారు మడి లు నీటి ఎద్దడి గురైన చోట 19-19-19 లీటర్ నీటికి 5గ్రాములు చొప్పున కలిపి పిచికారీ చేయాలనీ సూచించారు రైతులకు అవగాహన కల్పించారుఈకార్యక్రమం లో జడ్పిటిసి పి. రామారావు , వాడాడ కోటిపల్లి గ్రామ ప్రజా ప్రతినిధులుగ్రామ పెద్దలు, రైతులు , వీఆర్వోలు మరియు ఆర్ఎస్కే సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ శైలం బయలు దేరిన అనాధలు

రేగిడి, జూలై 9, మేజర్‌న్యూస్: మండలం వావిలవలస గ్రామానికి చెందిన రాహుల్ సౌరభ్ నిత్య అన్నదాన సత్రం నుండి సోమవారం అనాధలు శ్రీశైలం బయలు దేరారు.అన్నదాన సత్రం సభ్యులు, సామాజిక కార్యకర్త అయిన పాలూరి సిద్ధార్థ గత కొన్ని సంవత్సరాలుగా అన్నదాన సత్రం నడుపుతూ సత్రంలో ఉన్న అనాధలకు ఆంధ్ర, తెలంగాణ లో ఎన్నో పుణ్య క్షేత్రాలు చూపించారు.సోమవారం శ్రీశైలం చూపించేందుకు బస్సులో తీసుకెళ్తున్నట్లు సిద్ధార్థ తెలిపారు.విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఈ యాత్రకు సంబంధించి అనాధలకు బస్ టికెట్లకు సహాయం అందించారని తెలిపారు.ఈ సందర్భంగా ఈ యాత్రకు సహకరించిన ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు,సిటిఎం బషీర్ కు,డిఎం కు ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు.

రావికమతం మండలంలో ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

రావికమతం, జూలై 8, మేజర్‌న్యూస్: మండలంలో స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు సోమవారం వైసిపి అభిమానులు ఘనంగా నిర్వహించారు. మండలంలో 28 పంచాయతీలలో ఉన్న రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాలలు అలంకరించి ఘనంగా నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి జయంతి వేడుకలు ప్రారంభించారు దీనిలో భాగంగా నిరుపేదలకు వస్త్రాలు, రోగులకు పళ్ళు పాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో అమలు చేసిన జలయజ్ఞం, ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్మెంట్, అందరికీ పక్క గృహాలు తదితర పథకాలు ను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పైలరాజు , మండల పార్టీ అధ్యక్షుడు ముక్కా మహాలక్ష్మి నాయుడు, కంచిపాటి జగన్నాథరావు, గుమ్మాల శంకర్, సర్పంచ్ గుమ్మాల గణేష్, తదితరులు పాల్గొన్నారు.

చరిత్రలో నిలిచిన మహా నేత వైయస్సార్

మెలియాపుట్టి, జూలై 9, మేజర్‌న్యూస్: చరిత్రలో నిలిచిపోయే మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 75వ జయంతి సందర్భంగా మెలియాపుట్లో వైఎస్ ఆర్ విగ్రహానికి సోమవారం ఆమె పూల మాలలు వేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రం కు వైయస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలను కొని యాడారు .బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. నిరుపేదలకు లక్షలాది ఎకరాల భూముల పంపిణీ, డ్వాక్రా సంఘాలకు పెద్ద ఎత్తున రుణాలు, వృద్ధులు, వితంతువులకు పేదరికమే ప్రాతిపదికగా పింఛన్లు అందించిన ఘనత వైయస్సార్ దే అన్నారు. నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించే ఆరోగ్యశ్రీ పథకం, పేద ప్రజలకు అపార్ట్మెంట్ తరహాలో ఇళ్లు నిర్మించిన ఘనత కూడా రాజశేఖరరెడ్డికే దక్కుతుందన్నారు. అనంతరం పిహెచ్చిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి బైపోతు ఉదయ్ కుమార్, యు .బాలరాజు, వైస్ ఎంపీపీ ఆది నాయుడు, అలికాన మాధవరావు, జె.కన్నబాబు, నక్క బాబురావు, బి చక్రపాణి, పి .జయముని రావు, పరపటి యోగేశ్వర రావు .రవికుమార్, దుర్యోధన, వై ఈశ్వరరావు,ఋషి, తేజ రావు పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ అంబేద్కర్ పాల్గొన్న వీడియో కాన్ఫరెన్స్‌ను తిలకిస్తున్న అధికారులు

బొబ్బిలి, జూలై 9, మేజర్‌న్యూస్: బొబ్బిలి మండల పరిషత్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా,జిల్లా కలెక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అధికారులతో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంపై సోమవారం రివ్యూ నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో బొబ్బిలి ఎంపీడీవో పి.రవికుమార్, తహసీల్దార్ త్రినాథ నాయుడు, రామభద్రపురం తహసీల్దార్ ఎం. సులోచన రాణి, ఇన్చార్జి ఈఓపిఆర్డీ వెంకట రమణ, బొబ్బిలి ఈఓపిఆర్డీ అల్లు భాస్కరరావు,ఎంఇఓ లక్ష్మణరావు, బొబ్బిలి మున్సిపల్ మేనేజర్, వివిధ మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. రామభద్రపురం ఎంపీడీవో (ఇంచార్జ్),బొబ్బిలి తాసిల్దార్,రామభద్రపురం తాసిల్దార్,బొబ్బిలి మున్సిపల్ మేనేజర్,బొబ్బిలి మరియు రామభద్రపురం మండలాలకు చెందిన వివిధ శాఖల అధికారులు,ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు.ప్రస్తుతం ఈ కార్యక్రమం కొనసాగుతోంది.

ప్రోటోకాల్ విస్మరించి ప్రభుత్వ కార్యకలాపాలు చేపడితే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు

అధికారులు ఈ విషయంలో ఆలోచించుకోవాలంటూ మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ హెచ్చరిక

పూసపాటిరేగ, జూలై 9, మేజర్‌న్యూస్: కొత్తగా వచ్చిన నూతన ప్రభుత్వంలో ప్రోటోకాల్ విషయంలో తప్పిదాలు జరుగుతున్నాయని ఈ విషయంలో అధికారులు సరి చేసుకోకుంటే బాధ్యులవుతారు అంటూ మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నాయకుడు బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. దివంగత వైసీపీ నేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన సందర్భంగా కోనాడలో ప్రత్యేక కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా బడ్డుకొండ మాట్లాడుతూ ఎమ్మెల్యే విత్తనాల సరఫరా చేసే కార్యక్రమంలో ప్రోటోకాల్ ను విస్మరించి రాజ్యాంగపరంగా పదవులు లేని వారిని వేదికలపై కూర్చోబెట్టి, పదవులు ఉన్న ప్రజాప్రతినిధులను పక్కన పెట్టడం సమంజసం కాదన్నారు. ఇదే విధానాన్ని అనుసరిస్తే అధికారులు బాధ్యులవుతారు అంటూ మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు హెచ్చరించారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలకు విద్యా కిట్ల విషయంలో కూడా గ్రామాల్లో ఉన్న ప్రజాప్రతినిధులను కాదని ఎటువంటి పదవులు లేని అన్వర్హులైన వారి చేతుల మీదగా పాఠ్యపుస్తకాలు, స్కూల్ బ్యాగులను పంపిణీ చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. ఈ సంస్కృతి, విధానాలను పక్కన పెట్టకపోతే మండల స్థాయి అధికారులైన తాసిల్దార్, ఎంపీడీవో, విద్య, వ్యవసాయ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసేందుకు సిద్ధంగా ఉన్నామంటూ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల అధ్యక్షులు పతివాడ అప్పలనాయుడు, మండల యువజన అధ్యక్షులు నాయకుడు. మహంతి శ్రీనివాసరావు, దాడిశెట్టి త్రినాధరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలి

- తాగునీటిని వేడి చేసి తాగాలి- కాలం రాజుపేట గ్రామస్థులకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సూచన - సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

తెర్లాం, జూలై 9, మేజర్‌న్యూస్: మండలంలోని కాలం రాజుపేట గ్రామములో జ్వరాల తాకిడిపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి భాస్కర్ రావు సోమవారం ఆ గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలో ఇటీవల వైరల్ జ్వరాలు తాకిడిపై వచ్చిన వార్త కథనాలకు స్పందించి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి స్పందించి విచ్చేశారు. గడపగడపకు వెళ్లి జ్వర పీడితులను సందర్శించి వారి ఆరోగ్య జాగ్రత్తల పైన పలు సూచనలు అందించారు .ఈ సందర్భంగా ప్రజలతో ఆయన మాట్లాడుతూ సీజన్లో వైరల్ జ్వరాలు తీవ్రతరంగా ఉంటాయని వాటిని డెంగ్యూ జ్వరాలుగా పరిగణలోకి తీసుకోవడం మంచిది కాదని సూచించారు .ప్లేట్లెట్స్ డవును అయినంత మాత్రాన డెంగ్యూ జ్వరాలని ఎలా నిర్ధారణ చేయగలరు ఇది తప్పుడు సమాచారం అని ఆయన ప్రజలకు వివరించారు.. డెంగ్యూ లక్షణాలు కలిగి ఉన్న ఉన్న వారికి రాజా%శీ% సామాజిక ఆసుపత్రులను విజయనగరం మహారాజా ఆసుపత్రులను తనిఖీలు మాత్రమే చేసి నిర్ధారించగలరని ఆయన సూచించారు. అందుకు ప్రజలు ఏమాత్రం భయాందోళన పడవద్దని వైరల్ జ్వరాలు పట్ల వైద్య సిబ్బంది ఎనిమిది రోజులపాటు గ్రామంలో ఉంటూ మీకు సేవలు అందిస్తారని ప్రజలకు తెలియజేశారు. అలాగే సర్పంచ్ తో మాట్లాడుతూ గ్రామంలో పారిశుద్ధ నివారణకు చర్యలు తీసుకోవాలని ముఖ్యంగా తాగునీరు శుద్ధి చేసుకుని వాడాలని పలు రకాల ఆరోగ్య జాగ్రత్తలపై ఆయన సూచించారు .అదేవిధంగా పంచాయతీ విస్తరణ అధికారిని శానిటేషన్ పైన పలు రకాల సూచనలు అందించారు ఈ సందర్భంగా ఆయనతోపాటు జిల్లా ఆరోగ్య ఉప వైద్యాధికారి సూర్యనారాయణ జిల్లా మలేరియా నివారణ అధికారిని వై. మణి పెరుమాలి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు డాక్టర్ బి వెంకటేష్ డాక్టర్ శెట్టి శ్రీనివాసరావు డాక్టర్ మనోజ్ఞ. సర్పంచ్ రావిపల్లి రమణమూర్తి పంచాయతీ కార్యదర్శి పి మధు పలువురు అధికారులు అనధికారులు వైద్య సిబ్బంది ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వై.యస్.ఆర్ జయంతి

వై.యస్.రాజశేఖరరెడ్డి విగ్రహానికి ఘనంగా నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే శంబంగి

బొబ్బిలి, జూలై 9 , మేజర్‌న్యూస్: దివంగత మహానేత మాజీ ముఖ్యమంత్రి కీర్తిశేషులు స్వర్గీయ డాక్టర్ వై.యస్.రాజశేఖర్ రెడ్డి గారి 75వ జయంతి ని పురస్కరించుకుని బొబ్బిలి పట్టణంలో గల అమ్మిగారి కోనేరు వద్ద ఉన్న వై.యస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి బొబ్బిలి మాజీ శాసన సభ్యులు శ్రీ శంబంగి వెంకట చిన అప్పలనాయుడు వైసీపీ నాయకులు,కార్యకర్తలుతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం పేద మహిళలకు ఆయన చేతుల మీదుగా చీరలు పంపిణీ చేశారు. అదేవిధంగా పట్టణంలో గల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి ఘన నివాళులర్పించి జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కేకును కటింగ్ చేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శంబంగి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా వై.యస్. రాజశేఖర్ రెడ్డి సేవలు మరువలేనివి అన్నారు.అనేకమైన సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి ప్రతీ పేదవాళ్ల హృదయాల్లో చిరస్మరణీయంగా నిలిచిపోయారని ఆయన ఖ్యాతిని కొనియాడారు. ఆయన చేపట్టిన సంక్షేమ పథకాలను తనయుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కొనసాగించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరులు శంబంగి వేణుగోపాలనాయుడు,మున్సిపల్ చైర్మన్ సాపు వెంకట మురళీ కృష్ణరావు,వైస్ చైర్మన్ చెలికాని మురళీకృష్ణ,గోళగాన రమాదేవి,వైసీపీ సీనియర్ నాయకులు తూముల భాస్కరరావు,ఇంటి గోపాలరావు,పట్టణ పార్టీ అధ్యక్షుడు చోడగంజి రమేష్ నాయుడు వివిధ గ్రామ స్థాయి నాయకులు,మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు,కో-ఆప్షన్ సభ్యులు,పట్టణంలో గల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ఘనంగావైయస్ రాజశేఖర రెడ్డి జయంతి వేడుకలు

వంగర, జూలై 9, మేజర్‌న్యూస్: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి నిఘనంగా నిర్వహించారు. సోమవారం నాడు వారువంగర లోని వైయస్ఆర్ విగ్రహం వద్ద ఎంపీపీ ఉత్తరావెల్లి సురేష్ ముఖర్జి, జెడ్పీటీసీ కరణం సుదర్శనరావు, మండల మహిళా సమైఖ్య అధ్యక్షురాలు కె.భగవతి, వంగర సర్పంచ్ కనగల భారతమ్మ, ఎంపీటీసీ కనగల పద్మ, సర్పంచ్ ఎంపీటీసీ ప్రతినిధి కనగల పారినాయుడు, శివ్వాం సర్పంచ్ బొక్కేల వెంకటప్పలనాయుడు కాంగ్రెస్ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ,జెడ్పీటీసీ ప్రతినిధి సురేష్ ముఖర్జీ,కరణం సుదర్శన రావులు దివంగత మాజీముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 75వ జయంతిని పురస్కరించుకొనిప్రసంగిస్తూ వైయస్సార్ ఒక డైనమిక్ లీడర్. ప్రజా లీడర్ అంటే ఎలా ఉండాలో నిరూపించి అందరికీ ఆదర్శంగా నిలిచిన నాయకుడు వైయస్సార్ అభివర్ణించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రిగా గొప్ప పరిపాలన అందించార న్నారని.వైఎస్ఆర్ మృతిని జీర్ణించుకోలేక 700 మంది చనిపోయారంటే ఆయన ఎంత గొప్ప ప్రజానాయకుడో వేరేగా చెప్పాల్సిన అవసరం లేదని వార న్నారు. ఆయన పేద ప్రజలకు అందించిన సేవలపట్ల కొనియాడారు. ఈ సందర్భంగా తెలుగు రాష్ట్ర ప్రజలందరికీ వైయస్సార్ 75వ జయంతి శుభాకాంక్షలను వారు తెలిపారు. అదేవిధంగా మండలంలో ఋషింగి గ్రామంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి గారి 75వ జయంతి సందర్భంగా వంగర మండలంలో రుషింగి గ్రామ పంచాయితీ పరిదిలో విజయనగరం జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఇంటి వద్ద వైయస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, స్కూల్ పిల్లలకు స్వీట్స్, బిస్కట్లు పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యలకల భాగ్యలక్ష్మి శ్రీనివాసరావు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ వై.వాసు నాయుడు, యలకల తిరుపతిరావు, శివ్వాల మోహన్ రావు, ఆర్.ఎం.పి రాము, బొత్స అప్పల నాయుడు పలువురు గ్రామ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గొండేల సత్యం (రిటైర్డ్ టీచర్) స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొని దివంగత వైయస్ రాజశేఖర్‌రెడ్డి గారికి ఘనంగా నివాళులర్పించారు.

ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు

అరకులోయ, జూలై 9, మేజర్‌న్యూస్: అరకులోయ నియోజకవర్గ కేంద్రంలో జనహృదయనేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అపర భగీరధుడు, 108 ఆరోగ్యశ్రీ సృష్టికర్త, అన్నదాతల ఆపద్బాంధవుడు, గిరిజనుల ఆరాధ్య దైవం వైయస్ రాజశేఖర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు విడివిడిగా జరిగాయి. స్థానిక నాలుగు రోడ్ల కూడలి వద్ద ఉన్న వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి అరకులోయ నియోజకవర్గ శాసనసభ్యుడు రేగం.మత్స్యలింగం వైసిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించగా, స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైయస్సార్ చిత్రపటానికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆదివాసి విభాగం చైర్పర్సన్ పాచిపెంట. శాంతకుమారి పూలమలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. జోహార్ వైయస్సార్ జోహార్, అమర్ రహే వైయస్సార్ అమర్ రహే అంటూ భారీ నినాదాలతో పార్టీ శ్రేణులంతా ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు జరుపుకున్నారు. రాజశేఖరుని జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఎమ్మెల్యే రేగం.మత్స్యలింగం, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ గిరిజన మహిళ నాయకురాలు పాచిపెంట.శాంత కుమారి వేర్వేరుగా కేక్ కట్ చేసి, పేదలకు వస్త్రాలు, రోగులకు పాలు, పండ్లు, రొట్టెలు వంటివి పంపిణీ చేశారు. అదేవిధంగా పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలను సైతం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేగం.మత్స్యలింగం మాట్లాడుతూ మీరు మాకు భౌతికంగా దూరమైన మీరు చేసిన మంచి ప్రతి ఇంట్లో సజీవంగా ఉందని, మీ జీవితం ఆచరణీయమని, మీ ఆశయాల కోసం నిరంతరం కృషి చేస్తామన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆదివాసి విభాగం చైర్పర్సన్ పాచిపెంట.శాంతకుమారి మాట్లాడుతూ మహానేత వైయస్సార్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ నడుం బిగించి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అరకులోయ, డుంబ్రిగుడ ఎంపీపీలు రంజపల్లి.ఉషారాణి,బాక.ఈశ్వరి, డుంబ్రిగుడ జడ్పిటిసి సిహెచ్.జానకమ్మ, స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర డైరెక్టర్ శోభా.సోమేశ్వరి, పద్మాపురం మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి. సుస్మిత,వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శెట్టి. అప్పాలు,పల్టసింగ్.విజయ్ కుమార్, పట్టాసి. కొండలరావు, పాంగి.చిన్నారావు, గుడివాడ. ప్రకాశరావు, పెట్టెలి.శుక్ర,కె. గాసి, బాలరాజు, ఎల్. బి.కిరణ్ కుమార్, కిల్లో. రాజా రమేష్ బోస్, దురియా. ఆనంద్, తిరుపతిరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు శెట్టి.భగత్ రాం, కిల్లో.జగన్నాథం, గొల్లోరి.పద్మ, తెలగంజి.సోమేశ్వరరావు, కె. సుశీల,పి. మాలతి,ఎం. ప్రేమ్ కుమార్, జంపరంగి.వెంకట్, ఎం.అద్దు, కె. రఘురాం కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

పాఠ్యపుస్తాల పంపిణీ కార్యక్రమంలో శ్రీనివాసరావు వెల్లడి

పూసపాటిరేగ, జూలై 9, మేజర్‌న్యూస్: ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను తీర్చిదిద్దడమే తెదేపా, జనసేన, భాజాపా కూటమి లక్ష్యమని మాజీ సర్పంచ్ పిన్నింటి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని వెంపడం ప్రభుత్వ పాఠశాలలో విద్యా కిట్ల పంపిణీ కార్యక్రమం సోమవారం జరిగింది. తెదేపా వెంపడం క్లస్టర్ ఇంచార్జ్, మాజీ సర్పంచ్ పిన్నింటి శ్రీనివాసరావు చేతుల మీదగా విద్యా కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలో కంటే ప్రభుత్వ పాఠశాలలోనే మౌనిక సదుపాయాలతో పాటు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యతో పాటు క్రీడలు కూడా ప్రాధాన్యం ఇస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం కూడా పాల్గొన్నారు.

లక్ష్మణరావు కుటుంబాన్ని పరామర్శించిన కూన

ఆమదాలవలస,జూలై 9, మేజర్‌న్యూస్: వెదుళ్ళ వలస గ్రామానికి చెందిన టిడిపి నాయకులు బత్తుల లక్ష్మణరావు ఆకస్మిక మరణ వార్త విని సోమవారం శాసనసభ్యులు కూన రవికుమార్ కుటుంబ సభ్యులు పరామర్శించారు. సందర్భంగా మాట్లాడుతూ లక్ష్మణరావు మృతి టిడిపి పార్టీకి తీరని లోటు అన్నారు. ఆయనతోపాటు గోండు రమణ మూర్తి, సనపల చెల్లమనాయుడు, గురుగుబెల్లి మోహనరావు తదితరులు. పాల్గొన్నారు.

పెరుమాలి పీహెచ్ సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన డి.ఎం. అండ్ హెచ్. ఓ

తెర్లాం, జూలై 9, మేజర్‌న్యూస్: పెరుమాలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్నీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బి. భాస్కరరావు సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు . ఈ సందర్భంగా విధి నిర్వహణలో ఉన్న ఫార్మసిస్ట్ ఆదిలక్ష్మిని ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డులను తనిఖీ చేశారు ఎప్పటికప్పుడు ఎలక్ట్రానిక్ రికార్డులు పేషెంట్లు వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. స్టాఫ్ నర్స్ భవానిని ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న ప్రసూతి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలో అధికంగా ప్రసూతి లను నిర్వహించాలని అందుకు తగ్గ గర్భిణీలను తీసుకువచ్చి ప్రసూతిలను జరిపించాలని ఆదేశించారు. హాజరు పట్టీ చలన పట్టి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే నేత్ర విభాగాన్ని సందర్శించారు .విధి నిర్వహణలో ఏ ఒక్కరు అజాగ్రత్తగా ఉన్న నిర్లక్ష్యం వహించిన సహించేది లేదని హెచ్చరించారు. ప్రస్తుత సీజన్లో జ్వరాలు తీవ్రత అధికంగా ఉంటుందని అందుకు తగిన వైద్య సేవలు అందించాలని ఎవరిపై నా ఫిర్యాదులు తనకు వచ్చినట్లయితే వారిని తొలగించేందుకు వెనుకాడే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయనతోపాటు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఉపాధికారి సూర్యనారాయణ పెరుమాలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు బి వెంకటేష్ య శ్రీనివాసరావు మనోజ్ఞ అధికార అధికారంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల షాపులలోవిజిలెన్స్ అధికారుల తనిఖీలు

మెలియాపుట్టి, జూలై 9, మేజర్‌న్యూస్: మెలియాపుట్టి మండల కేంద్రంలో శ్రీనివాస ఫెర్టిలైజర్ ట్రేడింగ్ కో మరియు శ్రీ వెంకటేశ్వర ట్రేడర్స్ ఎరువుల షాపులను. తాడేపల్లిగూడెం వ్యవసాయ సహాయ సంచాలకులు పి. మురళీకృష్ణ విజిలెన్స్ డిఎస్పి ఎస్. కిరణ్ కుమార్ సోమవారం తనిఖీలు చేశారు.శ్రీ వెంకటేశ్వర ట్రేడర్స్ షాపులో రూ 1,04,751/- విలువ చేసే 1.2670 ఎరువులను విక్రయాలను నిలుపుదల చేయాలన్నారు.సంబంధించిన పత్రాలను సమర్పించినంతవరకు విక్రయించరాదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాణ్యత నియంత్రణ అధికారి మురళీధర్ ,వ్యవసాయ శాఖ అధికారి యస్ దానకర్ణుడు ఉన్నారు.

జ్వర పీడితలకు మెరుగైన వైద్యం అందించాలి

పేరుమాలి పి హెచ్ సి వైద్యులకు ఎమ్మెల్యే బేబి నాయన సూచన



తెర్లాం, జూలై 9, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కాలం రాజు పేట జ్వర పీడుతులను బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కే రంగా రావు (బేబి నాయన) సోమవారం పరామర్శించారు. అలాగే ఇటీవల జ్వరపీడుతురాలు పిల్లా అప్పమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న ఆ కుటుంబాన్ని పరామర్శించి తగిన దైర్యాన్ని నింపారు. అనంతరం బోరు బావులు మంచినీటి బావులు తాగునీటిని పరిశీలించి తగిన చర్యలు కోసం సంభందిత అధికారులు ను ఆదేశించారు. అలాగే పేరుమాలి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి వెంకటేష్ డాక్టర్ శెట్టి శ్రీనివాసరావు డాక్టర్ మనోజ్ఞ లకు మెరుగైన వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని వారినిఆదేదించారు. అలాగే పారిశుధ్య నివారణకు చర్యలు తీసుకోవాలని సర్పంచి కి సూచించారు. అలాగే పంచాయితీ సెక్రటరీ మధుకి ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన వెంట తెలుగు దేశం పార్టీ మండల నాయకులు ఎన్. వెంకట నాయుడు వెంకటేశ్వరరావు అమరపు సురేష్ డాక్టర్ వెంకటేష్ డాక్టర్ శెట్టి శ్రీనివాసరావు డాక్టర్ మనోజ్ఞ వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళల భద్రతకు ఐక్య పోరాటం

అరకులోయ, జూలై 9, మేజర్‌న్యూస్: మహిళల భద్రత కోసం ఐక్య పోరాటం చేస్తున్నట్టు అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి తెలిపారు. స్థానిక ఆదివాసీ గిరిజన సంఘం కార్యాలయ భవనంలో ఆదివాసి గిరిజన మహిళా సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న జిల్లా స్థాయి శిక్షణా తరగతుల్లో ఆమె గిరిజన మహిళలను ఉద్దేశించి సోమవారం మాట్లాడారు. మహిళలు స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ సొంత పనులు చేసుకుని ఇంటికి భద్రంగా చేరే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ పోరాడుతున్నట్టు ఆమె చెప్పారు. మహిళలకు తగిన రక్షణ లేకపోవడం పట్ల వారంతా ఇంటా బయట హింసకు గురవుతున్నారన్నారు. స్వాతంత్రం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తయినప్పటికీ సమాజంలో మహిళలకు సముచిత స్థానం లభించలేదని, దీంతో మహిళలు స్వతంత్రంగా బతకలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో పురుషులతో సమానంగా మహిళలకు గౌరవం ఇవ్వాలని, అదేవిధంగా మహిళలకు ఆస్తిలో హక్కు కల్పించాలని, మద్యాన్ని పూర్తిగా నిషేధించాలని, గంజాయిని నిర్మూలించాలని డి.రమాదేవి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు వి.వి.జయ, ఆదివాసీ గిరిజన మహిళ సంఘం జిల్లా, మండల స్థాయి ప్రతినిధులు టి.కౌసల్య, ఎస్.హైమావతి, శశికళ, కుమారి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు

కోటబొమ్మాళి, జూలై 9, మేజర్‌న్యూస్: మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి సందర్భంగా సోమవారం మండల వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా ఉన్న రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జోహార్ వైయస్ఆర్ అంటూ నినాదాలు చేశారు. వారు మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి రైతుగా, ఆరోగ్యశ్రీ ప్రవేశపెట్టి డాక్టర్ గా ఎంతగానో కృషి చేశాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి రోణంకి ఉమామహేశ్వరరావు, వైస్ ఎంపీపీ దుక్క రోజా రామకృష్ణ, సంపతిరావు హేమసుందరరాజు, పేడాడ వెంకటరావు, కాళ్ళ సంజీవరావు, అన్నెపు రామారావు, మెట్ట సింహాచలం, సింగుపురం వినోద్ తదితరులు పాల్గొన్నారు.

మురుగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు

మెలియాపుట్టి, జూలై 9, మేజర్‌న్యూస్: మెలియాపుట్టి మండలంలోని చాపర గ్రామంలో. జిల్లా పరిషత్ పాఠశాల ప్రహరీకానుకొని మురుగు నీరు, చెత్త నిలవలు పేరుకుపోవడంతో దుర్వాసనతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎంపీడీవో భాస్కరరావు పాఠశాల పరిసర ప్రాంతాలను సోమవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ...జెసిబి ద్వారా పాఠశాల ప్రహరీ ఆవరణను వెంటనే పరిశుభ్రం చేయాలన్నారు.మురుగునీరు వెళ్లడానికి ఉపాధి హామీ పథకం ద్వారా మ్యాజిక్ సోక్ పిట్ల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. వెంటనే జెసిబి ద్వారా మురుగునీరు ప్రాంతంలో జంగిల్ క్లియరెన్స్ పనులు చేయాలని కార్యదర్శి మోహన్ రావుకు ఆదేశించారు. ఉపాధి ఏపీఓ రవి,సర్పంచ్ బోసి రామారావు, కార్యదర్శి మోహన్ రావు, తామాడ భాస్కరరావు, ఇంజనీరింగ్ సహాయకులు ద్రోణ తదితరులు ఉన్నారు.

సమస్యలు పరిష్కారానికి ప్రజాభివేదిక

రామభద్రపురం, జులై 9, మేజర్‌న్యూస్: సమస్యలు పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పరిష్కార వేదిక పేరిట ప్రతి సోమవారం తాసిల్దార్ కార్యాలయంలో ఫిర్యాదులు స్వీకరిస్తున్నట్లు తాసిల్దారు ఆకుల సులోసన జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ ప్రజా పరిష్కార వేదిక లో సమస్యలు ను సత్వరమే పరిష్కరిస్తామని చూపుతామని తెలిపారు మొదట ఏ ఫిర్యాదు అయినా మండల స్థాయిలోనే ఇవ్వాలని ఇక్కడ పరిష్కారం కానీ జిల్లా కలెక్టర్ వారికి ఫిర్యాదు ఇవ్వాలని గతంలో కాకుండా జిల్లా కేంద్రంలో చేసే ఫిర్యాదు చెల్ల బోవని మూడంచెల ఫిర్యాదు చేయవలసి ఉంటుందని ఆమె తెలిపారు ఈ అవకాశాన్ని మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయంలోని ఫిర్యాదు చేసుకోవచ్చు అని అని సూచించారు.

కేజీబీవీని, భవిత కేంద్రంని సందర్శించిన సమగ్ర శిక్ష జిల్లా ఐ.ఈ. కోఆర్డినేటర్ బి. గోవిందరావు

కోటబొమ్మాళి, జులై 9, మేజర్‌న్యూస్: కోటబొమ్మాళి కేజీబీవీని అలాగే భవిత కేంద్రంని సందర్శించిన సమగ్ర శిక్ష జిల్లా ఐ. ఈ. కోఆర్డినేటర్ బి. గోవిందరావు, ఏ ఎల్ ఎస్ కోఆర్డినేటర్ పి. జనార్ధన రావు, ఎంఈఓ 2 ఎల్వీ ప్రతాప్. కేజీబీవీలో డయేరియా వ్యాధితో బాధపడుతున్న విద్యార్థుల పరిస్థితిని పరిశీలించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రిన్సిపల్ లక్ష్మి ప్రశాంతి ని సూచించారు. అనంతరం స్థానిక భవిత కేంద్రంలో నిర్వహిస్తున్న ఫిజియోథెరపీ సేవలను పర్యవేక్షించారు. జిల్లావ్యాప్తంగా 5189 మంది ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు లైఫ్ స్కిల్స్, ఫిజియోథెరపీ, హోమ్ బేస్ ఎడ్యుకేషన్ అందిస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లల నమోదులో రాష్ట్రంలోనే జిల్లా 1319 మందిని కొత్తగా గుర్తించి పాఠశాలల్లో చేర్పించి, ప్రథమ స్థానంలో నిలిచింది అన్నారు. ఫిజియోథెరపీ సేవలతో పిల్లల ఆరోగ్యం లో మంచి ఫలితాలు వస్తున్నాయని చెప్పారు. కార్యక్రమంలో ఫిజియోథెరపిస్టు జి. కిరణ్ కుమార్, ఐ ఈ ఆర్ పి లు దేవమని, శరత్ చంద్రిక పాల్గొన్నారు.

దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడి
75వ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పాతపట్నం, జూలై 9, మేజర్‌న్యూస్: తెలుగు నేలపై సంక్షేమ పునాదులు నిర్మించి ప్రజల గుండెల్లో చెదరని జ్ఞాపకంగా కలకాలం నిలిచిపోయిన వ్యక్తి అని మాట తప్పని, మడమ తిప్పని యోధుడు... అపర భగీరథుడు, రైతు బాంధవుడు మహానేత దివంగత ముఖ్యమంత్రి వర్యులు డాక్టర్ వై.యస్ రాజశేఖరరెడ్డి 75వ జయంతి సందర్భంగా... పాతపట్నం నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు రెడ్డి శాంతి పాతపట్నం మండల వైయస్సార్సీపీ శ్రేణులతో కలసి పాతపట్నం మండల కేంద్రము లోని స్థానిక హాస్పిటల్ కూడలి వద్ద ఉన్న వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆ మహానేత కీర్తిని గుర్తుచేశారు. పేదల అభివృద్ధి లక్ష్యముగా పాలన అందించిన మహనీయుడు దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు, ఉమ్మడి రాష్ట్రానికి వైఎస్ఆర్ చేసిన సేవలను కొనియాడారు. ఆరోగ్యశ్రీ ప్రధాత సంక్షేమ సారధి రాజశేఖర్ రెడ్డి పాలన గుర్తు చేసారు అనంతరం పాతపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గల రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాతపట్నం ఎంపీపీ దొర సావిత్రమ్మ, వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు ఎస్ ప్రదీప్, ఏనుగుతల సూర్యం, గేదెల సూర్యం,బోను గిరి గురాడి అప్పన్న ఎంపీటీసీలు మండల సలహాదారుడు ఎం గణపతి రావు, కోఆప్షన్ నెంబర్ మాధవ్ పోల్స్, ఎంపీటీసీ సభ్యురాలు పోలాకి రేణుక ధర్మాన జోగారావు,సరస్వతి,ఎంపీటీసీ ప్రతినిధులు మడ్డు గంగాధర్, అమర్ రమణ, సర్పంచులు డకర చిన్నారావు,బెనియ వెంకటరమణ,గంగువాడ పిఎసిఎస్ డైరెక్టర్ పడాల రంజిత్, కాగువాడ వైస్ సర్పంచ్ గణపతి మధుబాబు, వైఎస్ఆర్సీపీ నాయకులు టి డిల్లేశ్వరరావు, మడ్డు తాతయ్య మాష్టారు, మడ్డు గంగాధర్ రావు, మంచు చంద్రయ్య, ఎరుకోల వెంకటరమణ, బొంగు శ్రీరాములు, సర్పంచ్ ప్రతినిధులు తూలుగు ప్రవీణ్, పనుకు మోహనరావు, ఎస్.షణ్ముఖరావు మాస్టారు, కొండాల అర్జునరావు మాస్టారు, పోలుబోతు బుడ్డు రాజ్యలక్ష్మి, జానకమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ యంత్రాంగంలో ప్రక్షాళన జరిగితే ప్రజలకు న్యాయం
ఉచిత ఇసుక ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే గోవిందరావు కీలక వ్యాఖ్యలు

కొత్తూరు, జూలై 9, మేజర్‌న్యూస్: ప్రభుత్వ యంత్రాంగం ప్రక్షాళన జరిగితే ప్రజలకు న్యాయం జరుగుతుందని పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు కీలక వ్యాఖ్యలు చేశారు. పాతపట్నం నియోజకవర్గం పరిధి కొత్తూరు మండలం అంగూరు ఇసుక స్టాక్ పాయింట్లో ఆయన ఉచిత ఇసుక ను ప్రారంభించారు. గత ప్రభుత్వం లో పాలకులు ఇసుక దోపిడీ చేసిందన్నారు.ఎన్నికలు ప్రచారంలో కూటమి ప్రభుత్వం అధికారం లోనికి వచ్చిన వెంటనే ప్రజలకు ఉచితంగా ఇసుక సరఫరా చేస్తామని ఇచ్చిన హామీ నెలరోజుల్లో అమలు చేయడం జరిగిందని అన్నారు. జిల్లా లో టెక్కలి, అంగూరు రెండు చోట్ల ఉచితఇసుక పాయింట్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఉచిత ఇసుక ప్రాంభోత్సవం కు ముందు రోజు అంగూరు స్టాక్ పాయింట్ పరిశీలనకు వచ్చిన టెక్కలిసబ్ కలెక్టర్ తనకు ప్రోటోకాల్ ప్రకారం ఎమ్మెల్యే గా తనకు తెలియజేయలేదని రెవిన్యూ అధికారుల పైతీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.గత ప్రభుత్వంలో ఇసుకదోపిడీ చేసిన వారితో రెవిన్యూ అధికార్లు పరిశీలించడానికి వచ్చారని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు.పరిశీలనకు వచ్చేటప్పుడు ఎమ్మెల్యేకు తెలియజేయనవసరం లేదా అని ఆయన ప్రశ్నించారు.వైసీపీ ప్రభుత్వం తో అధికారులకు ఉన్న సంబంధాలు వారుకొనసాగుతున్నారని, అధికార్లకు పాత వాసన పోవడం లేదని, అధికార్లు మారక పొతే న్యాయంజరగదని అందువలన అధికారులకు ప్రక్షాళన జరగాల్సి ఉందని ఎమ్మెల్యే గోవిందరావు అన్నారు.ఏదైనా ప్రజలకు ఉచిత ఇసుక సరఫరా చేయడంఅందరి కర్తవ్యమన్నారు.ఎన్నికల హామీలు ఒక్కక్కటిఅమలు చేస్తున్నామని అన్నారు.కార్యక్రమంలో ఎడిమైన్స్ సత్యన్నారాయణ, రాయల్టీ ఇన్స్పెక్టర్ మాణిక్యాలరావు , తహసీల్దార్ యం వి వి ప్రసాద్, యంపిడిఓ పి తివిక్రమ్, మండల దేశం నేత యల్ తులసీ వరప్రసాదరావు, మండల దేశం ప్రధాన కార్యదర్శి గెడ్డవలస కమలాకరరావు,దేశం పార్టీ మండల మాజీ అధ్యక్షులు ఎద్దు దాసు నాయుడు, మాజీ సర్పంచ్ ఆగతముడి అరుణ్ కుమార్, న్యాయవాది, ఒలురౌతు సుధాకరరావు, అరువోలు దశరధరావు, యల్ రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

మార్లాపల్లిలో పాడి రైతులకు అవగాహన సదస్సు

లక్కవరపుకోట, జూలై 9, మేజర్‌న్యూస్: పశుగ్రాస వారోత్సవాలలో భాగంగా మండలం లోని మార్లాపల్లి గ్రామంలో పాడి రైతులకు. పశుగ్రాస పెంపకం యొక్క ప్రాముఖ్యత ఎల్ కోట పసు వైద్యురాలు కె గాయత్రి అద్వర్యం లో అవగాహనా సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె పశుగ్రాసాన్ని పాడి పశువులకు మేపడం ద్వారా కలిగే లాభాలు అలాగే చాఫ్ కట్టర్ ని ఉపయోగించి పశుగ్రాసాన్ని ముక్కలు చేసి పశువులకు మేపడం ద్వారా పశుగ్రాసం వ్యర్థం అవడాని నివారించవచ్చు అని వివరాలు కాయ జాతి(పప్పు జాతి గడ్డి) రకాలు అయినా అలసంద, లూసర్న్, జనుము, పిల్లి పెసర వంటి పశుగ్రాసాన్ని మేపడం ద్వారా పశువులకు ప్రోటీన్లు ను అందించవచ్చని, తద్వారా పాల దిగుబడిని పెంచవచ్చని. కాయజాతి పశు గ్రాసాన్ని పెంచడం వలన భూమి సారవంతం అవుతుంది అని.తెలిపారు గవర్నమెంట్ వారు సబ్సిడీ ద్వారా అందించే గడ్డి విత్తనాలు చాఫ్ కట్టర్లని తీసుకుని రైతులు ఉపయోగించుకోవాలని ఆమె అన్నారు అదేవిదంగా ఈ కార్యక్రమం లో భాగంగా. ఉచిత పశువైద్య మరియు గర్భకోశ వ్యాధుల చికిత్సా శిబిరం నిర్వహిం చినట్లు ఆమె తెలిపారు అలాగే 75% సబ్సిడీ తో జొన్న రకం గడ్డి విత్తనాలు ను రైతులకు పంపిణీ చేసినట్లు ఆమె తెలిపారు . ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ శ్రీ గోగాడ సత్యం, పశుసంవర్ధక శాఖ సహాయకులు పాల్గొన్నారు.

చదువుతోపాటు నైతిక విలువలు
కూడా పెంపొందించుకోవాలి బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ నాయన

రామభద్రపురం, జూలై 9, మేజర్‌న్యూస్: విద్యార్థులు చదువుతోపాటు నైతిక విలువలు కూడా పెంపొందించుకోవాలి బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ నాయన అన్నారు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూలలో సోమవారం విద్యార్థులకు కిట్లు పంపిణీచేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు రాష్ట్రంలోని ఎన్డీయే ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఇందులో భాగంగా ప్రభుత్వ పాఠశాలకు మౌలిక సౌకర్యాల కల్పనకు పెద్దపీట వేస్తానని తెలిపారు అలాగే చదువుతోపాటు క్రీడల్లో కూడా విద్యార్థులు మంచి ప్రావీణ్యత సాధించాలని ఆక్షించారు ప్రభుత్వ పాఠశాలలో దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాలు మెరుగుపరిచిందని ఉపాధ్యాయులు తమ వంతు కృషి చేయాలని సూచించారు అనంతరం పాఠశాలలో ఉండే విద్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు బాలురకు మరుగుదొడ్లు లేవని ఒక హిందూ పండిట్ పోస్ట్ తో పాటు పిఈటి పోస్టు భర్తీ చేయాలని ఉంది పాఠశాల ప్రధానోపాధ్యాయులు కర్రీ కామేశ్వరరావు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు అలాగే పాఠశాలలో విద్యార్థులకు బెంచిలు కూడా లేవని ఆయన తెలిపారు సి ఎస్ ఆర్ ఫండ్స్ ద్వారా బెంచీలు మరుగుదొడ్లు నిర్మాణం చేపడుతామని హామీ ఇచ్చారు అలాగే పిఈటి హిందీ పోస్టుల భర్తీకి విద్యాశాఖ ఉన్న అధికారులకు మాట్లాడుతానని తెలిపారు ఈ సందర్భంగా విద్యార్థులు అన్నదాతపై ఆలపించిన నృత్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది అనంతరం మండలంలో అన్ని జిల్లా పరిషత్ హై స్కూల్ చెందిన విద్యార్థులకు పుస్తకాలు బ్యాగులుకుతో కూడినకిట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఇఓ మోహన్ రావు టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి చింతల రామకృష్ణ జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు మడక తిరుపతి నాయుడు రామభద్రపురం ఎంపీటీసీ బైరెడ్డి చంద్ర వసంత తిరుపతిరావు మండల టిడిపి అధ్యక్షులు కరణం విజయభాస్కరరావు మండల విద్యాశాఖ అధికారి తిరుమల ప్రసాద పెంటయ్య పాత రేగ జడ్పీ హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు వెంకట్రావు టిడిపి సర్పంచులు రవ్వ ఈశ్వరరావు కొత్త రేగ సర్పంచ్ కిలపర్తి మురళి సోంపురం సర్పంచ్ చొక్కాపూఅప్పలనాయుడు పాఠశాల సర్పంచ్ ప్రతినిధితడ్డీ శ్రీనివాస్ రావు ఘంటసాయి బేవర సీతారాం మండలంలోని వివిధ నాయకులు పాల్గొన్నారు.

రైతునాయకుడు అకాల మరణానికి రైతు సంఘం నాయకులు ఘణ నివాళి

వంగర, జూలై 9, మేజర్‌న్యూస్: రైతులు సమస్యలుపై పోరాటానికి వెళ్లిన రైతు నాయకుడు హఠాత్ మరణంనకు రాష్ట్ర రైతుసంఘం నాయకులు ఘన నివాళులు అర్పించారు. సోమవారం నాడు రైతు నాయకుడులక్ష్మన్నాయుడుజి చిత్రపటానికి పూల మాల వేసి సంతాపం తెలివారు. ఆయన మరణించిన12వ రోజు సంతాప దిన కార్యం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పాలకొండ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో కొండాపురం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో వీరు పాల్గొని ఘన నివాళులు అర్పించారు.అనంతరం ఈ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు గురుబిల్లి అప్పలనాయుడు మాట్లాడుతూ బలగ లక్ష్మన్నాయుడు చనిపోయిన రోజైనగతనెల 27న రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపు మేరకు రైతుల వద్ద సంతకాల సేకరించి పాలకొండ తాసిల్దార్ కార్యాలయానికి సిద్ధమవుతున్న సమయంలో ఉన్న పలంగా ఆరోగ్యం క్షీణించడంతో ఆసుపత్రి తరలించగా ఆయన చనిపోయారనిఆయన మరణించేంత వరకు సంఘ కార్యకలా పాలలో ఉండడండం మా అందరికీ కలచి వేసిందని రైతుసంఘం నాయకులు కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి బుడితి అప్పలనాయుడు మాట్లాడుతూ ,సంఘం పిలుపు పట్ల అంకితభావంతో పనిచేసేవారని ఆయన మరణం సంఘానికి తీవ్రం లోటని సంతాపం వ్యక్తంచేశారు. ఎన్ కే రాజుపురం చెరువును మినీ రిజర్వాయర్ చేస్తే ఎన్ కె రాజపురం తో పాటు కొండాపురం,డొంకల పర్త, తుడ్డలి పాలవలస తదితర గ్రామాలకు చెందిన సాగు భూములకు సంవత్సరానికి రెండు పంటలు పండించుకోవచ్చని గతంలో స్థానిక జల వనరుల శాఖ కార్యాలయం వద్ద రైతులతో సంతకాల సేకరణ చేసి ఆందోళన చేయటంతో ప్రభుత్వానికి నివేదిక అందించే వరకు పట్టు విడవని విక్రమార్కుల పనిచేశారని అప్పలనాయుడు గుర్తు చేశారు. వారి కుటుంబానికి సంఘం తరపున ప్రగాఢ సంతాపం తెలిపారు. ఆ చెరువుకు ప్రధాన తూముకున్న షట్టర్ వేయుట గురించి పనిచేయడం ద్వారా ఆయన మృతికి నిజమైన నివాళి సమర్పించే వాళ్ళం అవుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో చేబోదుల లక్ష్మీనారాయణ(అధ్యక్షులు)తోటపల్లి కాలుల ఆధునీకరణ పనుల సాధన సమితి, నారు జనార్ధన్ రావు (సంఘం జిల్లా అధ్యక్షులు) విజయనగరం జిల్లా, కిమిడి రామ్మూర్తి (జిల్లా అధ్యక్షులు)కౌలు రైతుల సంఘం, వండాన కూర్మారావు, బలగ దుర్గారావు ((గ్రామఅధ్యక్షులు)మజ్జి సన్యాసినాయుడు సంఘం గ్రామకార్యదర్శి,మరియు రైతులు పాల్గొన్నారు.

సర్పంచ్ ఉమా మహేశ్వరరావు ఆధ్వర్యంలో దోమల నివారణ మందులు చల్లింపు

పాతపట్నం, జూలై 9, మేజర్‌న్యూస్: పాతపట్నం మండలం పెద్ద లక్ష్మీపురం గ్రామంలో సర్పంచ్ అన్నేపు ఉమ మహేశ్వరరావు అధ్వర్యంలో దోమల నివారణకు కొసం సోమవారం ఫాగింగ్ చేయించార ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నందన దోమల ద్వారా జ్వరాలు వ్యాపించే అవకాశాలు ఉన్నందున దోమల నివారణా కోసం దోమల స్ప్రే ఫాగింగ్ చేయించడం జరిగిందన్నారు. అలాగే సీజనల్ వ్యాధులు రాకుండా గ్రామస్థులు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, భారీ వర్షాల పట్ల గ్రామస్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు పంచాయితీ సెక్రటరీ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

పంట కాలువల పనులు పరిశీలించిన ఎంపీడీవో

మెలియాపుట్టి, జూలై 9, మేజర్‌న్యూస్: వర్షాకాలం ప్రారంభం కావడంతో రైతులకు పంట కాలువల ద్వారా సాగు నీరు పొలాలకు అందాల్సిన అవసరం ఉందని, పంట కాలువల పనులు ఉపాధి హామీలు పనులు ద్వారా స(క్రమంగా చేయాలని ఎంపీడీవో భాస్కర్ రావు అన్నారు. సోమవారం చాపర, మెలియాపుట్టి గ్రామాలలో జరుగుతున్న పంట కాలువల పనులను ఆయన పరిశీలించారు. పనులు వేగవంతం చేయాలన్నారు.ఆయనతోపాటు ఉపాధి ఏపీఓ రవి, గ్రామ సర్పంచ్ బోసి రామారావు, కార్యదర్శి మోహన్ రావు, క్షేత్ర సహాయకులు రవి, ఫీల్డ్ అసిస్టెంట్ సింహాచలం ఉన్నారు.

ముందస్తు జాగ్రత్త చర్యగా ఇంటింటికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ

రావికమతం, జూలై 9, మేజర్‌న్యూస్: వర్షాకాలంలో సాధారణంగా ప్రభులే అతి సార వ్యాధి నివారణకు ముందస్తు జాగ్రత్త చర్యగా ఆశా కార్యకర్తలు మండల కేంద్రంలో ఇంటింటికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్యకర్తలు దేవి, సత్యవతి లో మాట్లాడుతూ ఈ వర్షాకాలంలో నీరు కలుషితం వలన, పరిసరాలు పరిశుభ్రంగా లేనందున అతి సార వ్యాధి ప్రబలే అవకాశం ఉందన్నారు. ఏ సమయంలోనైనా వాంతులు, విరోచనాలకు గ్రామస్థులు గురైన పక్షంలో తక్షణం వేడి నీటి లో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు కలుపుకొని తాగాలని సూచించారు. అనంతరం వైద్య సాయం పొందాలని తెలిపారు.

డిగ్రీ కళాశాలలో ముగిసిన జలశక్తి అభియాన్

అరకులోయ, జూలై 9, మేజర్‌న్యూస్: అరకులోయ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో గత వారం రోజులుగా జలశక్తి అభియాన్ "క్యాచ్ ది రైన్"అనే అంశంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమం సోమవారం ముగిసింది. స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్.రామకృష్ణ సూచనల మేరకు డిగ్రీ చదువుతున్న విద్యార్థినీలకు ఇంకుడు గోతుల నిర్మాణం, తాగునీటి వినియోగం, వృధా నీటిని భూగర్భజలంగా ఇంకించుకునే విధానాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. అదేవిధంగా నీటి వినియోగం, సమర్థవంతమైన నీటి పరిరక్షణ అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలైన విద్యార్థినీలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పట్టాసి.చలపతిరావు, అధ్యాపకులు పీవివి ప్రసాద్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీలు పాల్గొన్నారు.

కాలువ పనులకు భూమి పూజ

సంతబొమ్మాలి, జులై 9, మేజర్‌న్యూస్: మండలంలో మరువాడ పంచాయతీలోని 29 ఆర్ వంశధార కాలువకు సర్పంచ్ సూరాడ ధనలక్ష్మి సోమవారం భూమి పూజ చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలువల్లో యంత్రాలు సాయంతో పూడికతీత , గుర్రపుడెక్కలు తొలగించి మరువాడ పంచాయతీ నుంచి లింగూడు వరకు ఉన్న ప్రతి ఎకరాకు సాగునీరు అందించేందుకు ఉపయోగపడుతుందన్నారు. గత ఐదేళ్లుగా మండలంలో తీర ప్రాంత శివారు భూములకు సాగునీరు అందించడంలో గత ప్రభుత్వం విఫలమైందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన నెల రోజుల్లోనే రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు ఆదేశాల మేరకు అధికారులు సాగునీటి కాలువలపై దృష్టి సారించి మరమ్మతులు చేయడంతో రైతులకు మేలు జరుగుతుందన్నారు. సాగునీటి కి ఇటువంటి ఆటంకం లేకుండా పనులు పూర్తి చేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు మెరుగు. నూకయ్య, మైలపిల్లి.శ్రీరాములు , వార్డ్ మెంబెర్ గంట.భీమారావు, సురాడ ధనరాజ్, రైతులు, పాల్గొన్నారు.

నౌపడలో ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు

సంతబొమ్మాళి, జులై 9 , మేజర్‌న్యూస్: మండలంలో నౌపడ లో సోమవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ ప్రతినిధి పిలక రవికుమార్ రెడ్డి ఆధ్వర్యంలో రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రవి కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం హాయంలో చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడ్డాయి అన్నారు. ప్రజలకు ఉచిత వైద్యం కోసం ప్రవేశపెట్టిన ఆరోగ్య శ్రీ పథకం, 108 అంబులెన్సులు ప్రజలకు ఎంతగానో సేవలందిస్తున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో మేఘవరం ఎంపీటీసీ సూరాడు రాజారావు, నౌపడ ఎంపీటీసీ లోపింటి రాములు, విద్య కమిటీ చైర్మన్ నీలపు లింగరాజు, కుప్పిలి వినోద్, పరపటి భార్గవ్, సోమేష్ తదితరులు పాల్గొన్నారు.